అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 16-2-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

వశ్శిమ త్రిపురలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధమైన కేంద్ర సాయుధ పోలీసు బలగాలు...

సంపుటి: 8 | సంచిక: 346 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల: 6.50

జీఐసీ కార్యాలయం ముందు పోలీసుల పహారా...

బీబీసీ విశ్వసనీయత ఎంతో గొప్పది..

అంతర్జాతీయంగా మోడీ సర్కార్‌పై విశ్వసనీయత కన్నా ఎక్కువే..

- ఐటీ దాడులు..ఆమెదనీయం కాదు : ప్రముఖ పాత్రికేయుడు ఎన్.రామ్
- ఇవి కచ్చితంగా ప్రతీకార దాడులే..

న్యూఢిల్లీ : బీబీసీపై ఐటీ దాడుల్ని ప్రముఖ పాత్రికేయుడు, 'ద హిందూ' మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ ఎన్.రామ్ తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయంగా మోడీ సర్కార్‌కు ఉన్న విశ్వసనీయత కన్నా..బీబీసీ విశ్వసనీయత చాలా చాలా గొప్పదని చెప్పారు. ప్రపంచ మీడియాలో బీబీసీ లాంటి సంస్థ మరోటి లేదన్నారు. ఇంతటి ప్రముఖ సంస్థను ఐటీ దాడులతో బెదిరించొచ్చని, వేధించవచ్చని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. 'ఇండియా : ద మోడీ క్వశ్చన్' డాక్యుమెంటరీ విడుదలను సహించలేక, కేంద్రం బీబీసీపై ప్రతీకారదాడులకు దిగిందని అన్నారు. బుధవారం ప్రముఖ ఆంగ్ల న్యూస్ పెపర్‌లో 'ద వైర్'తో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. బీబీసీని లక్ష్యంగా చేసుకొని కేంద్ర చర్యపై సంస్థలు సాగిస్తున్న ఐటీ సర్వే..ప్రతీకారం, కక్షసాధింపు తప్ప మరోటి కాదన్నారు. "ఇదెంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదు. ఐటీ సర్వే సోదాల పేరుతో జరిగిదంతా కూడా మీడియాపై సెన్సార్‌షిప్ తప్ప మరోటి కాదు. బీబీసీని బెదిరించడానికి జరిగిన దాడి. ఇలాంటి చర్యలకు బెదిరిపోయే సంస్థ కాదు బీబీసీ. సెన్సార్‌షిప్ కోసం జరుగుతున్న తతంగం ఇది. మూర్ఖుల ...5లో

కష్టజీవులపై దాడి

మోడీ సర్కార్ విధానాలపై ప్రజలు తిరగబడాలి

- విస్తృత పోరాటాలతోనే సామాన్యుల మనుగడ
- వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభలో వక్తలు

మాట్లాడుతున్న విజయరాఘవన్

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ హౌరాలోని జ్యోతిబసునగర్ (శరత్‌చంద్ర ఆడిటోరియం)లోని కుమార్ షిరాల్కర్, సారంగధర్ పాశ్వాన్ వేదికపై బుధవారం ఘనంగా ప్రారంభమయ్యింది. అంతకుముందు సంఘం పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షులు రాఘవన్ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. బెంగాల్లో వేర్వేరు ప్రాంతాల నుంచి ప్రారంభమైన అమరవీరుల టార్చ్ ర్యాలీలు ప్రదర్శనగా ఉదయం సభా ప్రాంగణానికి చేరుకున్నాయి. వాటిని నాయకులు విజయరాఘవన్, జిమన్‌బసు, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య, ఏఐఈఎస్ నాయకులు హన్నన్ మొల్లా, విజాక్రిష్ణన్, సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అందుకున్నారు.

హౌరా నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

కార్మికవర్గం పేదలపై కేంద్రం నిరంతరం దాడి చేస్తున్నదనీ, దేశాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెడుతూ కార్మికులు, వ్యవసాయ కార్మికులను అణగదొక్కుతున్నదని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు విజయ రాఘవన్ విమర్శించారు. అధికారంలో ఉన్న బీజేపీ అనుసరిస్తున్న కుట్రపూరిత విధానాలపై ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. అప్పుడే సామాన్య ప్రజల మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. కరోనా కాలాన్నీ ప్రధాని మోడీ పెట్టుబడిదారులకు లాభాలు కుమ్మరించుకునేందుకు ఉపయోగించారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మహాసభ నిర్వహణ కమిటీలను ప్రతిపాదించి వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు. నాలుగు సంఘాల నుంచి సౌహార్ద్ర ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయరాఘవన్ అధ్యక్షోపన్యాసం చేశారు. మోడీ విధానాలతో దేశవ్యాప్తంగా పేదలు మరింత అట్టడుగు స్థాయికి వెళ్లిపోతున్నారనీ, బిలియనీర్లు అంతకంతకూ పెరుగుతున్నారని తెలిపారు. ఉపాధిలేనివారి సంఖ్య 17 కోట్ల నుంచి 35 కోట్లకు చేరిందని వివరించారు. కోవిడ్ కాలం పేదల జీవనంపై తీవ్ర ప్రభావం చూపిందనీ, పెట్టుబడిదారులు దోచుకునేందుకు మోడీ ప్రభుత్వం ఈ కాలాన్ని ఉపయోగించిందని అన్నారు. పేదలు, కూలీలు నరకయాతన అనుభవించారనీ, వారిని కేంద్రం ఆదుకోకపోగా వారిపట్ల అమానవీయ పద్ధతులు అనుసరించిందని విమర్శించారు. ఉపాధి కోల్పోయిన పేదలకు రాయితీలు ఇవ్వకపోగా వారి మరణాలకు కారణమైందని అన్నారు. ఇదేకాలంలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ధనవంతుడిగా అదానీ ఎదిగాడని, మోడీ పూర్తి సహాయ సహకారాలతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వంచిజీ వ్యవస్థను దెబ్బతీస్తున్నదనీ, ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్నదని తెలిపారు. ప్రపంచీకరణ విధానాలను మరింత వేగవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వరంగాన్ని పూర్తిగా అమ్మేస్తున్నారనీ, ఒకరిద్దరి చేతుల్లో పెడుతున్నారని అన్నారు. దీనికోసం పార్లమెంటరీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు.

మాట్లాడుతున్న వెంకట్

బెండా ఆవిష్కరణలో పాల్గొన్న ప్రతినిధులు

మతోన్మాద ఎజెండాతో దోపిడీకి..

ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాలను అన్ని రంగాల్లోకి తెస్తున్నారని తెలిపారు. దోపిడీకి సహకరిస్తున్న బీజేపీ ప్రభుత్వం దాన్ని బయటకు రానీయకుండా ఉండేందుకు మత ఘర్షణలు రెచ్చగొడుతోందని వివరించారు. ఒకవైపు దేశంలో బీజేపీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే కేరళలోని వామపక్ష ప్రభుత్వం అక్కడి ప్రజలను ఆదుకునేందుకు ముందుకొచ్చిందని గుర్తుచేశారు. నగరు ఐటీ దాడుల ద్వారా ఆకలి సమస్య లేకుండా చేసిందనీ, ఉపాధి కల్పించిందని అన్నారు. దీన్ని కూడా కేంద్రంలోని బీజేపీ తట్టుకోలేకపోతున్నదనీ, రకరకాల వేధింపులకు దిగుతున్నదని తెలిపారు. బీజేపీని గద్దె దించడమే ఏకైక ఎజెండాగా వ్యవసాయ కార్మికులు పోరాటం నిర్వహించాలనీ, ఈ క్రమంలో అందరినీ ...10లో

కొండగట్టుకు రూ.500 కోట్లు

ప్రపంచాన్ని ఆకర్షించే ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుతాం..

- 850 ఎకరాల్లో విస్తరణ పనులు.. 86ఎకరాల్లో సువిశాల పార్కింగ్
- వేలాది మంది ఒకేసారి దీక్ష విరమించేలా వసతులు
- ప్రమాదాలకు తావులేకుండా ఘాట్‌రోడ్డు నిర్మాణానికి సూచనలు
- 25ఏండ్ల తరువాత తొలిసారి కొండగట్టును దర్శించుకున్న సీఎం కేసీఆర్
- కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు... మీడియా సహా అందరికీ అనుమతి నిరాకరణ

నవతెలంగాణ - కరీంనగర్
ప్రాంతీయ ప్రతినిధి / మల్యాల

"ప్రపంచాన్నే ఆకర్షించే ఆధ్యాత్మిక క్షేత్రంగా కొండగట్టు అంజన్న కేంద్రాన్ని రూపుదిద్దుతాం.. దేశంలో అతిపెద్ద హనుమాన్ క్షేత్రం ఎక్కడ ఉందంటే కొండగట్టు పేరు తలుచుకునేలా మారుస్తాం. మరో రూ.500 కోట్లు మంజూరు చేస్తాం. వేలాది మంది ఒకేసారి దీక్ష విరమింపజేసేలా వసతులు కల్పిస్తాం. 850 ఎకరాల్లో ఆలయ విస్తరణ, అభివృద్ధి చేపడుతాం. సువిశాలమైన పార్కింగ్ కోసం 86 ఎకరాలు కేటాయిస్తాం. ప్రమాదాలకు తావులేకుండా ఘాట్‌రోడ్డు నిర్మాణం సహా వుచ్చరిణీ, అన్నదాన సత్రం, ...5లో

త్రిపురలో స్వేచ్ఛగా ఎన్నికలు జరపాలి

వామపక్షాలపై బీజేపీ హింసాదాడులను అరికట్టాలి

- ఆస్తులు కోల్పోయినా, హత్యలకు గురైనా కార్యకర్తలు, ప్రజలు ఎర్రజెండాను వదల్లేదు
- వారి నుంచి మనమంతా స్ఫూర్తి పొందాలి : తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-సిటీబ్యూరో

త్రిపురలో నేడు జరిగే ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరపాలని కేంద్ర ఎన్నికల కమిషనర్‌ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోరారు. వామపక్షాలపై బీజేపీ హింసాదాడులను అరికట్టాలన్నారు. సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగంపల్లి ఎస్‌కేలోని డాక్టి కొమరయ్య హాల్లో సభ జరిగింది. నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తమ్మినేని మాట్లాడారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో బీజేపీ ప్రభుత్వం త్రిపురలో అప్రజాస్వామిక పద్ధతులు అనుసరిస్తోందని, ఆ పార్టీ దమనకాండను అరికట్టాలన్నారు. త్రిపురలో ప్రతిపక్షాలతోపాటు వారిని అభ్యమనే శక్తులను లేకుండా చేయాలని బీజేపీ దుర్మార్గపు ఆలోచన చేస్తుందన్నారు. ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీకి పట్టిన గతే బీజేపీ వీటికి పరిపాలనకు పదుతుందని హెచ్చరించారు. అదానీ ఆర్థిక అవకతవకలపై హిండెన్ బర్గ్ వెల్లడించినా.. బీజేపీ ...5లో

అదానీ గ్రూపుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ

న్యూఢిల్లీ : అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలపై విచారణకు ఆదేశించాలంటూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. ఈ తరుణంలో కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకూర్ వేసిన పిటిషన్‌నూ పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం ఈ నెల 17న విచారించేందుకు అంగీకరించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరుతూ ఆమె తరుపు న్యాయవాది కోరగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, ...5లో

నేడే ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్

మార్చి 13న పోలింగ్

- ఎన్నికల నిర్వహణకు నోడల్ ఆఫీసర్ల నియామకం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను గురువారం జారీచేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. ఈనెల 23న నామినేషన్ల చివరి తేదీ కాగా, 24న స్క్రూట్నీ, 27న నామినేషన్ ...5లో

టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు..

కర్నాటక బీజేపీ చీఫ్ నళిన్ కుమార్ కాతీల్ విద్వేష ప్రసంగం

- వారిని వెంటాడి...వేటాడుదాం..అడవులకు తరిమేయాలని పిలుపు

న్యూఢిల్లీ : కర్నాటకలో విద్వేష ప్రసంగాలకు బీజేపీ నాయకులు ఆజ్యం పోస్తున్నారు. ఒక వర్గం వారిని లక్ష్యంగా చేసుకొని హిందువుల్ని రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారు. టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్‌ను వెంటాడి..వెంటాడి చంపాలని కర్నాటక రాష్ట్ర బీజేపీ చీఫ్ నళిన్ కుమార్ కాతీల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొప్పాల్ జిల్లాలో యెల్‌బుర్గాలో బుధవారం జరిగిన ఒక సభలో కాతీల్ మాట్లాడుతూ, "మనమంతా శ్రీరాముడి భక్తులం. టిప్పు సుల్తాన్‌కు కాదు. మీరంతా టిప్పు సుల్తాన్‌ను ఆరాధిస్తారా? శ్రీరాముడ్ని ఆరాధిస్తారా? చెప్పండి. ఈ రాష్ట్రానికి కావాల్సింది హనుమంతుడి భక్తులు. టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ కాదు. టిప్పు సుల్తాన్ భక్తులు, ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు. వెంటాడి చంపేయండి" అంటూ తీవ్రమైన ...5లో

పట్టాలు తప్పిన గోదావరి

తప్పిన పెనుముప్పు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అంకుషాపూర్‌వద్ద ఘటన

నవతెలంగాణ - ఘట్‌కేసర్

గోదావరి ఎక్స్‌ప్రెస్ (12727) రైలుకు పెను ప్రమాదం తప్పింది. విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు వస్తున్న రైలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం అంకుషాపూర్‌కు చేరుకోగానే పట్టాలు తప్పింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులంతా ఊపిరిపీల్చుకున్నారు. వివరాల్లోకెళ్తే.. మంగళవారం సాయంత్రం 5.25 గంటలకు విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం ఉదయం 6.09 గంటలకు ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలోని అంకుషాపూర్ వద్దకు చేరుకోగా ప్రమాదవశాత్తు 6 బోగీలు అదుపు తప్పాయి. ఎస్1 నుంచి ఎస్4 తో పాటు 2 జనరల్ బోగీలు పట్టాలు తప్పాయి. రైలు పట్టాలు తప్పగానే పెద్ద శబ్దం రావడంతో ప్రయాణికులంతా ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. సమాచారం తెలుసుకున్న రైల్వే అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అదుపు తప్పిన 6 బోగీలను ఉదయం 8 గంటలకు రైల్వే అధికారులు విడదీసి ...5లో

ఎగుమతులు డీలా • పెరిగిన వాణిజ్య లోటు

న్యూఢిల్లీ: భారత ఉత్పత్తులు విదేశాల్లో గిరాకీ తగ్గిపోతోంది. మరో వైపు ప్రపంచ దేశాల ఉత్పత్తులతో పోటీ పడలేకపోవడం, గ్లోబల్ డిమాండ్ లోనా స్తబ్ధత వేపథ్యంలో ప్రస్తుత ఏడాది జనవరిలో దేశ ఎగుమతులు 6.58 శాతం పతనమై 32.91 బిలియన్ డాలర్లకు పరిమిత మయ్యాయి. దిగుమతులు 3.63 శాతం తగ్గి 50.66 బిలియన్ డాలర్లుగా లోటు చేసు కున్నాయి. దీంతో దేశ వాణిజ్య లోటు 17.75 బిలియన్ డాలర్ల కు ఎగిసి.. 12 మాసాల గరిష్ట స్థాయికి చేరింది. 2022 జనవరిలో వాణిజ్య లోటు 17.42 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022-23)లో ఏప్రిల్ నుంచి జనవరి కాలంలో భారత సరుకు ఎగుమతు లు 8.51 శాతం పెరిగి 369.25 బిలియన్ డాలర్లుగా నమోదవ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు ఏకంగా 21.89 శాతం ఎగిసి 602.20 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో గడిచిన పది మాసాల్లో దేశ వాణిజ్య లోటు 233 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. 2022 డిసెం బర్‌లో ఎగుమతులు 12.2 శాతం తగ్గి 34.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

ధరణి పేరుతో భూ దందాలు

సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలి

• దొంగల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి : హాత్ సే హాత్ పాదయాత్రలో రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ జెర్సీ

రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పనులపైనాను అందించేం దుకు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రాజీవ్ ఎక్సిక్లల్ అవకాశం ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షులు అనుములు రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చేపట్టిన 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్ర బుధవారం రాష్ట్ర పాలిత నియోజకవర్గంలోని దేవరుప్పుల, కొత్తవాడ, ధర్మాపురం, విసునూరు, పాలకుర్తి వరకు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అధ్యక్షతన పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో రేవంత్ రెడ్డి మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను మోసగాళ్ళ, దొంగలు పాలిస్తున్నారని ఆరోపించారు. పొరుషాల గడ్డ పాలకుర్తి నేను అవమానా నికి గురవుతుండని అన్నారు. టీటీపీలో అన్ని పదవులు అనుభవించిన వ్యక్తులు, పార్టీని మోసం చేయడంలో ఘనుడని విమర్శించారు.

ధరణి పేరుతో భూ దందాలకు పాల్పడి వేలాది ఎకరాల భూములను ఆక్రమించుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ జెండాను పాలకుర్తిలో ఎగురవేసి ఎకరమైనా ఇండిజి సాగనంపాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన రిజర్వాయర్ పనులు నేడెకే పూర్తి కాలేవని, కమిషన్ల కోసమే ప్రాజెక్టుల రెట్టింపు చేశారని ఆరోపించారు. పాలకుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేస్తే ఇక్కడ యువతకు ప్రభుత్వకేతన వస్తుందనే అక్కసుతో మంజూరుకు కృషి చేయడం లేదన్నారు. 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేస్తామని, ఏకకాలంలో రూ.2 లక్షల వంట రుణాలను మాఫీ చేస్తామని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్స్ అందిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇస్తామని, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు. యాత్రలో.. పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పార్టీ ప్రచార కార్యదర్శి బాలలక్ష్మి శోభారాణి, శమ్మారావు, టీపీసీసీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, టీపీసీసీ మెంబర్ డాక్టర్ ఆకుల లక్ష్మీనారాయణ నాయక్, పీసీసీ నాయకులు దొమ్మాటి సాంబయ్య బల్లూరి వెంకట్, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రమ్ము, ఖాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక నర్సనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

HDFC BANK
We understand your world
రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్(వెస్ట్), ముంబయి-400 013 మరియు దీని యొక్క ఖజ్ కార్యాలయం: సైబర్ సిటీ మైండ్‌స్పేస్ మేనేజ్‌మెంట్ ఎవే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ బిల్డింగ్, మొదటి అంతస్తు, ఐ-థింక్ టెక్నో క్యాంపస్, కుజుంకూర్ (ఆర్టీ), ముంబయి-400 042.

మొబిడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వద్ద ఖాతాను వెల్లడి చేయలేదులిటిగేషన్‌కి సంబంధించిన సమాచారం మలయు బహిరంగా ప్రకటన

దగ్గర పేర్కొన్న బ్యాంక్ లిమిటెడ్ (ఇక బ్యాంక్) యొక్క రుణగ్రహీతలకు తెలియజేయునది మేమంగా బ్యాంక్ వద్ద తనఖాపెట్టి రుణ సౌకరాలుపొందినట్లుగానీలేదు ఓనర్‌షిప్‌లో రుసుంలో రుణ కొరకు పొందిన సెక్యూరిటీలకు సంబంధించి దగ్గర విరంగా చూపబడినది.

లోన్ ఇఫిసంబంధించి ప్రకారం బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైన కారణంగా, దగ్గర పేర్కొన్న రుణ ఖాతాల సెంబర్‌ను కలిగిఉన్నవారి ఫైనాన్స్ మాగాయి. దగ్గర పేర్కొన్న రుణగ్రహీతలకు బ్యాంక్ ఇంకా లోగోసార్లు పంపినరు అనియించి, సిరిలగా దగ్గర చూపబడిన వివరాలు ప్రకటించిన. దగ్గర పేర్కొన్న రుణ ఖాతాలు సంబంధించి బకాయి ఉన్న మొత్తాన్ని 7 రోజులోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించకపోయినట్లయితే బ్యాంక్ వారు ఖజ్ ఖాతాలపై వారి వారి చేయకుండా తనఖాపెట్టిన సెక్యూరిటీలను విక్రయించవచ్చునన్నారు.

ఇందుమూలాంగా తెలియజేయునది మేమంగా బ్యాంక్‌లకు బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతలు వల్లంలతలో విఫలమైనందువలన బ్యాంక్ ఇంకా ఈక్రింద పేర్కొన్న ఖాతాలపై ఉన్న సెక్యూరిటీలను తనఖా ఉన్న వాటిలాను సర్వసిద్ధంగా ఉన్నది. ఒకవేళ ఈ ఖాతాలకు సంబంధించి ఏదైనా వ్యక్తులు/సంస్థలు/కంపెనీలు/ఇతరులు ఏవైనా హక్కులు, టైటిల్ లేదా వడ్డీ కలిగిఉన్నట్లయితే వారు ఈ ప్రకటన ప్రచురించిన 14 రోజులలోపు బ్యాంక్ వారికి అంగాంచి తెలియజేయవలసిందిగా కోరడమైనది. ఇలాంటివిధి సెక్యూరిటీలను విక్రయించిన తర్వాత ఖాతా బ్యాంకుకు రావాల్సిన బకాయి మొత్తం నగదేతరాయిమిగులతో మిగతా మొత్తాన్ని రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసి ఉంటుంది.

క్ర.సం.	లోన్ అకౌంట్ నెంబర్	రుణగ్రహీత పేరు	12, ఫిబ్రవరి,2023 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.లలో	చివరి పోలీసు తేదీ
1	XXXX3004	పల్లపోతు సత్యనారాయణ రావు	75,159.67	14, ఫిబ్రవరి,2023
2	XXXX3099	కోట్ల వెంకట నాగ భూషణ రావు	306,585.13	14, ఫిబ్రవరి,2023
3	XXXX0276	ఎన్ సోమలింగా రెడ్డి	90,714.61	14, ఫిబ్రవరి,2023
4	XXXX1483	ప్రవీణ్ కుమార్ రెడ్డిరాజు	2,025.15	14, ఫిబ్రవరి,2023
5	XXXX0115	బంధిలా ప్రసాద్ పాండ్	311,319.81	14, ఫిబ్రవరి,2023
6	XXXX2570	కుమార్ బ్యాసిసుందర్ అల్లాని	123,270.48	14, ఫిబ్రవరి,2023
7	XXXX9329	గొల్ల శేఖ	70,677.97	14, ఫిబ్రవరి,2023
8	XXXX2406	నవకి కుమార్ మహేశ్వరి	696,922.30	8, ఫిబ్రవరి,2023
9	XXXX4797	ఎస్ ని గీతా సుధా	248,377.03	14, ఫిబ్రవరి,2023
10	XXXX2692	బొల్లు పల్లవి	1,774,376.40	14, ఫిబ్రవరి,2023

తేదీ: 16-02-2023 సం/-
ప్రదేశం: తెలంగాణ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

KBS BANK
Krishna Bhima Samruddhi Local Area Bank Limited
Regd.Office: 1-98/8 to 11/FC/501 & 502, 5th Floor Fortune Chambers, Silicon Valley, Madhapur, Hyderabad-500 081, Telangana,
E- mail : info@kbsbankindia.com website www: kbsbankindia.com

NOTICE TO ALL DORMANT / INOPERATIVE ACCOUNT HOLDERS

In order to comply with the Reserve Bank of India (RBI) guidelines on Know Your Customer (KYC) / updation of KYC, the customers of the Bank through this Public Notice are requested to submit latest KYC documents and PAN/Form 60 to the concerned KBS Bank Branch immediately, in case they have not submitted the same in the last one year.

Customers are requested to provide the following KYC documents which are "Official Valid Documents" (OVDs) to the Branch where the account is maintained.

1. Proof of Identity(Photo ID) and Mobile number
2. Proof of latest residential address along with recent passport size 'photograph' of the account holder. (Aadhaar/PAN / Passport/Voter ID/Driving licence / NREGA Card etc.)

Submission of the above KYC documents is essential in order to keep their accounts in 'active' status for rendering seamless services.
Please note that, as per RBI guidelines, non submission of the above documents on or before 18-03-2023 will result in "Partial Freezing" and termed as 'non-compliant' accounts for withdrawals if the necessary documents are not submitted at the Branch

Date: 16-02-2023 Sd/-
Place: Hyderabad. CHIEF GENERAL MANAGER

CAUTION NOTICE

TO WHOMSOEVER IT MAY CONCERN, the General Public are hereby informed that my clients (i) Smt. Bommisetty Tulasi Venkata Naga Raja Kumari, (ii) N. Dhruva and (iii) N. Tathva, had filed a suit bearing O.S. No. 250 of 2022, on the file of II Additional District & Sessions Judge, Sangareddy District at Sangareddy, seeking the relief of Partition by metes and bounds in respect of below Schedule-A to H properties, against her family members i.e., N. Chaitanya & four others. Along with the said suit, my client filed an I.A., seeking temporary injunction restraining the above-mentioned persons, their agents, hanchmen and any person or persons claiming through or under them from creating any third-party rights, title, interests or encumbrances in respect of Schedule-A to H properties and is still pending. Therefore, the General Public are hereby cautioned not to enter into any kind of deal or transaction with the above-named persons in respect of the below-mentioned schedule properties in any manner. In spite of this Notice, if anybody enters into any kind of transaction with the above- named persons in respect of schedule properties, they would be doing so at their own risk and peril and the same would be illegal and not binding on my clients.

SCHEDULE-A PROPERTY
All that Villa No. 96, admeasuring 2030 Sq. feet being constructed in 165 Sq Yards in Sy nos. 354/ A, 354/AA, 354/AA2, 357/A1, 357/A2, 357/A3, 357/AA, 357AA1, 357AA2, 357/AA4, 358, 359/A1, 359/AA, 359A2, 359/A3, 359AA4, 360/A1, 360/AA2, 360/A3, 360/AA4, 360/AA, 361/A1, 361/A2, 361/AA, 362/A1, 362/A2, 362/AA, 363/A1, 382/A2, 383/A2/1, 363A2/2, 393/AA, 364/A, 364/AA, 364/B, 365/AA, 365/B, 366/A1/1, 363/AA, 365/B, 367, 368, 368/A, 370, 371/A, 371/AA, 371/B, 372/A, 372/AA, 372/B, 372/BB, 372/CC, 373/A, 373/B, 373/BB, 373/AA, 375, 376, 377/A, 377/AA, 378, 379, 380/A, 381/AA, 381/BB, 382, 383, 383/AA, 384, 385/A1, 385/AA2, 385/AA3, 365/AA4, 385/AB, 365/B, 386/A, 386/AA, 387, 388/A, 388/AA, 389/A, 389/A1, 389/A2, 389/A3, 388/AA, 390/AA, 391/A, 391A2, 391/A3, 391/AA4, 391/AA5, 391/AA, 392, 393/A, 393/AA, 394, 395, 396, 397/A, 367/AA, 393, 399, 400 and 402 of the venture named as " Symphony park Homes" situated at Patancheru Village and Mandal, medak District, and being bounded as follows: North: Villa No. 97, South: 40' Wide Road, East: Villa No. 67, West: 30' Wide Road

SCHEDULE-B PROPERTY
All that site measuring an extent of 200. Sq yards or 167.25 sq meters bearing plot No. 80 in Ananda Krishna Nagar (Sector-III) Approved by VUDA vide L.P. No 19/2014/VSP, Dated 6-3-2014 covered by Survey No. 5/29 of Chakivalasa Revenue Village and Gram Panchayat, Bhogapuram Mandal. Vizianagaram District and Bhogapuram Registration Sub-District and bounded by East: Plot No 75, West: 40 feet wide layout Road, North: Plot No. 79, South: Plot No 81

SCHEDULE-C PROPERTY
Krishna Village, mahilavaram Sub- register vadlyalaka G. kondaramandal, H. Mutyalapadu gram Panchayati area konM.Mutyalapadu Gram: R.S No 54/2 book y- 152 croce y- 1-00 cent matric measures bearing plot No. 60 Sy wards or 100 meter plot No 81 Sy yards 100 meter two flats So yards 200 meter 167.20copenflat and bounded by: East: 20. Feet wide layout Road, South: Plot No 62 West: Plot No52 8.51, North: PlotNo.59

SCHEDULE-D PROPERTY
Contiguous flat agricultural 45, 47 SQ Mtrs situated at Talegaon Village, Khalapur Taluka and khanawale village, PanvelTaluq, Raigad Dist, Maharashtra

SCHEDULE-E PROPERTY
All the agricultural dry land admeasuring Ac. 1-00 Gts in Sy. No 68/A Situated at Pothepally Village and Gram Panchayat, Veldanda Mandal, Mahaboobnagar District, A.P., and bounded by: North: Land of Pasula Vansimha Reddy, South: Pothepally to Gokaram Road, East: Land of Yadma Venkat Reddy, West: Land of Vavilla Jangaiah

SCHEDULE-F PROPERTY
Krishna Village Vijayawada Registration village gunadala sub-register vadiyalaka Vijayawada Municipal corporation area o cheranakondaru mandal property RS No 200, 202/1, 201, 197, 145/2, 145/1E, 150/3, 164/2, 146/2, 150/2E, 150/2B, 150/4E paid money society only Schedule property society Flat no. B- block' plot No 143 253-0 open Flat and bounded by: East : Road South: other side property, West : Plot No 136, North: Plot No. 142

SCHEDULE-G PROPERTY
All that residential area admeasuring 220 sq yds bearing Dr No 30-16 8 Bhavanipuram, Vijayawada Boundaries by: North: SC, FT Boundaries South: Raja Mahar Purnima, East: Golla Renuka Devi, West: Cherukuripuma Rao 33 ft Wide Road

SCHEDULE-H PROPERTY
All that residential area admeasuring 235.35 sq yards, bearing no 30-22-76c, Sitarampuram Vijayawada Municipal corporation, Revenue wards 20, Vijayawada.

Sd/- V. Preethi Reddy, G. Anand Kumar, Advocates,
Off#15-55/2/121, Beeramguda, Ameenpur Mandal, Sangareddy Dist, T.S. Ph: 9440691000.

Chola
Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: నెం.2, 'కేపీ హౌస్',మొదటి అంతస్తు, ఎస్.ఎస్.ఆర్. కాలేజ్ రోడ్డు, చెన్నై, 600 001.
బ్రాంచ్ చిరునామా: 102, మొదటి అంతస్తు, మందావా టవర్స్, 7-1-59/2, 59/6, హైదరాబాద్-500 016.
సంప్రదింపులు నిమిత్తం: శ్రీ కేతినేని నుసేన్ కుమార్, మొబైల్:98666 99104.

ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల సంబంధించి అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ని అనుసరించి ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన జారీ చేయబడినది.

ఇందుమూలాన సాధారణ ప్రజలకూ మరియు ప్రత్యేకించి సాధారణంగా రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/తనఖాపెట్టినవారికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ దగ్గర పేర్కొన్న తనఖాపెట్టబడిన స్థిరాస్తులను చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి లాంఛనప్రాయంగా తమ స్వాధీనంలోకి తీసుకున్నది. దీన్ని చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సంచి రిసరి చేసుకోగలరు. సదరు సెక్యూర్డ్ అస్తులను "యథా ఏలా ఉంటే అలాగే" "యథా మరియు "యథైథో ఏలా ఉంటే అలాగే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించడమైనది. ఐదుమూలంగా సాధారణ ప్రజలకూ తెలియజేయునది ఏమనగా బహిరంగ ఇ-వేలాన్ని వెబ్‌సైట్: http://bankauctions.in ద్వారా నిర్వహించడమైనది.

ఖాతాలో నెం. మరియు రుణగ్రహీత, సహ-రుణగ్రహీతల, తనఖాపెట్టినవారి యొక్క పేరు	సెక్షన్ 13(2) ప్రకారం నోటీసుల తేదీ & మొత్తం	ఆస్తి యొక్క వివరాలు	రిజర్వ్ ధర ధరావత్తు (ఎమ్‌డిని)	ఇ-వేలం తేదీ మరియు సమయం ఇంటి మీద్వర్తుతి వివరణ తేదీ అప్ టు డేట్ తేదీ
X0HEHYD00001744779 1. జువ్వపు క్రాక్షి సెంబర్ 4.ఓ.సంతోష్ కుమార్ : ఆంధ్ర విరాహార: 2-2-1103/9/96, తిలక్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500 004.	13-10-2022 & ఉ. 39,98,491/- తేదీ: 12-10-2022	ఫ్లాట్‌నెం.2: ఆస్తికి సంబంధించిన తొహ్‌చేసిన ఇంటి నెం. 2-2-1108/9/96, విస్తీర్ణం 166.ని. గ్రౌండ్, మొదటి మరియు రెండు అంతస్తుల, గోల్కొండ,హైదరాబాద్ మరియు దీని యొక్క సర్వుభాగం:తుర్తరం: ఇంటి నెం. 2-2-1167/2/2D,దక్షిణం:15'వెడల్పు రోడ్డు, తూర్పు:ఇంటి నెం. 2-2-1103/9/93,పడమర:ఇంటి నెం. 2-2-1103/9/96, సెల్లార్-బి: ఆస్తికి సంబంధించి తొహ్‌చేసిన ఇంటి నెం.2-2-1108/9/96, విస్తీర్ణం 166ని.గ్రౌండ్, గోల్కొండ,హైదరాబాద్ మరియు దీని యొక్క సర్వుభాగంతుర: పొరుగువారి భవనం, దక్షిణం: రోడ్డు, తూర్పు:ఇంటి నెం. 2-2-1103/9/40, పడమర:ఇంటి నెం. 2-2-1103/4/6/2/23/1.	రిజర్వ్ ధర ధరావత్తు (ఎమ్‌డిని) Rs.1,15,00,000/- Rs.10,50,000/- Rs.1,00,000/-	ఇ-వేలం తేదీ మరియు సమయం ఇంటి మీద్వర్తుతి వివరణ తేదీ అప్ టు డేట్ తేదీ 24-03-2023, వరకు ఉ.11-00 నుంచి సాయ్రాత్రం గం.1-00 వరకు (ఆవిరామ వేలం కనిపిసాంచి సమితి ఫొటోలు) 23-03-2023 (పని గం.8-30 వరకు) 06-03-2023 మరియు 06-03-2023 (ఆవిమం గం.10-00 మించి మాత్రాపర్తం గం.1-00 వరకు)
X0HEHYD00001410082 X0HEHYD00003080321 1.భాను మహేష్. 2. భాను వీరు, ఇంటి నెం.14-81-33/6,సాయిబాబా నగర్, దిల్‌సుఖ్‌నగర్, రాచకొండఫ్రాధిపం,హైదరాబాద్-500032,తెలంగాణ. 2.ఓం భారి ఫ్యాన్సీ, షాపు నెం.7,8& 9, ఐసిసి కి.18&19,ఇంటి నెం.25-35-5-1,మల్లికార్జున నగర్,అసిని పురం,తెలంగాణ-532032.	11-05-2022 & ఉ. 12,87,3106.43/- మరియు రూ.1939558.83 మొత్తం రూ.31,96,954.27 తేదీ:10-05-2023	ఆస్తికి సంబంధించిన ఇంటి నెం.14-81-33/6, ప్లాట్ నెం.173పై నిర్మాణం, సర్వే నెం.972, విస్తీర్ణం 1503.గ. మరియు దిగువ విస్తీర్ణం 744.చ.అ. ఆఏవీపురా గ్రామం, బేగంపేట మండలం, మెదక్ జిల్లా మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.172, దక్షిణం: ప్లాట్ నెం.168, తూర్పు: 25'వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.174.	Rs.70,00,000/- Rs.7,00,000/- Rs.1,00,000/-	24-03-2023, వరకు ఉ.11-00 నుంచి సాయ్రాత్రం గం.1-00 వరకు (ఆవిరామ వేలం కనిపిసాంచి సమితి ఫొటోలు) 23-03-2023 (పని గం.8-30 వరకు) 06-03-2023 మరియు 06-03-2023 (ఆవిమం గం.10-00 మించి మాత్రాపర్తం గం.1-00 వరకు)

1. టెక్నాపైజ్ చేలంబారుబుదొట్టిపెబ్బెర్స్ రరుపేది, http://bankauctions.in/&http://www.cholamandalam.com/auction notices వెబ్‌సైటును సంరర్శించండి. ఇ-వేలానికి సంబంధించిన వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ ట్రైనింగ్, టెక్నాపైజ్ విక్రయ రరుపేది సంప్రదించండి: శ్రీ ముహమ్మద్ రహీస్-81240 0080, మెసేర్స్‌టెక్‌పేజ్ (శ్రీ ఎం.సుబ్బారావు, ఫోన్ నెం.8142000061, ఇ-మెయిల్: subbarao@bankauctions.in, Email:bharathi@bankauctions.in లో సంప్రదించగలరు.
2. ఇ-వేలంలో పాల్గొ ప్రరూరిని సంబంధిత వివరాల మరుపు నిలంరరల కోసం రరుపేది వెబ్‌సైటును చూడగలరు. http://bankauctions.in/&http://www.cholamandalam.com/auction-notices
సెక్యూర్డ్ క్రెడిటర్ కోసం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్‌రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం చట్టబద్ధంగా జారీ చేసిన 30 రోజుల ప్రకటన

ప్రదేశం: హైదరాబాద్, తేదీ:16-02-2023 సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

లఖింపూరి ఖేరి కేసు
మరో 8మందికి మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ : లఖింపూర్ ఖేరి కేసులో 8మంది నిందితులకు అలహాబాద్ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అక్టోబర్ 3, 2021న లఖింపూర్ వద్ద చోటుచేసుకున్న హింసలో నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు హత్యకు గురయ్యారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్ను 8మంది నిందితులకు లక్నో బెంచ్ ధర్మాసనం మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. కేంద్ర సహాయ మంత్రి కుమారుడు, ప్రధాన నిందితుడు ఆశిష్ మిశ్రా సైతం ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్నాడు. ఉత్తరప్రదేశ్, న్యూఢిల్లీలో ఉండరాదని సుప్రీంకోర్టు ఆతడికి నిబంధనలతో కూడిన బెయిల్ మంజూరుచేసింది. తాజాగా బెయిల్ పొందిన వారిలో మాజీ కేంద్రమంత్రి అఖిలేష్ దాస్ మేనల్లుడు అంకిత్ దాస్ కూడా ఉన్నాడు. ఆశిష్ మిశ్రాకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ అలహాబాద్ కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ రాజేశ్ సింగ్ చౌహాన్ ధర్మాసనం 8మంది నిందితులకు కూడా మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేసింది. బాధితుల తరపు వాదనలు వినిపించిన న్యాయవాదుల బృందం నిందితులకు బెయిల్ ఇవ్వరాదంటూ కోర్టును కోరింది. కేసును తదుపరి విచారణలో మధ్యంతర బెయిల్‌పై విచారణ జరుపుతామని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు నిందితుల బెయిల్ గడువు పెంచాలా? లేదా? అన్నది న్యాయస్థానమని న్యాయమూర్తి పేర్కొన్నారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా లఖింపూర్ వద్ద అక్టోబర్ 3, 2021న రైతులు పెద్ద సంఖ్యలో నిరసనలు చేపట్టారు. శాంతియుతంగా నిరసనలు చేపడుతున్న రైతులు, అక్కడికి వచ్చిన జర్నలిస్టులపైకి కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా, అతడి అనుచరులు దాడికి తెగబడ్డారు. తాను నడుపుతున్న మహీంద్రా థార్ వాహనంతో నిరసనకారులపైకి దూసుకెళ్లారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ అనేకమంది రైతులు చనిపోయారు. దీంతో అళ్లడ ఉద్రిక్త వాతావరణం నెలకొని..పెద్ద ఎత్తున హింసకు దారితీసింది. ఈ కేసులో ఆశిష్ మిశ్రా, ఆయన మద్దతుదారులపై నిందితులుగా పేర్కొంటూ పోలీసులు అరెస్టు చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా అటవీ కార్యాలయం, వరంగల్
ఇ-వెండర్ ప్రకటన
అటవీ అధికార వరంగల్ 2022-23లో సర్కులేట్ రంగల్ వరంగల్ జిల్లా అళ్ళీపూర్ సెక్షన్ పరిధి సెక్షన్ ఆఫీసర్/ రిపబ్లిక్ రేంజ్ ఆఫీసర్ ద్వారా నిర్వాహం కోసం ఇ-వెండర్ ఆహ్వానించడమనున్నది. పూర్తి వివరిత ప్రకటన కొరకు, ఆన్ లైన్ లో పాల్గొనుటకు https://tender.telangana.gov.in వెబ్ సైట్ నందు తేది 16.02.2023 నుండి 24.02.2023 వరకు సంప్రదించగలరు. ఇతర వివరములకు కొరకు సంపరించవలెందులో - 98485 19651, బిక్షిపతి అధికారి - 9398810058 మంగళరు.
సం/- జిల్లా అటవీ అధికార
వరంగల్
DIPR R.O.No: 3519 - DPICL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
మండల రెవెన్యూ డిపార్ట్‌మెంట్
ఎగ్జిక్యూటివ్ మెజిస్టీరియల్ అండ్ ఎక్సైజ్ డివిజన్ పరిధిలో కార్యాలయం, నారాయణపూర్
ఎన్‌ఐటి నెం.01 ఉండి 2022-23 ఇ-వెహికిల్స్ టెండర్ నోటీసు తేదీ:06-02-2023
1.5గంట పోస్టు ఐదు (02) మీటర్ల లోతుకు తవ్వకాలు, నారాయణపూర్ తాలూకా పరిధిలో ఉన్నటువంటి గుర్తింపు ట్రాక్టరులకి ఏసెంబుషిప్‌లో భారత ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రూ.41.10 లక్షల అంచనా వ్యయంతో మొదటి కాల్ కొనుగోలు చేయుటకు ఆన్‌లైన్ టెండర్ పిలవడమైనది. ఆసక్తిగల ట్రాక్టరు యజమానులు తమ ట్రాక్టరు ఆర్.సి, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు, పాన్‌కార్డు, ఫోన్ నంబర్, ఈమెయిల్ ఐడి మొదలగు వివరాలతో ఆన్‌లైన్ టెండర్ దాఖలు చేయవలసిందిగా కోరడమైనది. పూర్తి వివరాలు ఇ-పోర్టల్‌మెంట్ యొక్క వెబ్‌సైట్ https://tender.telangana.gov.in నందు పొందవచ్చును.
DIPR R.O.No.3518-DPICL/ADVT/1/2022-23
సం/- ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్
మండల్ - నారాయణపూర్

తెలంగాణ ప్రభుత్వం
ఇ-ఫ్రాక్యూర్‌మెంటు ప్రకటన
ఎన్‌ఐటి నెం.08/వెవి/పిడిఓ/ఇఇ/ఆర్&బి/ఎంఎఫ్&బి/2022-23 తేదీ:09-02-2023
ఆమరింతలిస్ట్ భూసేవరపు జిల్లాలో ఆటిఓటి అటియా సెక్షన్ పిల్లాయకో పాలు ఇన్‌స్టలేషన్ చేసినరును రూ.50.00లక్షల అంచనా వ్యయంతో, ఆమరింతలిస్ట్ తాలూకా పరిధిలో పిటిషన్ సెక్షన్ పిల్లాయకో పాలు ఇన్‌స్టలేషన్ చేసినరును రూ.12.00లక్షలు అంచనా వ్యయంతో సెరుపల్లిని మరియు సంబంధించిన ఆన్‌లైన్ ద్వారా మెరుపరు ఆహ్వానిస్తూ. పూర్తి వివరాలు https://tender.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా చూడగలరు. టెండరు దాఖలుకు తేదీ 16.02.2023 వరకు ఉంటుంది. మరిన్ని వివరాలకు https://tender.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా చూడగలరు.
DIPR R.O.No.3516-DPICL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
నిటిపాతరుల మరియు ఖాయికిల్లా బాధ్యత్తిల చాబు పర్యవేక్షక
ఇంజనీర్ వారి కార్యాలయం, రాజన్నసిరిసిల్ల
55 నంది 56/2022-2023, ఇ-వెహికిల్స్ టెండర్ తేదీ:8-2-2023
1) ఆర్ & ఏ గొరుసిం రిక్ష ఇటియా ఏం ప్లేస్-1 ఆ 35

'ఎమ్మెల్సీ' ఫైట్..

హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

- 29,591 ఓటర్ల గుర్తింపు
- టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ మధ్యే ప్రధాన పోటీ
- ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి : మాణిక్‌రెడ్డి
- ఉద్యమ నాయకుడు మాణిక్‌రెడ్డిని గెలిపించండి : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మరో ఎమ్మెల్సీ ఎన్నికకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఓటర్ లిస్టును తయారు చేసి ఎన్నికల నియమావళిని ప్రకటించగా.. గురువారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఎన్నికల్లో 29,591 ఓటర్ల ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన లక్ష్యంతో టీఎస్ యూటీఎఫ్ నుంచి మాణిక్‌రెడ్డి పోటీలో ఉండగా.. పీఆర్టీయూ, మరికొన్ని ఇతర ఉపాధ్యాయ సంఘాలు సైతం ఎన్నికల బరిలో నిలుస్తున్నాయి. ప్రజాసంఘాలను కాపాడుకోవాలని ఉద్యమాలు చేసే సంఘం యూటీఎఫ్ సంఘమని నాయకులు తెలిపారు.

హైదరాబాద్- రంగారెడ్డి - మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికకు సంబంధించి గురువారం నోటిఫికేషన్ రానుండటంతో ప్రచారం తారాస్థాయికి చేరుకున్నది. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలో 29,501 ఓటర్లు ఉన్నారు. ప్రతి మండలానికీ ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.మార్చి 13న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రధాన ఉపాధ్యాయ సంఘాల నాయకులు చాలా రోజుల నుంచి ప్రచారాన్ని చేస్తున్నారు. టీఎస్ యూటీఎఫ్ నుంచి మాణిక్‌రెడ్డి, పీఆర్‌టీయూ నుంచి వెన్నెశశిధర్‌రెడ్డి ప్రచారంలో ఉన్నారు. ఎస్టీయూ నుంచి భుజంగరావు, తాజాగా కొనసాగుతున్న కాటేపల్లి జనార్దన్ రెడ్డి సైతం తలపడనున్నారు. ఇంకా హర్షవర్ధన్‌రెడ్డి. మరికొంత మంది పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. చివరి నిమిషంలో బీజేపీ తన అభ్యర్థిగా వెంకట నారాయణరెడ్డిని ప్రకటించింది. ఎంతమంది పోటీ చేసినా టీఎస్ యూటీఎఫ్, పీఆర్‌టీయూ మధ్యనే ప్రధాన పోటీ ఉండే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగం బలోపేతం కోసం కృషి చేయనున్నారు. ఇప్పటికే యూటీఎఫ్ నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆయనకు తోడుగా మాణిక్‌రెడ్డిని శాసన మండలికి పంపిస్తే.. విద్యారంగానికి విశేష సేవలు అందించే అవకాశాలుంటాయి ఉపాధ్యాయ నాయకులు తెలిపారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని మాణిక్‌రెడ్డి కోరారు.

విద్యారంగ పరిరక్షణకు కృషి: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

ఉపాధ్యాయ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్సీలు విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేయాలి. ముఖ్యంగా బడ్జెట్లో అధిక నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. విద్యారంగానికి కేరళ తరహాలో బడ్జెట్లో నిధులు అధికంగా కేటాయించాల్సి ఉంది. ముఖ్యంగా కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల్లో విద్యావ్యవస్థలోకం పివిలిల్లుతోంది. లక్షల్లో ఫీజులు చెల్లించలేని దుస్థితిలో విద్యార్థులు ఉన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు కౌన్సిల్ సమావేశంలో విద్యారంగానికి అధిక నిధులు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. మార్చిలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నేపథ్యం కలిగిన మాణిక్‌రెడ్డిని ఆత్యధిక ఓట్లతో గెలిపించి విద్యారంగ పరిరక్షణకు సహకరించాలని పలువురు మేధావులు, ఉపాధ్యాయులు కోరారు.

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేశ్

నవతెలంగాణ-నల్లగొండ

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందని.. ఇకనైనా ఆ విధానాలు మానుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేశ్ డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం రెండో రోజు బుధవారం నల్లగొండ పట్టణంలోని స్టేజ్ హోటల్‌లో రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రెండు కోట్ల ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని కోరారు. కొత్త ఉద్యోగాల కల్పన మీద దృష్టి పెట్టకపోగా ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్లపరం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికమాంద్యం ముంచుకొస్తుందని, ఉద్యోగ భద్రత కరువైందని అన్నారు. కార్పొరేట్ల మీద ఆజమాయిషీ లేకపోవడంతో రాత్రికి రాత్రే ఉద్యోగాలు తొలగిస్తున్నారన్నారు. దేశంలో అధిక శాతం ఉన్న యువత అభివృద్ధిపై ప్రభుత్వానికి ప్రణాళిక లేదన్నారు. యువజన వృత్తిరీక విధానాలపై ఇతర యువజన సంఘాలను కలుపుకొని మార్చి నెలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. ఆదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లన్నింటినీ భర్తీ చేయాలని కోరారు. నల్గొండ, ఇతర జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న ఐటీ నిర్మాణపనులను వెంటనే పూర్తి చేసి ఉద్యోగాలు కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మల్లం మహేష్, జిల్లరుద్దీన్, గద్దల వెంకటేశ్, జగన్, శివవర్మ, వివిధ జిల్లాల కార్యదర్శులు ప్రవీణ్, (శ్రీకాంత్, నవీన్, జాబీర్, తిరుపతి, చింతల రమేష్, మద్దెల ప్రభాకర్, నాగటి ఉపేందర్, నల్లగొండ జిల్లా నాయకులు గుండాల నరేష్, జిట్టా రమేష్, వడ్డగాని మహేష్, పాలాది కార్తీక్, కార్యవాడి రాము, ప్రసాద్,ఆమనగంటి వేణు, గద్ద కన్వీనర్ల సంధ్య, రేఖక, మమత పాల్గొన్నారు.

కొండగట్టులో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సు.. లారీ ఢీ
- బస్ కండక్టర్ మృతి.. 8మందికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- జగిత్యాల టౌన్

కొండగట్టు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం తెల్లవారుజామున జగిత్యాల జిల్లా మల్యాల మండలం బస్సురాహూర్ క్రాస్ రోడ్డుపై ఆర్టీసీ బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్ కండక్టర్ అక్కడికక్కడే ప్రాణం కోల్పోయారు. ఎనిమిది మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఎస్ఐ చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారు జామున జగిత్యాల డిపో ఆర్టీసీ బస్సు వరంగల్‌కు బయలుదేరింది. కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు కలప లోడ్‌తో వెళ్తున్న లారీ మల్యాల మండలంలోని బస్సురాహూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొని బోల్తాపడింది. ఈ ఘటనలో కొడిమ్యాల మండలం (శ్రీరాములపల్లికి చెందిన బస్ కండక్టర్ బొల్లం సత్తయ్య(55) అక్కడికక్కడే మృతిచెందారు. బస్సులో ఉన్న ఎనిమిది మందికి తీవ్రగాయాలు కావడంతో స్థానికుల 108లో జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా.. కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సీఐ రమణమూర్తి ఘటనా స్థలంలో పరిశీలించారు. రోడ్డుకు అడ్డుగా పడిన వాహనాలను జేసీబీ సహాయంతో తొలగించారు. మృతుని కొడుకు బొల్లం ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం కండక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పాదయాత్ర హైదరాబాద్ చేరకముందే..

చర్చలకు పిలవాలి

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)

నవతెలంగాణ-జనగామ డెస్క్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్ర హైదరాబాద్ చేరకముందే ముఖ్యమంత్రి పాదయాత్ర బృందాన్ని చర్చలకు పిలవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాండురు భాస్కర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పమని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర బుధవారం జనగామ పట్టణానికి చేరుకుంది. జనగామ కలెక్టరేట్ వద్ద పాదయాత్ర బృందానికి గ్రామపంచాయతీ కార్మికులతో పాటు ఆయా ప్రజా సంఘాల నాయకులు, వివిధ కార్మిక సంఘాల కార్మికులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి బంద సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అధ్యక్షతన జరిగిన సభలో పాండురు భాస్కర్ మాట్లాడారు. జనగామ జిల్లాలో నాలుగు రోజులపాటు ముదు నియోజకవర్గాల్లోని 4 మండలాల్లో 26 గ్రామాల్లో పాదయాత్ర కొనసాగిం దని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించే కార్మికులను 2011 జనాభా లెక్కల ప్రకారం 500 మందికి ఒకరిని నియమించాలని, ఈ 12ఏండ్లలో జనాభా పెరిగినా వారికి తగ్గట్టుగా కార్మికులను పెంచలేదని ఆరోపించారు. తెలంగాణ లో మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల కారో బార్ పరిష్కారం కావడం లేదని విమర్శించారు. ఆయా రంగాల్లో పదోన్నతులు, గ్రేడింగ్‌లు ఉన్నట్లుగానే గ్రామపంచాయతీల్లోనూ పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. జీపీ 60 ప్రకారం జీపీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు అమలుచేసి వారి వనికి భద్రత కల్పించాలన్నారు.

పాదయాత్ర ముగి సేలోగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. పాదయాత్రలో బృందం సభ్యులు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గ్యార పాండు, చాగంటి వెంకటయ్య, నాయకులు పి.గణపతి రెడ్డి, తునికి మహేష్, పి.వినోద్ కుమార్‌తోపాటు సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు వెంకటేష్, చంద్రశేఖర్, (శ్రీకాంత్, పాండురు సుధాకర్, వై.సోమన్న, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోకు కనకా రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొల్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొల్ల శేఖర్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డిది అబద్ధపు ప్రచారం

- చిట్‌చాట్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్రంలో హంగ్ వస్తుందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యా లయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీబీసీ మీడియా సంస్థపైన ఐటీ దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. మీడియాను అణచివేతకు గురిచేయాలనే కేంద్రం ఆలోచన సరైంది కాదన్నారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగాయని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలపై సీఎం కేసీఆర్ ప్రసంగంలో సమగ్ర సమాచారం లభించిందన్నారు. సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా సీఎం దేశంలో నెలకొన్న పరిస్థితులను వివరించారని చెప్పారు. రాష్ట్రంలో అద్భుతమైన పథకాల అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. సెస్సుల పేరుతో రాష్ట్రం నుంచి రూ.20 లక్షల కోట్ల మేరకు వసూలు చేసిన కేంద్ర ప్రభుత్వం.. నిధుల విడుదలలో రాష్ట్రంపై వివక్ష చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ మెజారిటీతో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు.

త్రీడీ టెక్నాలజీతో విజువల్ వండర్‌గా శాకుంతలం

'మధుర గతమా..కాలాన్నే ఆపకా..ఆగావే సాగక అంగుళికమా..జాలైనా చూపకా చేజారావే వంచికా..'అని దుష్యంతుడికి దూరమైన శకుంతల మనసులోని బాధను పాట రూపంలో వ్యక్తం చేస్తుంది. దుర్వాసుడి శాపం కారణంగా దుష్యంతుడి వారి ప్రేమకు, గంధర్వ వివాహానికి గుర్తుగా ఇచ్చిన ఉంగరాన్ని పోగొట్టుకుంది శకుంతల. శాపం కారణంగా దుష్యంతుడు కూడా తన భార్యను మరచిపోతాడు. అలాంటి పరిస్థితుల్లో అసహాయురాలైన ఆమె ఏం చేస్తుంది?, శకుంతల మనసుకి తగిలిన గాయాన్ని కాలం ఎలా మాన్పించింది అనే విషయాలు తెలుసుకోవాలంటే 'శాకుంతలం' సినిమా చూడాల్సిందే అని అంటున్నారు దర్శక, నిర్మాత గుణశేఖర్.

ఆయన దర్శకత్వంలో త్రీడీ టెక్నాలజీతో విజువల్ వండర్‌గా రూపొందుతున్న పౌరాణిక ప్రేమ కథా చిత్రం 'శాకుంతలం'. దుష్యంత మహారాజుగా దేవ్ మోహన్ నటించగా, శకుంతల పాత్రలో అగ్ర నాయిక సమంత ఒదిగిపోయింది. శ్రీ వెంకటేశ్వరక క్రియేషన్స్ దిల్ రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాలం పరిగెడుతున్నా ఇప్పటికీ ఎప్పటికీ నిత్య నూతనంగా ఉండేలా అభిజ్ఞాన శాకుంతలంలో దుష్యంతుడు, శకుంతల ప్రేమను కవి కాళిదాసు అద్భుతంగా వర్ణిస్తే, దాన్ని మించిపోయేలా అబ్బుర పరిచే సాంకేతిక విలువలతో.. ప్రతి ప్రేమిను కళ్లప్రగింది చూసేంత గొప్పగా తెరకెక్కించారు దైరెక్టర్ గుణశేఖర్. ఆ విషయం ఇటీవల విడుదలైన పాటలు, టీజర్‌తో క్లియర్‌గా తెలిసింది. ఇటీవల ఈ విజువల్ వండర్ నుంచి 'మధుర గతమా..' అనే పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. పాట విడుదలైన ఒక్క ఎమోషనల్ టచ్‌తో సాగుతూ భార్యాభర్తల మధ్య ఉండే అనుబంధాన్ని పాట తెలియజేసేలా ఉంది. మణిశర్మ సంగీత సారథ్యం వహించిన ఈ సినిమాలోని పాటను శ్రీమణి రాయగా, అర్మాన్ మాలిక్, శ్రేయా ఘోషల్ పాడారు. ఈ చిత్రాన్ని విజువల్‌గానే కాకుండా మ్యూజికల్‌గానూ ఆడియెన్స్‌కు ఆమేజింగ్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వబోతానికి రీ రికార్డింగ్‌ను బుడాపెస్ట్, హంగేరీలోని సింఫనీ బిడ్జీషియన్స్ వర్క్ చేయటం విశేషం.

సమంత, దేవ్ మోహన్ జంటగా నటించిన ఈ చిత్రంలో డా.ఎం.మోహన్ బాబు, ప్రకాష్ రాజ్, మధుబాల, గౌతమి, అదితి బాలన్, అనన్య నాగళ్ల, జిన్సు సేన్ గుప్తా కీలక పాత్రలను పోషించారు. అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ, యువరాజు భరతుడి పాత్రలో నటించటం ప్రధాన ఆకర్షణ కానుంది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 14న భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు.

నవచిత్రం

ఈ తరం ప్రేమకథా చిత్రం

బాలకృష్ణ, ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రవితేజ వంటి స్టార్ హీరోలతో పాటు త్రివిక్రమ్ శ్రీనివాస్, సుకుమార్, బోయపాటి శ్రీను వంటి అగ్ర దర్శకుల చిత్రాలు 'అతడు, ఆర్య, పొర్తిపు, భద్ర, లెజెండ్'లో పనిచేసిన పాపులర్ లైల్ ఆర్ట్స్ దీపక్ సరోజ్. శ్రీ రాధా దామోదర్ సుడ్డియోస్, విహాన్ అండ్ విహాన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం 1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంతో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల దగ్గర పనిచేసిన వి.యశస్వి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.

ఈ సినిమా ట్రైలర్, ఫస్ట్‌లుక్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ చిత్రానికి సిద్ధార్థ్ రాయ్' అనే టైటిల్ పెట్టారు. కాన్సెప్ట్ పోస్టర్‌ను హరీష్ శంకర్ ఆవిష్కరించగా, అల్లు అరవింద్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఎన్ ఎక్ సెంటిమెంట్ లైఫ్ స్టోర్' అనేది సినిమా ట్యాగ్‌లైన్. అలాగే ఇది నూ జనరేషన్ లవ్ స్టోరీ అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ చిత్రం ఇప్పటికే హైదరాబాద్, బెంగళూరు రిచ్, బ్యూటిఫుల్ లొకేషన్స్‌లో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సమ్మర్ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. తమ అభ్యర్థనను అంగీకరించి ఫస్ట్ లుక్ పోస్టర్‌లను విడుదల చేసినందుకు నిర్మాత అల్లు అరవింద్‌కి, అలాగే సినిమాకి సిద్ధార్థ్ రాయ్' అనే టైటిల్‌ని పెట్టడమే కాకుండా కాన్సెప్ట్ పోస్టర్‌ని రిలీజ్ చేసిన హరీష్ శంకర్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం' అని మేకర్స్ చెప్పారు.

సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్

ఉపేంద్ర హీరోగా నటిస్తున్న మూవీ 'కబ్జ'. పాన్ ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈ చిత్రం మార్చి 17న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ అవుతుంది. ఆర్.చంద్రు దర్శక, నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం తెలుగులో నిర్మాత ఎన్.సుధాకర్ రెడ్డి సమర్పకుడిగా, హీరో నితిన్ సొంత బ్యానర్స్ రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ సినిమాస్ పతాకాలపై తెలుగులో రిలీజ్ కానుంది. ఈ సినిమా ట్రైలర్ సాంగ్‌ను ఇటీవల విడుదల చేశారు.

కొంచెం చూసి ప్రేమించు డూడ్

వేద ఎంటర్‌ప్రైజెస్ పతాకం పై గోదావరి రెస్టారెంట్ దుబాయ్ సహనిర్మాణంలో గౌతమ్ మన్నవ దర్శకత్వ పారద్యంలో కార్తికేయ్, వరుణ్ దగ్గుబాటి నయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'కేసీపీడీ' (కొంచెం చూసి ప్రేమించు డూడ్). వాలెంటైన్స్ డే శుభ సందర్భంగా చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేసింది.

ఈ ఫస్ట్‌లుక్‌లో మార్నింగ్ షూటింగ్ స్టార్ట్ చేసి, సమ్మర్‌కి విడుదలకి సిద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రజెంట్ జనరేషన్‌లో యువత మనస్తత్వం, వారి ఆలోచన రీతిని నేపథ్యంలో రొమాంటిక్ కామెడీ జోనర్‌లో ఈ సినిమా తెరకెక్కనుందని మేకర్స్ తెలిపారు.

తనీష్ అల్లాడి, (శ్రీంప్ రెడ్డి, దాగర బడివిన్ (బంటి), సుభశ్రీ రాయగురు, ప్రియాంక పాసల, దివ్య దిలీప్‌కర్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి రచన : బంకపల్లి నాగ భరద్వాజ్, లింగాచారీ, సినిమాటోగ్రఫీ: శ్రీకరబాబు, కథనం : దర్శకత్వం గౌతమ్ మన్నవ.

అందర్నీ కనెక్ట్ చేసే నెంబర్ నైబరింగ్ కాన్సెప్ట్

అల్లు అరవింద్ సమర్పణలో కిరణ్ అబ్బవరం, కాశ్మీర పరదేశీ జంటగా నటించిన చిత్రం 'ఏనరో భాగ్యము విష్ణు కథ'. మురళి కిషోర్ దర్శకత్వంలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీ వాసు

ఈ చిత్రాన్ని నిర్మించారు. 'భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, 18 పేజెస్' లాంటి అద్భుతమైన చిత్రాల తర్వాత జీఏ 2 పిక్చర్స్ బ్యానర్‌లో వస్తున్న సినిమా ఇది. మహా శివరాత్రి కానుకగా ఈనెల 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదల కాబోతున్న సందర్భంగా కథానాయిక కశ్మీర పరదేశీ మీడియాతో ముచ్చటించారు.

'మహారాష్ట్ర రాజ్‌పుత్ వంశానికి చెందిన నేను ఫ్యాషన్ స్టూడెంటిని. నటనపై ఉన్న ఇష్టంతో థియేటర్ ఆర్ట్స్ చేశాను. ఆ తర్వాత నాకు 2018లో నాగశౌర్య హీరోగా నటించిన 'నర్తనశాల' సినిమాలో నటించే అవకాశం వచ్చింది. ఈ సినిమా తర్వాత డాన్స్ పరంగా, యాక్టింగ్ పరంగా ఇలా అన్ని రకాలుగా నాలో చాలా ఇంప్రూమెంట్ వచ్చింది. 'నర్తనశాల' సినిమా తర్వాత తిరుపతి నేపథ్యంలో ఉన్న ఈ సినిమా కథ వినగానే నాకు నచ్చింది. అంతేకాదు నాకు తిరుపతితో ఎక్కువ ఎటాచ్‌మెంట్ ఉంది. ఈ సినిమా చేయడం వలన అవకాశాలపరంగా నాకు పాజిటివ్ వైబ్రేషన్స్ రావడం ఒక ఎత్తయితే, గీతాఆర్ట్స్‌లో సినిమా చేసే అవకాశం రావడం మరో ఎత్తు. ఈ బ్యానర్‌లో చేయడం నాకు చాలా కంఫర్టబుల్‌గా ఉంది. వాళ్ళు నన్ను చాలా బాగా చూసుకున్నారు. ఈ సినిమాలో నేను దర్శన పాత్రలో మంచి స్కోప్ ఉన్న పాత్రలో నటించాను. నెంబర్ నైబరింగ్ కాన్సెప్ట్‌లో వస్తున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులందరినీ కచ్చితంగా అలరిస్తుందనే నమ్మకం ఉంది. అలాగే ఈ సినిమా కోసం షూటింగ్ మధ్యలో, షూటింగ్ తర్వాత కూడా సినిమా ప్రమోషన్‌లో భాగంగా మూరో శ్యామ్ లాంటి సీనియర్ యాక్టర్‌తో రీల్స్ చేయటం చాలా సంతోషంగా అనిపించింది.

నేను మరాఠి అయినా నాకు తెలుగు సినిమాలు అంటే చాలా ఇష్టం. ఎలుకంటే తెలుగు సినిమాలు మంచి కంటెంట్‌తో పాటు కమర్షియల్ యాంగిల్‌లో (ప్రేక్షకులందరినీ అలరిస్తాయి. ఇలా చేయడం చాలా రిస్క్ అయినా ఫాలెజింగ్‌గా తీసుకుని చాలా చక్కగా తెరకెక్కిస్తారు. అయితే మరాఠీ సినిమాలు ఇంకుకు భిన్నంగా ఉంటాయి. అక్కడ సినిమాలు కమర్షియల్‌గా కాకుండా ఎక్కువ రియలిస్టిక్‌కు బేస్ చేసుకొని సినిమాలు తీస్తారు. ఈ సినిమా తర్వాత తెలుగులో ఒక సినిమా కోసం కథాచర్చలు నడుస్తున్నాయి. అలాగే తమిళంలో ఓ సినిమా, హిందీలో ఓ సినిమా చేస్తున్నాను' అని కశ్మీర అన్నారు.

సంపాదకీయం

గిరిజన గోసు...

'రా'వ్రంలో గిరిజనాభ్యుదయం..', 'బడి ఎరుగని ఆదివాసీ పల్లెలు..', 'అర్ధరాత్రి.. అటవీ ప్రాంతం.. మార్గమధ్యంలో ప్రసవం...' మూడు ప్రధాన తెలుగు పత్రికల్లో ప్రధాన శీర్షికలతో బుధవారం ప్రచురితమైన కథనాలివి. మొదటిది మొన్నటి బడ్జెట్‌లో గిరిజనులు, ఆదివాసీల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను వివరిస్తే... మిగతా రెండూ కనబడుతున్నాయి.

ఈ రకంగా ఎనిమిదిన్నరేండ్ల నుంచి ఇప్పటిదాకా గిరిజనాభివృద్ధికి నిధులు కేటాయింపులు పెరుగుతున్నప్పటికీ వారి బతుకుల మాత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే...' అనే చందంగా ఉండటం విషయకరం. అంటే వారికి కేటాయించిన నిధులను ఖర్చు చేయటం లేదా..? ఒకవేళ ఖర్చు చేసినా ఒక నిర్దిష్ట పద్ధతి లేకుండా వ్యయం చేస్తున్నారా..? లేక ఎలాగూ నోరు లేదు కదా అని ఎన్నో నిధులను ఇతర రంగాలకు మళ్లిస్తున్నారా..? అనేవి ఇక్కడ తేలాల్సిన విషయం.

విద్య వైద్య రంగాలు బాగున్న దేశాలు, రాష్ట్రాలు అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నాయనేది అనుభవం చెబుతున్న నిజం. అవి రెండూ ప్రభుత్వ రంగంలో ఉండి... ప్రజలకు మెరుగ్గా సేవలందించగలిగితే మానవాభివృద్ధి సూచికలు సైతం పైపైకి ఎగబాకుతాయి. కానీ బడ్జెట్‌లలో అంకెలు, సంఖ్యల చుట్టూ తమ రాజకీయాలను తిప్పుతూ పబ్బం గడుపుకునే మన పాలకులు మాత్రం... ఆ రెండు రంగాలను కార్పొరేట్, ప్రయివేటుకు అప్పజెప్పేశారు. ఈ క్రమంలో మైదాన ప్రాంతాల్లో సైతం విద్య, ఆరోగ్యం పేదోడి దరికి చేరటం లేదు. ఇక అటవీ ప్రాంతాల్లోని గిరిపుత్రుల సంగతి అందని ద్రాక్షలే. కొద్ది నెలల క్రితం ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఒక గర్భిణీ.. ఆమె కడుపులో ఉన్న బిడ్డతో సహా మరణించిన హృదయ విదారక ఘటనను చూశాం. తాజాగా నిర్మల్ జిల్లాలోనూ అర్ధరాత్రి... అటవీ ప్రాంతంలో ఓ ఆదివాసీ మహిళ ప్రసవించింది. అంబులెన్సు రావటానికి కూడా దారిలేని దుస్థితిలో ఎడ్లబండే తొలుత ఆమెకు అంబులెన్సయింది. మరోవైపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల దుస్థితి... అక్కడి అవివి బిడ్డలను చదువులకు దూరం చేస్తున్నది. ఇవన్నీ ఆ జిల్లాలో అసలు కేటాయింపులున్నా, అవి ఖర్చు చేయకపోవటం, ఫలితంగా ఆదివాసీలు పడుతున్న గోసను ఏకరువు పెట్టే కథనాలు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75ఏండ్లు దాటినా ఇప్పటికీ అనేక గిరిజన తండాలు, ఆదివాసీ పల్లెల్లో మలేరియా, ప్రైపాయిడ్ జ్వరాల పడి అమాయకులు మృత్యువాత పడుతున్న ఉదంతాలు కోకొల్లలు. ఇక్కడే పాలకుల వైఫల్యాలు మనకు కొట్టొచ్చినట్టు బడులే లేని గ్రామాలు 20 వరకు ఉన్నాయంటే వారి పట్ల మన పాలకుల చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.

నాటి నుంచి ఎస్టీల అభివృద్ధికి మొత్తం రూ.4,539 కోట్లను కేటాయించినట్టు సర్కారు చెబుతున్నది. వారికోసం రూ. 89,838 కోట్లను కేటాయిస్తే... రాబోయే ఆర్థిక సంవత్సరాని (2023-24)కి రూ.14,388 కోట్లను కేటాయించినట్టు విత్త మంత్రి హరీశ్‌రావు శాసనసభలో ప్రకటించారు. ఈ రకంగా ఎనిమిదిన్నరేండ్ల నుంచి ఇప్పటిదాకా గిరిజనాభివృద్ధికి నిధులు కేటాయింపులు పెరుగుతున్నప్పటికీ వారి ఎదుగుదల మాత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే...' అన్న చందంగా ఉండటం విస్మయకరం. అంటే వారికి కేటాయించిన నిధులను ఖర్చు చేయటం లేదా..? ఒకవేళ ఖర్చు చేసినా ఒక నిర్దిష్ట పద్ధతి లేకుండా వ్యయం చేస్తున్నారా..? లేక ఎలాగూ నోరు లేదు కదా అని ఎన్నో నిధులను ఇతర రంగాలకు మళ్లిస్తున్నారా..? అనేవి ఇక్కడ తేలాల్సిన విషయం. అది తేలితేనే అసలు సమస్యకు సిసలైన పరిష్కారం దొరుకుతుంది.

ఇక్కడే మనం ఒక విషయాన్ని కచ్చితంగా ప్రస్తావించుకోవాలి. కేరళలో మారుమూల ప్రాంతానికి చెందిన ఒకే ఒక విద్యార్థి కోసం అక్కడి వామపక్ష ప్రభుత్వం (ప్రత్యేకంగా బస్సు నడుపుతున్నదంటూ పత్రికల్లో వార్తలొచ్చాయి. అంటే విద్యకు, ముఖ్యంగా బాలికా విద్యకు అక్కడి సర్కారు ఇస్తున్న ప్రాముఖ్యతేంటో విదితమవుతున్నది. ఈ నేపథ్యంలో ఇటీవల బడ్జెట్ సందర్భంగా మన ప్రభుత్వానీనత నొక్కి వక్కాణించిన విషయాన్ని గుర్తు చేసుకుందాం. 'మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేక పనులు చేశారు. కానీ ఆయన చేసిన పనులను చెప్పుకోలేకపోయారు. ఇప్పటి ప్రధాని చేసేదానికంటే చెప్పుకోవడం ఎక్కువ' అంటూ ఆయన తనదైన శైలిలో విమర్శనాస్త్రాలను సంధించారు. ఇది నిజమే. కానీ ఇక్కడ మనం కూడా అట్టడుగున ఉన్న దళితులు, గిరిజనుల కోసం ఏం చేస్తున్నాం..? ఎలాంటి పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నాం..? అవి సత్ఫలితాలనిస్తున్నాయా..? లేదా..? అనే ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఈ క్రమంలో ఎస్సీలు, ఎస్టీల అభివృద్ధి కోసం ఏ సహేతుకమైన, శాస్త్రీయమైన ప్రణాళికలను రూపొందించుకోవాలి. వాటిని పక్కాగా అమలు చేయాలి. అందుకోసం నిబద్ధతతో పని చేసే అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. అప్పుడే ప్రధాన పత్రికలో రాసుకున్నట్టుగా... 'గిరిజనాభ్యుదయం..' సార్థమవుతుంది. లేదంటే మన రాతలు రాతలుగానే... నేతల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతాయి.

'రెడ్‌బుక్స్‌డే' ఉత్సవంలో భగత్‌సింగ్‌ను అధ్యయనం చేద్దాం...

షహీద్ భగత్‌సింగ్‌ను తలచుకోగానే ఉరికొయ్యకు తలవంచని ధీరత్వం గుర్తుకొస్తుంది. స్వేచ్ఛా స్వాతంత్ర్య కాంక్ష నినాదంతో పాటుగా జన విముక్తికై గొంతెత్తి పలికిన "ఇంక్విలాబ్ జిందాబాద్" రణధ్వని ప్రతిధ్వనిస్తుంది. త్యాగానికి వెరవని వీరత్వం స్ఫురకొస్తుంది. ఆశయం కోసం అంతిమమై ప్రాణాన్ని తణప్రాయంగా అర్పించిన అమ రత్వ గీతాన్ని వినిపిస్తుంది. ఆయన త్యాగధనుడే కాదు, శాస్త్రీయ ఆలోచనలతో ఈ దేశ ప్రజల విముక్తి కాంక్షను రగిలించిన వాడు. ముఖ్యంగా మత గురించి ఆయన చేసిన విశ్లేషణ ఆయనలో గల అసాధారణమైన మేధస్సు, విప్లవ సాధన పట్ల నిబద్ధత, చారిత్రక భౌతికవాద పద్ధతిలో ఆలోచించే సామర్థ్యం మనకు కనిపిస్తాయి.

ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డేగా విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ప్రపంచంలో ప్రతి సందర్భానికీ రోజులున్నాయి. ఆ రోజుల వెనకాల కొన్ని కథలూ, అర్థాలూ, ఆశలూ, ప్రేరణలూ, మేల్కొలుపులూ ఉంటాయి. అలాగే పుస్తక దినోత్సవాలూ ఉన్నాయి. ఇప్పటికి 'ఎరపుస్తక దినోత్సవం' ఎరువంటే విప్లవ బిస్సాం. మార్పునకు సంకేతం. వుస్తకాలలో ఎరువు వుస్తకాలు వేరుగానే ఉంటాయి. ప్రపంచంలో గొప్ప సృజనాత్మకమైన విషయం ఏదైనా ఉన్నదంటే అది పుస్తకమే అంటారు మేధావులు. మరి ఎర్ర పుస్తకమంటే, నిత్యం శ్రమ చేస్తూ ప్రపంచ ప్రగతికి దోహదపడుతున్న అశేష ప్రజాసీకపు ఆలోచనల అనుభవాల ఆశయ గుచ్ఛం. మానవులందరూ ఎదుర్కొంటున్న సమస్యలకు అనలు కారణాలేమిటో తెలిపి, వాటిని పరిష్కరించే మార్గాన్ని సత్యనిష్ఠతో దాగా విశదపరిచే భావాల ఆచరణ సంపుటి. అందుకే ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డేగా నిర్వహించుకోవటం సామూహిక వేడుకగా మారింది. అంటే మనం తప్పక చదవాల్సిన, మన మనుగడ గురించిన గ్రంథాలను ఈ సందర్భంగా ప్రచారంలోకి తెస్తున్నారు. మహోన్నత ఆశయంతో ఈ పవన దినోత్సవాన్ని ఆరంభించారు. రెడ్‌బుక్‌డే కోరుకునేది ఏమంటే... భవ జాల రంగంలో మానవత్వంపై జరిగే అనాగరిక దాడులను, విధ్వంసాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన చైతన్యాన్ని అందించడం ఈ ముఖ్యమైన లక్ష్యం. అందుకు ఈ ఫిబ్రవరి 21నే ఎందుకు? అంటే, ఇదే రోజున 1848లో ప్రపంచ మహోన్నత మేధా సంపన్నులు, విప్లవ యోధులు కారల్ మార్క్సు, ఫెడరిక్ ఎంగెల్స్‌లు కలిసి పీడిత జన విముక్తి సిద్ధాంత పోరాట ప్రణాళిక అయిన 'కమ్యూనిస్టు మ్యానిఫెస్టో'ను లండన్‌లో వుస్తక రూపంలో ప్రపథమంగా ప్రచురించి మానవాళికి అందించారు. ఆనాటి కమ్యూనిస్టు లీగ్ తరువున ఈ ప్రణాళికను వారు తీసుకొచ్చారు. ప్రపంచంలోని కార్మికులు, కర్షకులు చేసిన పోరాటంలో ప్రణాళికాంశాలు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. ప్రపంచాన్ని వ్యాఖ్యానించటం కాదు, దాన్ని మార్చాలి అని చెప్పిన మొదటి వుస్తకం అది. ఈ ఒక్క వుస్తకం అశేష శ్రామికజనులకు, వారి విముక్తికి మహా ఆయుధాన్ని అందించింది. అదొక పిడుగుపు ధ్వనించింది. ఆ వుస్తకంలోని వాక్యాలు మంటలై అంటుకున్నాయి. అందులో వివరించిన భావాలు సమాజ భవిష్యత్తును వెలుదించాయి. కానీ అది కేవలం 23పేజీల వుస్తకం మాత్రమే.

'కమ్యూనిస్టు ప్రణాళిక పెట్టుబడిదారీ వ్యవస్థ విధానం పాట్ల విస్తి చూపించింది. అందులోని దోపిడీ, హింస, అసంబద్ధత, అసమవ్యతలను, అమానవీయతను తేటతెల్లం చేసింది. విప్లవాత్మకమైన ఆచరణను, ఒక కొత్త ఆశను అశేష జనావళికి అందించింది. ఫిబ్రవరి 21నే జరుపుకోవటానికి మరో రెండు కారణాలున్నాయి. కమ్యూనిస్టు మ్యానిఫెస్టోను గౌరవించు కోవటంతో పాటు ఆ రోజు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కూడా ఒక సందర్భం. ప్రపంచ ప్రజలు తమ తమభాషలో చదువుకోవటానికి, విజ్ఞాన పొందటానికి, వరుసగా సంబంధాలు కొనసాగించటానికి తమ మాతృభాషను ఉపయోగించుకునే హక్కు ఉన్నదని తెలిపే రోజు. ఇక మూడవ కారణం భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, లెఫ్ట్‌వర్డ్ వుస్తక రచయిత గోవింద్ పన్సారేను హత్య గావించిన రోజు ఫిబ్రవరి 20. ఆయన స్మృతిని చిహ్నంగా, మతతత్వానికి వ్యతిరేకంగా, మితవాద శక్తుల దాడులకు వ్యతిరేకంగా ఆ మరుసటి రోజును ఎర్ర వుస్తక పఠనం చేస్తున్నాం. పన్సారేను హత్య చేసినట్లుగానే ప్రజా ఉద్యమ నాయకులను, ప్రగతి శీలురను హతమారుస్తున్నారు.



కె ఆనందాచారి

టునీషియాలో చోక్రీ బెలాయిద్‌ను, దక్షిణాఫ్రికాలో క్రిస్ హనీని, బ్రెజిల్‌లో మరియ్ ఫ్రాంకోను, జోర్డాన్‌లో నాహెద్ హటరీను, భారత్‌లో గౌరీలంకేష్, కల్బుర్గీలను ఇలా ఎంతోమంది ఉద్యమ కారులను మతోన్మాదులు పొట్టన పెట్టుకున్నారు. వారంతా ప్రపంచ ప్రగతి కోసం తమ ప్రాణాలను అర్పించారు. అందుకనే అంతర్జాతీయ లెఫ్ట్ ప్రచురణ సంస్థల సంఘం (ఇంటర్నేషనల్ యూనియన్ లెఫ్ట్ పబ్లిషర్స్) ఐయూఎల్‌పి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ఈ దినోత్సవాలు నిరహ్వహించాలని పిలుపునిచ్చింది.

మనదేశంలో గత కొన్ని దశాబ్దాలుగా మితవాద, మతవాద శక్తులు లెఫ్ట్ ప్రచురణ సంస్థలను, రచయితలను, ప్రచురణకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పూనుకొంటున్నది. దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ రోజురోజుకూ హరింపబోతున్నది. జర్నలిస్టుల మీద, రచయితల, కవుల మీద, కళాకారుల మీద, సినిమాల మీద, కళారూపాల మీద, నటుల మీద, పాటల మీద దాడులు జరుగుతున్నవి. దేశానికి అన్నం పెట్టే రైతన్నల మీద మేధావుల మీద మతతత్వ శక్తులు దాడులకు పూనుకొంటున్నారు. అసలు రాజ్యమే మతోన్మాద దానికి ఆనరాగా నిలుస్తున్నది. శాస్త్రీయ ఆలోచనకు, హేతువాద ఆచరణకు విరుద్ధంగా మూఢవిశ్వాసాను, ఆచారాలను రాజ్యమే ప్రోత్సహిస్తున్నది. కరోనా విలయ తాండవం చేస్తున్నపుడు దీపాలు వెలిగించమని, గంటలు కొట్టమని పిలుపునిచ్చింది. గోవు మూత్రం తాగమని చెప్పింది. బురదలో బొర్లమని సెలవిచ్చింది. ఇప్పుడు గోవును కౌగిలించుకొమ్మని ఆదేశించింది. పీటర్సన్‌లకి వ్యతిరేకంగా శాస్త్రీయ ఆలోచనను ప్రచారం చేయాల్సిన అవసరం మరింత పెరిగింది. ఇప్పటికి మౌన్ని పీడి గొంతులు విప్పాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే రెడ్ బుక్ డేను పురస్కరించుకుని సైద్ధాంతిక విషయాలపై అధ్యయనం చేయాలి. దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలర్పించినవారి పేరిణనూ స్మారిస్తీ పాందాలి.



ఈ ఫిబ్రవరి 21న రెడ్‌బుక్‌డేను భగత్‌సింగ్ ఆలోచనను అవి జీవితాన్ని అధ్యయనం చేయాలని నిర్ణయం జరిగింది. నేడు మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్న సందర్భంలో పౌరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు అంబంధాలు కలిపిస్తూ హక్కులను కాలరాస్తున్న పరిస్థితిలో భగత్‌సింగ్ ఆలోచన అధ్యయనం మనకు దిశా నిర్దేశం చేస్తుంది. "భారత స్వాతంత్ర్య సమరయోధుల్లోను, విప్లవకారులు, సోషలిస్టులలోను అగ్రగణ్యుడి చెందిన వారిలో భగత్‌సింగ్ ఒకరు. అంతేకాదు, మన దేశంలో మొట్టమొదటి మార్క్సిస్టు సిద్ధాంత ఆలోచనపరులలో కూడా భగత్‌సింగ్ ఒకరు. అయితే ఆయన మార్క్సిస్టు దృక్పథాని కలిగి ఉన్నారన్న విషయం చాలామందికి తెలియదు. ఆ కారణంగానే భగత్‌సింగ్ మొదలగు ఆయన సహచరులకు మన దేశంలో గల బ్రహ్మణ్యవాదుల పేరు ప్రతిష్ఠలను రకరకాల అభివృద్ధి నిరోధకులు, మూఢవిశ్వాసపరులు, మతోన్మాదులూ తమ రాజకీయ ప్రయోజనాల కోసం అక్రమంగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది" అని సెప్టెంబర్ 28, 1931 నాటి తన ప్రసిద్ధ చరిత్రకారులు ప్రొఫెసర్ బిపన్ చంద్ర మాటలు అక్షర సత్యం. భగత్‌సింగ్ విషయంలోనే కాదు, నేడు సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ విషయంలోనూ అదే జరుగుతోంది. ఏ రకమైన స్వాతంత్ర్యమూ వారసత్వమూ లేని మతోన్మాద శక్తులు కొందరు యోధులను తమకను కూలంగా, తమ వారిగా ముద్ర వేయించుకోవటానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. కానీ వాస్తవిక చరిత్ర దానిని తిరస్కరిస్తుంది. అబద్ధ లతో, అసత్యాలతో చరిత్రను నిర్మించలేరు.

స్వాతంత్ర్యమ యోధుల విప్లవకర వాస్తవిక చరిత్రను, వారి ఆలోచనలను మననం చేయాల్సిన అవసరం నేడున్నది.

షహీద్ భగత్‌సింగ్‌ను తలచుకోగానే ఉరికొయ్యకు తలవంచని ధీరత్వం గుర్తుకొస్తుంది. స్వేచ్ఛా స్వాతంత్ర్య కాంక్ష నినాదంతో పాటుగా జన విముక్తికై గొంతెత్తి పలికిన "ఇంక్విలాబ్ జిందాబాద్" రణధ్వని ప్రతిధ్వనిస్తుంది. త్యాగానికి వెరవని వీరత్వం స్ఫురకొస్తుంది. ఆశయం కోసం అంతిమమై ప్రాణాన్ని తణప్రాయంగా అర్పించిన అమ రత్వ గీతాన్ని వినిపిస్తుంది. ఆయన త్యాగధనుడే కాదు, శాస్త్రీయ ఆలోచనలతో ఈ దేశ ప్రజల విముక్తి కాంక్షను రగిలించిన వాడు. ముఖ్యంగా మత గురించి ఆయన చేసిన విశ్లేషణ ఆయనలో గల అసాధారణమైన మేధస్సు, విప్లవ సాధన పట్ల నిబద్ధత, చారిత్రక భౌతికవాద పద్ధతిలో ఆలోచించే సామర్థ్యం మనకు కనిపిస్తాయి. ప్రజలను మోసగించి తమ వర్గ ఆధిక్యతను, అధికారాన్ని న్యాయబద్ధం చేయడానికి మాత్రమే పాలక వర్గాలు, దోపిడీదారులూ మతాన్ని సృష్టించలేదని ఆయన అంటారు. ప్రజలు మన్సుతిన్న పాములా పడివుండేట్లు జీవించుటకూ అలా తమ వర్గాలను నిజ జీవితంలో సమర్థుల చేతుల్లో పావులా పడివుండే వారిగా తయారు చేయడానికి కూడా వారు మతాన్ని విరివిగా ఉపయోగించుకుంటారని, దానికంటే మిన్నగా మతం మానవుల అశ్లేక వర్గానే సృష్టించుబడిందని, తన చుట్టూ వున్న సమాజ చాతవరణాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని తన జీవితాన్ని తన అధీనంలో ఉంచుకోవడంలో విఫలమైనవుడు దేవుడు మానవునికి ఒక ఉపయోగకరమైన సాధనం కాగలదు' అని ఆయన చేసిన విశ్లేషణ మార్క్స్ చేసిన రచనల అవగాహననే ప్రతిబింబిస్తుంది. ఒక చారిత్రక పరిణామంలో ఏర్పడిన మతం తాలూకు విషయాల పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని భగత్‌సింగ్ ఎలా కనబరిచారో కూడా మనకర్థమవుతుంది.

భగత్‌సింగ్ గొప్ప అధ్యయనశీలి. ఆయన ఉగ్రవాద చర్యల నుండి మార్క్సిజం వైపునకు మరలడం ప్రారంభమైన తర్వాత విపరీతంగా వుస్తకాలు చదివాడు. రష్యన్ విప్లవం పైన, సోవియట్ యూనియన్ పైన తనకు లభ్యమైన గ్రంథాలన్నింటిని అధ్యయనం చేశాడు. వుస్తకాలు దొరకడం కష్టమైన సందర్భంలోనూ సంపాదించి చదివాడు. వుస్తకాలు చదవడం విప్లవాత్మక చర్యగా భావించాడు. తన సహచరుల చేత చదివించడమూ చేశాడు. "సిద్ధాంత అధ్యయనం ద్వారా విప్లవ కత్తి మరింతగా పదునెక్కుతుంది" అని ఉద్ఘాటించాడు. భగత్‌సింగ్ సొందర్యారాధకుడు. సంగీత మన్ను, కళలన్ను మంచి అభిరుచి. మంచి హాస్యప్రియుడు, గొప్ప స్నేహశీలి. అంతేకాదు ఆయన రాసిన వ్యాసాలు, కరపత్రాలు, 'నవ జవాన్ భారత్ సభ' ప్రణాళిక' మొదలైనవన్నీ ఆతని భాషా నైపుణ్యాన్ని తెలియజేస్తాయి. ఆ విప్లవ వీరుని జీవన గమనాన్ని చూసి, అతనితో నడిచిన శివవర్మ రచించిన ఈ వుస్తకం భగత్‌సింగ్ జీవితాన్ని అనతి ఆలోచనను ఎంతో అద్భతంగా ఆవిష్కరిస్తుంది. శివవర్మ తదనంతరం కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)లో పనిచేశారు. ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డే సందర్భంగా విప్లవ వీరుని చదవడం మహోత్తేజాన్ని అందిస్తుంది. మతతత్వ ఫాసిస్టు శక్తుల ఆలోచనల ప్రబలుతున్న సందర్భంలో స్వాతంత్ర్య సమరయోధుల, విప్లవకారులు కోరుకున్న సమాజ నిర్మాణం జరగకపోగా తిరోగమనం పాలవుతున్న తీరు అవగతమవుతుంది. కర్తవ్యమూ బోధపడుతుంది. వారి జీవితాలు మన ఆచరణకు స్ఫూర్తినిస్తాయి.

రెడ్‌బుక్స్ డే లక్ష్యాల్లో ముఖ్యమైనటువంటి మానవీయతను నిలబెట్టుకోవడం, అందుకు నేడు ఎదురవుతున్న సవాళ్ల పట్ల అవగాహనను పెంచుకుని సైద్ధాంతిక అధ్యయన చేయాల్సిన అవసరం ఉంది. భగత్‌సింగ్ జీవిత, ఆలోచనలు మనకది అందిస్తాయి. ఫిబ్రవరి 21 నుంచి భగత్‌సింగ్ వర్ధంతి మార్చ్ 23 వరకు అధ్యయన మాసోత్సవంగా ఈ రెడ్‌బుక్ డేను జరుపుకోవటం వల్ల భావితరాలకు విప్లవ వైతన్యాన్ని అందించగలుగుతాం! ప్రేరణాత్మక జీవితం భగత్‌సింగ్‌ది. మన ఆచరణకు ఆలోచనకు వదును పెంచుతుంది. ఇదొక ఆధ్యయనోత్సవం కుట్రలపై కుటిల తాన్నాలపై, అసత్యాలపై చేసే అక్షర యుద్ధం. ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డే వర్ధిల్లాలి! మంచి వైపు నిలబడేందుకు రెడ్‌బుక్స్ డే' వర్ధిల్లాలి!

సెల్: 9948787660



వార్తలందు ధరణి వర్ధిల్లు

కె శాంతారావు
9959745723

శిష్యుడు: చూశారా చూశారా గురువుగారూ.. 'నవిప్రోదురు గాక నాకేటి సిగ్గు' అన్న చందాన ఇప్పుడిక కేంద్రం సరసాని బీబీసీ వార్తా సంస్థపైనే ఇన్‌కంటాక్స్ దాడులు చేయిస్తుంది. పైగా అవి దాడులు కాదు ఉత్తి సర్వేలే అని అబద్దాలు ఆడుతుంది. ఎంతనాటకం?

గురువు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇరకాటంలో పడి గందరగోళానికి లోనవుతున్నపుడు నీ మాటలే చెప్తున్నాయి శిష్యా. ప్రజాస్వామ్యంలో కక్షసాధింపు చర్యలు సమర్థనీయం కాదు. ఎంతటి నేతలైనా ప్రజల మేలుకోరి తమ తప్పులను, లోపాలను సరిదిద్దుకోవాల్సిందే.

శిష్యుడు: ఈ ఐటీ దాడులను మీరు కక్షసాధింపు చర్యలు అని ఎలా చెప్పగలుగుతున్నారు?

గురువు: ఇందులో రహస్యం ఏముంది. 2002 గుజరాత్‌లో జరిగిన నరమేధంపై సుప్రీంకోర్టు ప్రధాని మోడీకి క్లీన్‌చిట్ ఇచ్చాక, ఇప్పుడు ఇలా అభాండాలు.. ఆది ఒక విదేశీ వార్తా సంస్థ. ఆనాటి వార్తా కథనాలను మరల తెరమీదకు తీసుకురావడం ఏమిటి?' అని బీజేపీ మండిపోతున్నది.

శిష్యుడు: పుడు మీద కారం చల్లినట్లు ఉంటుంది కదండీ.

గురువు: వేరే చెప్పాలా. 'ఇండియా', ది మోదీ క్వశ్చన్ పేరిట రెండు భాగాలుగా బీబీసి డాక్యుమెంటరీలు తాజాగా విడుదల చేసింది. ఆ నరమేధంలో కల్పితంగా మోదీ పాత్ర ఉందని బీబీసి తేల్చేసింది. మోదీ గూడుపుఠాణి, గూడుకట్టిన మత విద్వేషాన్ని నిర్ధంరంగా ఎండగట్టింది. ఇది తట్టుకోలేనే ఇప్పుడీ దాడులు. ఇంతకు ముందు ఈ బీబీసి డాక్యుమెంటరీలను ట్విటర్ వంటి వేదికల ద్వారా ప్రచారం కావడాన్ని నిషేధించింది బీజేపీ.

ఆయితే ఈ సాంకేతిక యుగంలో ఇలాంటి పప్పులేవీ ఉడకవని తర్వరలోనే తెలుసుకుంది. ఆ డాక్యుమెంటరీలు చూడవద్దని నిషేధించలేదు, హెచ్చరికలు చెప్తారిక్కడ కొద్దీ. వాటిని సామూహికంగా చూడటం తమ హక్కుగా భావించింది ప్రజాసీకం. ముఖ్యంగా విద్యార్థిలోకం, ఢిల్లీ జవహర్‌లాల్ యూనివర్సిటీ, బెంగాల్ జాదవ్‌పూర్ యూనివర్సిటీ తదితర విశ్వవిద్యాలయాల్లో సామూహికంగా తిలకించి మోదీకి ప్రతిసవాలు విసిరింది.

శిష్యుడు: ఆ.. ఆ.. ఇంత తతంగం జరిగిందా గురువుగారూ...

గురువు: లేకపోతే ఏమిటి శిష్యా. గతంలోనే గుజరాత్ నరమేధంపై ఎన్నో నివేదికలు వచ్చాయి. నిజ నిర్ధరణలు జరిగాయి. (ప్రగతిశీల మేధావి వర్గానికి ఇదంతా తెలిసిందే. అయితే ఇప్పుడు నాటి గుజరాత్ ముఖ్యమంత్రి, నేటి ప్రధాని అయిన మోదీని నిట్టనిలువునా బోనులో నిలబెట్టి దోషిగా చూపడమే బీజేపీకి మింగుడు పడటం లేదు. మరో ప్రక్క మోదీ ఆకాశానికి ఎత్తిన గోదీ మీడియా ప్రచారం అంతా పటాపంచలైంది.

శిష్యుడు: అదా సంగతి.

గురువు: శిష్యా! మనం ఎప్పుడూ మీడియానను రెండు విధాలుగా చూడాలి ఉంటుంది. ఒకటి పాలకవర్గాలకు భజన చేసే మీడియా. రెండు, ప్రజల పక్షాన నిలబడి పాలకవర్గాన్ని ప్రశ్నించే మీడియా. అందుకే సర్వేసేరుతో జరుగుతున్న ఈ రాడులు భారత ఎడిటర్స్ గిల్డ్ తీవ్రంగా ఖండించింది. అధికారపార్టీ అక్రమ చర్యలను విమర్శించే మీడియాను ప్రభుత్వం వేధిస్తుందని చెప్పడానికి ఇదే నిదర్శనమని పేర్కొంది. భారత్ ప్రెస్ క్లబ్ అయితే మీడియాను బెదిరించడానికి అధికార దుర్వినియోగం చేయవద్దని హెచ్చరించింది. అలాగే జర్నలిస్ట్ ప్రొటక్ట్ కమిటి, పిపొల్స్ వితౌట్ ఫొర్, ఆమ్నెస్టి ఇంటర్నేషనల్ వంటి అంతర్జాతీయ సంస్థలు సైతం ఈ రాడుల్ని తప్పుపడుతున్నాయి.

శిష్యుడు: కోతిపుండు బ్రహ్మ రాక్షసి అయిందన్న మాట.

గురువు: అన్నమాట కాదు. ఉన్నమాటే. అంతలేసి ఆదాని ఆర్థిక మహకుంభకోణాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీచే దర్యాప్తు చేయించాలని ప్రక్ష ప్రక్ష మేం డిమాండ్ చేస్తుంటే, పార్లమెంటు లెబులల బీజేపీ ప్రభుత్వం మరోప్రక్క ఇలా బీబీసిపై దాడులు చేయిస్తున్నదని ప్రతిపక్షాలు విమర్శించాయి. విపక్షాలపైనా, మీడియాపైనా ఇలా కక్షపూరిత దాడులు జరిగితే ప్రజాస్వామ్యం ఎలా మనలుగుతుందని ఆందోళన వెలిబుచ్చాయి, ప్రశ్నించాయి.

శిష్యుడు: ఆలాగా గురువుగారు. చెప్పండి.. చెప్పండి..

గురువు: ప్రజా తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్నట్లు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రధాని అదే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా వ్యవహరించడాన్ని ఇప్పుడు యావత్ ప్రపంచం సున్నగా తిలకిస్తున్నది. మోదీ కతంకిత చరిత్రలో ఈ బీబీసిపై దాడి మరో నిరంకుశ పర్వం అయింది.

శిష్యుడు: ఎలా.. ఎలా.. ఎలా...

గురువు: బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ అనే బీబీసి వార్తా సంస్థ ఈ నాటిది కాదు. దాదాపు వందేండ్ల చరిత్ర దానికి ఉన్నది. విశ్వవ్యాప్తంగా విశ్వసనీయత ఉన్న వార్తా సంస్థ. ప్రపంచ మంతటా ఏభైకోట్లకు పైగా పాఠకులు, శ్రోతలు, వీక్షకులు బీబీసికి ఉన్నారు. ఏడేళ్లలో లేనంతగా మన దేశంలోనే ఆరున్నర కోట్లమంది ఉన్నారు. ఈ సంఖ్య ఇంకా పెరుగుతూ ఉన్నది. బీబీసిలో ప్రచారమైంది నిజమైన నిఖార్సైన వార్త అనే అభిప్రాయం ఎల్లెడలా ఉన్నది. అందుకే సత్య నిష్ఠ గలిపుట్లు ఏనాటి నుండో ఒక లోకోక్తిగా ఉటంకిస్తున్నారు.

శిష్యుడు: ఏమని?

గురువు: 'వార్త లందు ధరణి వర్ధిల్లు' అని.

గోవింద్ పన్సారే స్ఫూర్తి... టోల్‌గేట్ ఉద్యమాలు

ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ కంపెని ఐ.ఆర్.బి. (ఐడియల్ రోడ్ బిల్డర్స్) మహారాష్ట్ర లోని కొల్హాపూర్‌లో రోడ్లను నిర్మించింది. ఈ కంపెనీ అధికారికంగా వసూలు చేయవలసిన దాని కంటె రెట్టింపు రుసుం ఎంతో కాలం తరబడి వసూలు చేసింది. దీనికి వ్యతిరేకంగా కీర్తిశేషులు గోవింద్ పందరీనాథ్ పన్సారే ఉద్యమాలు నడిపారు. ఎన్.డి.పాటిల్ వంటి ప్రముఖ నాయకులతో కలిసి టోల్ గేట్

క్యారెట్ మెంతి కూర

కావల్సిన పదార్థాలు: నాలుగు పలకలుగా కోసిన క్యారెట్ ముక్కలు – రెండు కప్పులు, మెంతి ఆకులు – రెండు కప్పులు, నూనె – రెండు టీస్పూన్లు, జీలకర్ర – అర టీస్పూను, ఉల్లిగడ్డ ముక్కలు – ముప్పావు కప్పు, పచ్చిమిర్చి – ముక్కలు – టీస్పూను, వెల్లుల్లి తురుము – టీస్పూను, పసుపు – పావు టీస్పూను, ధనియాల పొడి – రెండు టీస్పూన్లు, ఉప్పు – తగినంత.

తయారు చేసే విధానం: కడాయిలో నూనె పోసి వేడి చేసి, జీలకర్ర వేయాలి. అది చిటపటలాడాక ఉల్లిగడ్డ ముక్కలు, ఆ తర్వాత పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్లి తురుము వేసి కాసేపు వేయించాలి. ఇప్పుడు తురుమిన మెంతాకులు, పసుపు, ధనియాల పొడి వేసి బాగా కలిపి కాసేపు ఉడికించాలి. తర్వాత క్యారెట్ ముక్కలు, ఉప్పు, కప్పు నీళ్ల పోసి మూత పెట్టి క్యారెట్ ముక్కలు మెత్తగా అయ్యేంత వరకు ఉడికించాలి. ఈ కూర అన్నం, చపాతీల్లోకి చాలా బాగుంటుంది.

విటమిన్లు మెండుగా

ప్రస్తుత పరిస్థితుల్లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారం తీసుకోవడం చాలా అవసరం. విటమిన్ ఎ, బి, సి, డి మెండుగా ఉండే ఈ వంటకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

విటమిన్ -ఎ

ఎముకలు, దంతాలు, జుట్టు, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. రేచీకటిని దరిచేరనీయదు. చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది. ఈ విటమిన్ క్యారెట్, మోరంగక్ష, పాలకూర, ఎర్ర మిర్చిల్లో ఉంటుంది.



మినపప్పు కూర

కావల్సిన పదార్థాలు: పొట్టు మినపప్పు – కప్పు, పెరుగు – అరకప్పు, నూనె – రెండు టీస్పూన్లు, జీలకర్ర – అర టీస్పూను, ఇంగువ – పావు టీస్పూను, కరివేపాకు – రెబ్బ, పచ్చిమిర్చి – పేస్టు – టీస్పూను, అల్లం పేస్టు – అర టీస్పూను, ఉప్పు సరిపడా, కొత్తిమీర తురుము – రెండు టేబుల్ స్పూన్లు.

తయారు చేసే విధానం: పొట్టు మినపప్పును శుభ్రంగా కడగాలి. ప్రెషర్‌కుక్కర్‌లో ఒకటిన్నర కప్పుల నీళ్లపోసి మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. గిన్నెలో ఉడికించిన మినపప్పు వేసి దాంట్లో పెరుగు, ఒకటిన్నర కప్పుల నీరు పోసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి జీలకర్ర, ఇంగువ, కరివేపాకు వేసి వేయించాలి. తర్వాత పచ్చిమిర్చి, వెల్లుల్లి తురుము చేర్చి కాసేపు వేయించి తర్వాత మినపప్పు మిశ్రమాన్ని జతచేసి బాగా కలుపుతూ కాసేపు ఉడికించి దించేయాలి. చివరగా కొత్తిమీర తురుము వేయాలి. రోటీలలో తింటే ఇది చాలా బాగుంటుంది.

అరెంజ్ పోహా

కావల్సిన పదార్థాలు: అటుకులు – కప్పు, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ ముక్కలు – రెండు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి – రెండు, ఆవాలు – అరటీస్పూను, కరివేపాకు – రెబ్బ, పసుపు – పావు టీస్పూను, కారం – టీస్పూను, నూనె – టేబుల్‌స్పూను, తాజా ఆరెంజ్ జ్యూస్ – ముప్పావు కప్పు, ఉప్పు – తగినంత, నానబెట్టిన ఎండుద్రాక్ష – రెండు టేబుల్ స్పూన్లు.

తయారు చేసే విధానం: అటుకులను రెండుసార్లు కడిగి నీళ్ల పోయేలా జారీలో వేయాలి. వీటిని కమలారసంలో కాసేపు నానబెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడి చేసి ఆవాలు, కరివేపాకు, ఉల్లిగడ్డ ముక్కలు వేసి తక్కువ మంట మీద వేయించాలి. దీంట్లో అటుకులు వేసి మరికాసేపు వేయించి మూతపెట్టి మగ్గించాలి. దింపిన తర్వాత ఐదు నిమిషాలాపాటు అలాగే ఉంచిన తర్వాత మూత తీయాలి. చివరగా నానబెట్టిన ఎండ్రుద్రాక్షతో అలంకరించాలి.

విటమిన్ – సి

ఈ విటమిన్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. నిమ్మజాతి పండ్లు, బొప్పాయి, స్ట్రాబెర్రీలు, బ్రకోలి, ఆకుకూరలు నుంచి లభిస్తుంది.

పుట్టగొడుగుల కూర

కావల్సిన పదార్థాలు: పుట్టగొడుగులు – పది, నూనె – మూడు టీస్పూన్లు, చిన్న దాల్చిన చెక్క – ఒకటి, జీలకర్ర – అర టీస్పూను, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ – ఒకటి, అల్లం – వెల్లుల్లి పేస్టు – టేబుల్ స్పూన్, చిన్నగా కోసిన టొమాటోలు – రెండు, పసుపు – అర టీస్పూను, గరం మసాలా పొడి – అర టీస్పూను, ఉప్పు – తగినంత, నీళ్ల – సరిపడా, జీడిపప్పు పేస్టు – పావు కప్పు, కొత్తిమీర తురుము – రెండు టేబుల్‌స్పూన్లు, కసూరిమేథి – అరటీస్పూను.

మసాలా పొడికి: ధనియాలు – టీస్పూను, జీలకర్ర – అర టీస్పూను, మిరియాల పొడి – పావు టీస్పూను, ఎండుమిర్చి – నాలుగు.

తయారు చేసే విధానం: ధనియాలు, జీలకర్ర, మిరియాలు, ఎండుమిర్చిని నూనె లేకుండా వేయించి పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి జీలకర్ర, దాల్చినచెక్క వేయాలి. దీంట్లో ఉల్లిగడ్డ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు వేసి తర్వాత టమాటా ముక్కలు వేసి నూనె పైకి తేలేంత వరకు ఉడికించాలి. దీంట్లో పసుపు, గరం మసాలా పొడి, ముందుగా తయారుచేసి పెట్టుకున్న మసాలా పొడి, ఉప్పు వేసి ఉడికించాలి. ఇప్పుడు పుట్టగొడుగు ముక్కలు వేసి వేయించి పైన మూతపెట్టాలి. తర్వాత కప్పు నీళ్ల పోసి, జీడిపప్పు పేస్టు వేసి బాగా కలుపుతూ ఉడికించాలి. మూతతీసి పుట్టగొడుగు ముక్కలు మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. చివరిగా కొత్తిమీర తురుము, కసూరిమేథి వేసి బాగా కలిపితే బాగుంటుంది.

విటమిన్ – బి

నరాలు సక్రమంగా పని చేయడానికి, ఎర్రరక్త కణాలు ఏర్పడటానికి, రక్తహీనతను నివారించడానికి, మెదడు చురుగ్గా పని చేయడానికి, జీవక్రియ సక్రమంగా జరగడానికి విటమిన్ - బి6, బి-12, బి-9 ఉపకరిస్తాయి. మాంసం, కిచెన్, చేప, సముద్ర ఉత్పత్తులు, గుడ్లు, పాల నుంచి ఇవి లభిస్తాయి.

ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచే ఈ విటమిన్ సాల్మన్ చేపలు, క్యాట్‌ఫిష్, అల్బిన్‌పప్పులు, పాలు, గుడ్లు, పుట్టగొడుగులు, సూర్యరశ్మి నుంచి లభిస్తుంది. **విటమిన్ – డి**

పెరుగుతో అరటిపండు

ప్రస్తుత రోజుల్లో మన జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. రాత్రిపూట అలస్యంగా ఆహారం తీసుకోవడం, ఆయిల్ ఫుడ్ ఎక్కువగా తినడం, ఇతర చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆటువంటి పరిస్థితిలో కడుపు సమస్య కారణంగా మరిన్ని ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆహారం సరిగా జీర్ణం కావవ్వడం మలబద్ధకం ఏర్పడుతుంది. ఆటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో మార్పులు చేసుకోవటం మంచిదంటున్నారు ఆహార నిపుణులు. ఏ ఏమైనా వేసవి కాలం ప్రారంభం కానుంది. కాబట్టి పెరుగు, అరటిపండును సరిగ్గా ఉపయోగిస్తే మంచి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చంటున్నారు. ఈ రెండు మార్కెట్లో చాలా చౌకగా లభిస్తాయి కూడా. మీ శరీరానికి ఎంతో ఆరోగ్యకరమైనవి. మలబద్ధకం సమస్యను నివారించగలుగుతాయంటున్నారు.

మలబద్ధకం నుండి ఉపశమనం: మలబద్ధకంతో బాధపడేవారు అల్పాహారంలో అరటిపండు, పెరుగు తీసుకోవాలి. ఈ రెండు ఆహారాలు మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. మలబద్ధకం సమస్యను అధిగమించేందుకు కూడా ఇది మేలు చేస్తుంది. అరటిపండు, పెరుగు కలిపి తింటే ఎన్నో లాభాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. అరటిపండులో పాటు పెరుగు తింటే కొవ్వు కరుగుతుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. అలాగే దీనిని తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

అదనంగా ఇందులో విటమిన్లు, కాల్షియం, ఫినిజాలు కూడా ఉన్నాయి. అరటిలో బరన్, విటమిన్లు, ఫైబర్ ఉన్నాయి. ఇది మీ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మీరు ఆల్పాహారం సమయంలో వీటి రెండు ఆహారాలను తీసుకోవచ్చు, ఇలా చేయడం వల్ల రోజంతా శక్తి లభిస్తుంది.

పెరుగుతో కలిపి తింటే: అరటిపండ్లు తినడం వల్ల ఇంకా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఫైబర్, పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. దీని కారణంగా కాల్షియం శోషణ జరుగుతుంది. ఆల్పాహారంలో అరటిపండు, పెరుగు చేర్చడం వల్ల మీ ఎముకలు దృఢంగా ఉంటాయి. అరటిపండుతో పాటు పెరుగు తింటే కొవ్వు కరుగుతుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. అలాగే దీనిని తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

మరకలు పోవాలంటే..?

ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారతో మరెన్నో ప్రయోజనాలూ ఉన్నాయంట. అవేంటంటే మచ్చాం...

- ఫ్లవర్‌వాజుల్లో నీళ్ల మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి.
- బేక్ చేసిన బిస్కుట్లు, వఫ్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నముంటలో పంచదారని వేసి పెట్టండి. పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి.
- దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పంచదారని కలిపి ఆ నీళ్లని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి సబ్బుతో ఉతికేస్తే మరక మాయమవుతుంది.
- చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత సబ్బుతో కడిగేసుకుంటే సరి. సులువుగా వదులుతుంది.

సహజ మెరుపు కోసం



సరిగ్గా ఏడైనా వేడుక ఉంటుందా వచ్చేస్తుందండీ పింపుల్. అందంగా కనిపించాలనుకున్నప్పుడే అలసట వేధిస్తుంటుంది. ప్రత్యేక రోజుల్లో మీవీ ఇదే వరుసితా? మెరిపించే చిట్కాలివిగో..

- వేప పొడిలో తగినన్ని గులాబీ రేకుని కలిపి ముఖానికి పట్టించేయండి. ఆరాక తడిచేసుకుంటూ వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే సరి. మొటిమల పరిమాణాన్ని తగ్గించడమే కాదు చర్మానికో లోత్తైన శుభ్రత.
- నిద్ర లేకపోవడం వల్ల ముఖం కాంతి విహీనంగా తయారవ్వతుంది. అందుకే ఉదయం లేవగానే ముఖాన్ని శుభ్రం చేసుకొని కొబ్బరి లేదా బాదం నూనెను మునికితే, ఒంటికి పట్టించేయండి. స్నానం తర్వాత విటమిన్ ఇ నూనెలున్న మాయిశ్చరైజరిని రాస్తే సరి.
- బియ్యప్పిండి, బాదం పొడి, శనగపిండిల్లో ఏదో ఒకదాన్ని టేబుల్ స్పూను తీసుకొని దానికి రెండు చెంచా చొప్పున పాలపొడి, తేనె కలిపి ముఖానికి అయిదు నిమిషాలు రుద్దేయండి. ఆపై నచ్చిన పండు లేదా టొమాటోగానీ, ఆలూ రసం కానీ పట్టించి ఆరాక కడిగేస్తే సహజ మెరుపు వచ్చేసినట్టే.

కొండగట్టుకు రూ.500 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

కళ్యాణ కట్ట, పుష్కరిణిని అభివృద్ధి చేస్తా' అని ముఖ్యమంత్రి కేసీఆర్ కొండగట్టు అంజన్నక్షేత్ర అభివృద్ధిపై మాట్లాడారు. రెండున్నర దశాబ్దాల తరువాత జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలోని ఈ క్షేత్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. పరిసరాలను పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా కొండగట్టు ప్రాంతాన్ని వీక్షించారు.

ఆలయ విస్తరణకు సేకరించాల్సిన భూములు, సంబంధించిన అంశాలపై లోక్షేమ్ మ్యాపుతో పూర్తిగా పరిశీలించారు. అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో రెండుగంటలకుపైగా సమీక్షించారు. యాదాద్రి తరహాలో కొండగట్టు అంజన్న క్షేత్రాన్ని రూపురేఖలు మార్చుతామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ బృహత్తర ప్రాజెక్టు కోసం మొత్తంగా రూ.600కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. పక్షం రోజుల కిందటే రూ.100కోట్లు మంజూరు చేసిన సీఎం.. మరో రూ.500కోట్లు ఇస్తామని చెప్పారు. కొండగట్టుపైకి ఘాట్‌రోడ్డును ఎలాంటి ప్రమాదాలకూ తావులేకుండా ఫునరుద్ధరించాలన్నారు. నిధులకు ఎలాంటి కొరతా లేదని, అవసరమైతే రూ.వెయ్యి కోట్లు కేటాయించేందుకు సైతం సిద్ధంగా ఉన్నామని చెప్పారు. యాదగిరిగుట్ట ఆలయ నిర్మాణం సమయంలో చేపట్టిన సూక్ష్మ పరిశీలన, విస్తృతస్థాయి సమావేశాల మాదిరి అంజన్న ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులు కూడా చేపడతామని చెప్పారు. ఏటా లక్షలాది మంది దీక్ష చేపడతారని, వారికి అన్ని సౌకర్యాలతో కూడిన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ నిర్మాణానికి సంబంధించి శిల్పులను సమకూర్చాలని ఆర్కిటెక్ట్ ఆనంద్ సాయికి సూచించారు. సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత, ప్రభుత్వ చీఫ్‌విప్ కాలు ఫ్రసాద్‌రావు, ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, డాక్టర్ సంజయ్ కుమార్, రసమయి బాలకిషన్, బాల్క సుమన్, జీవన్ రెడ్డి, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్ సహా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బీబీసీ విశ్వసనీయత ఎంతో గొప్పది..

(మొదటిపేజీ తరువాయి)

కామెడీగా కనపడుతోంది" అని అన్నారు.

రిషి సునాక్ సుందరి అత్యంత పేలవం..

ఐటీ దాడులపై బ్రిటిష్ ప్రభుత్వం, ఆ దేశ ప్రధాని రిషి సునాక్ స్పందించిన తీరును కూడా ఎన్.రామ్ తప్పుబట్టారు. బ్రిటిష్ ప్రభుత్వం, రిషి సునాక్ స్పందన అత్యంత పేలవంగా ఉందన్నారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఈ విధంగా స్పందించటం చాలా కొత్తగా ఉందన్నారు. "ఆత్మగౌరవం కలిగిన ప్రభుత్వంగా బ్రిటన్ నుంచి నేను ఆపేంచిని స్పందన రాలేదు. మోడీ సర్కార్ చర్యపై ఆందోళన వ్యక్తం చేస్తుందని అంచనావేశాను. రిషి సునాక్ చాలా కురచగా కనపించారు"అంటూ ఘాటుగా విమర్శించారు. మంగళవారం బీబీసీపై ఐటీ దాడులు ఎందుకు జరిగాయన్న దానిపై ఐటీ అధికారులు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. 2012 నుంచి ఆదాయ వ్యయాలకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తున్నట్లు మీడియాకు వెల్లడించారు. ఈ పరిశీలన సోదాలు కాదు, సర్వే మాత్రమేనని ఐటీ శాఖ విభాగం పేర్కొనటం గమనార్హం.

మనకేం ఆరోపణలు..

"ఈ ప్రకటనలో పేర్కొన్న ఆరోపణలు ఏకపక్షం. సరైన ఆధారాల్లేనివే. ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేయటం తప్ప ఇందులో (బీబీసీ ఆరోపణల్లో) సారాంశం లేదు. విచారణలో నిలబడేవి కాదు. గతంలోనూ ఐటీ చేసిన ఏ ఆరోపణలూ నిరూపితం కాలేదు" అని వివరించారు. బీబీసీ డాక్యుమెంటరీకి, ఐటీ దాడులకు సంబంధముందా? అన్న ప్రశ్నపై మాట్లాడుతూ, "స్పష్టంగా కనపడుతోంది. 99శాతం మంది అభిప్రాయం అదే. ప్రతీకారంతోనే ఐటీ దాడులు చేశారన్నది స్పష్టంగా కనపడుతోంది. మంగళవారం రాత్రి, బుధవారం కూడా ఐటీ సోదాలు నిర్వహించారు. బీబీసీని ఒక రకమైన డిఫెన్స్‌లో పడేయాలన్నదే వ్యూహం. మీడియా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యపై దాడులు ఇంతకు ముందూ ఉన్నాయి. అయితే ఇప్పుడు బీబీసీపై జరిగిన దాడి చాలా పెద్దది. భారత్ ప్రతిష్టను ఎక్కువగా నష్టపరిచింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యానికి భారత్ తల్లిలాంటిదని ప్రధాని మోడీ చెప్పుకుంటున్నారు. తాజా ఉదంతంతో ఆ మాటలకు విశ్వసనీయత తగ్గిందని" అన్నారు.

రెండో రోజూ ఐటీ సోదాలు

- అధికారుల ప్రశ్నలకు సమగ్ర సమాధానమివ్వండి : సిబ్బందికి బీబీసీ సూచన

భారత్‌లో బీబీసీ కార్యాలయాల్లో బుధవారం ఐటీ సోదాలు కొనసాగాయి. ప్రస్తుతానికి వీటిని ఐటీ సర్వేగా దర్యాప్తు సంస్థ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. వన్ను ఎగవేతలకు పాల్పడుతోందన్న అనుమానంతో సర్వే నిర్వహిస్తున్నా మని ఒక ప్రకటనలో ఐటీ శాఖ తెలిపింది. ఈక్రమంలో బీబీసీ తన సిబ్బందికి మెయిల్ చేసింది. ఐటీ అధికారులకు సిబ్బంది అంతా సహకరించాలని, వారు అడిగిన ప్రశ్నలకు సమగ్రంగా సమాధానం ఇవ్వాలని సూచించింది. తీవ్రభాషలు గురించి అడిగిన ప్రశ్నలకు వివరంగా బదులివ్వాలని కోరింది. బ్రాడ్‌కాస్ట్ విభాగంవారు కార్యాలయాలు ఎగగే ఈ సర్వే గురించి సామాజిక మాధ్యమాల్లో స్పందించవద్దని ఇప్పటికే సిబ్బందికి సంస్థ సూచన చేసింది. గోద్రా మారణకాండ వెనుక ఉప్పటి గుజరాత్ సీఎం నరేంద్రమోడీ ప్రమేయం ఉందంటూ 'ఇండియా : ద మోడీ క్వశ్చన్' పేరిట రెండు భాగాలుగా విడుదలైన డాక్యుమెంటరీలో బీబీసీ పేర్కొంది. ఈ డాక్యుమెంటరీ ఎక్కడా ప్రసారం చేయరాదు..అంటూ కేంద్రం నిషేధం విధించింది. ఐటీ శాఖను రంగంలోకి దింపి..సోదాలు చేపట్టింది.

పట్టాలు తప్పిన గోదావరి

(మొదటిపేజీ తరువాయి)

మిగతా బోగీల్లో ప్రయాణికులను హైదరాబాద్‌కు తరలించారు. అయితే రైలు చాలా సేపు పట్టాలపై నిలవడంతో కొంతమంది ప్రయాణికులు రోడ్డుమార్గాన తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సైతం ఇదే ట్రాక్‌పై ప్రయాణం చేస్తున్నది. దాని వేగానికి ఈ ట్రాక్ సామర్థ్యం మీద పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రమాదంతో తెగిన రైలు పట్టాలు

రైలు పట్టాలు తప్పడంతో 219/31 మైలురాయి వద్ద పట్టాలు తెగిపోయాయి. మొత్తం 400 మీటర్ల మేరకు రైలుపట్టాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అధికారులు యంత్రాలను తీసుకొచ్చి పట్టాలకు హుటాహుటిన మరమత్తులు చేపట్టారు. విద్యుత్, ఇంజనీరింగ్, మెకానికల్, సిగ్నలింగ్ కమ్యుటల్, ఆర్పీఎఫ్ విభాగాల అధికారులు, సిబ్బంది తమ పనుల్లో నిమగ్నమయ్యారు. పట్టాల మరమ్మత్తు సందర్భంగా రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని రైళ్లను దారి మళ్లించారు. దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రమాదం జరిగిన తీరును పూర్తిగా దర్యాప్తు చేసిన తర్వాతే వెల్లడిస్తామని జీఎం తెలిపారు. కీసర ఆర్పీఎఫ్, ఘట్‌కేసర్ తహసీల్దారు విజయలక్ష్మి తన సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని రైల్వే అధికారులు, సిబ్బందికి భోజన సౌకర్యం కల్పించారు. అలాగే మల్కాజిగిరి డీసీపీ జానకీ, ఘట్‌కేసర్ సీఐ ఆశోక్ రెడ్డి వనులను పర్యవేక్షించారు. దాదాపు 400 మంది రైల్వేశాఖ అధికారులు, సిబ్బంది పట్టాల పట్టాలకు మరమత్తులు చేస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి వరకు వనులు కొనసాగే అవకాశం ఉంది.

త్రిపురలో స్వేచ్ఛయుతంగా ఎన్నికలు జరపాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం అదానీ-మోడీల బంధాన్ని బహిర్గతం చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్‌ఐసీ, ఎస్‌బీఐ నుంచి అదానీ సంస్థలు వేలకోట్ల రూపాయల రుణాలు తీసుకుని.. కృత్రిమ లాభాలు చూపించే ప్రయత్నం చేశాయని, దేశ సంపదను దోపిడీ చేయడమూ దేశం కోసమేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని భూని చేయడానికి ప్రయత్నించిన ఎవరైనా చరిత్ర గర్భంలో కలిసి పోవాల్సిందేనని.. ఇదే గతి మోడీ, కాషాయ కూటమికీ పడుతుందని హెచ్చరించారు. త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తీవ్రమైన హింసాకాండ కొనసాగుతున్నదని, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై, ప్రజలపై దాడులు చేస్తూ ప్రజలందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల అండదండలతో బీజేపీ దౌర్జన్యాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఒకపక్క మోడీ ప్రతిష్ట రోజు రోజుకీ దిగజారుతుండగా త్రిపురలో ఏదో రకంగా ఎన్నికల్లో గెలిచి ప్రజల దృష్టి మరలిచేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇన్ని దౌర్జన్యాలు, ఆగ్రుందు ధ్వంసం చేసినా, హత్యలు, లైంగికదాడులు చేసినా అక్కడి ప్రజలు, కార్యకర్తలు ఎర్రజెండానే వదలలేదన్నారు. వారి నుంచి ఆ స్ఫూర్తిని మనమూ పొందాలన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జి.నర్సింహారావు మాట్లాడుతూ.. త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 2 వేల సీపీఐ(ఎం) ఆఫీసులను ధ్వంసం చేసిందన్నారు. 600 మంది కార్యకర్తలను హత్య చేయించిందన్నారు. అంతేగాక ఆ రాష్ట్ర మాజీ సీఎం, సీపీఐ(ఎం) నేత మాణిక్ సర్కార్‌పై దాడులకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. మహిళలపైనా ఎన్నడూ లేని విధంగా హత్యలు, లైంగికదాడులకు పాల్పడుతున్నారన్నారు. ఇంత నిర్భంధంలోనూ అక్కడి ప్రజలు, పార్టీ నాయకత్వం, కార్యకర్తలు ప్రజాసమస్యలపై పనిచేస్తున్నారన్నారు.

నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీజేపీ, మోడీ దౌర్జన్యాలు, అరాచకాలను అడ్డుకోవాలన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతున్నారని, ఇది మంచి పరిణామమేనని చెప్పారు. అదే సమయంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలపైనా తాము పోరాడుతున్నామని చెప్పారు.

నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.నాగలక్ష్మి మాట్లాడుతూ హిండెన్ బర్గ్ నివేదిక, అదానీ అక్రమాలతో అబాసుపాలవుతున్న తరుణంలో ప్రభుత్వం దాడుల అరాచకాలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.దశరథ్, ఎం.డి.ఫాజిల్, ఎం.ఎ.మొహంద్, ఎం.వెంకటేష్, కె.ఎన్.రాజన్న, మాజీ నగర కార్యదర్శి పీఎస్‌ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు..

(మొదటిపేజీ తరువాయి)

విద్వేష వ్యాఖ్యలు చేశారు. టిప్పు సుల్తాన్ ఎంతోమంది హిందువుల్ని బలవంతంగా మత మార్పిడికి గురిచేశారని, కర్ణాటకలో హిందూత్వ గ్రూపులు మెజార్టీ ప్రజల్ని ప్రభావితం చేస్తున్నాయి. టిప్పు సుల్తాన్ జయంతి అంశాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకుంది. జయంతి ఉత్సవాలు నిరర్థకంచాలన్న అధికార బీజేపీ వ్యతిరేకిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ టిప్పు సుల్తాన్‌ను తొలితరం స్వతంత్ర పోరాటయోధుడిగా పేర్కొంటోంది. సిద్ధరామయ్య ప్రభుత్వం ఆయన జయంతి ఉత్సవాల్ని నిర్వహించింది. టిప్పు సుల్తాన్ అంశానికి బీజేపీ మతరంగు పులుముతోంది. మెజార్టీ హిందువుల్ని భావోద్వేగానికి గురిచేస్తోంది. కాలీ గళంలోనూ విద్వేష ప్రసంగాలు చేశారు. మతపరంగా హిందువుల్ని రెచ్చగొడుతూ ప్రసంగించటం ఆయనకు పరిపాటిగా మారింది. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్ని టిప్పు వర్సెస్ సావార్కర్‌గా పేర్చొన్నాడు. ఈ ఏడాది ఏప్రిల్-మేలో కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి.

నేడే ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

ఉపసంహరణకు అవకాశముందన్నారు. మర్రి 13వ తేదీన ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు నోడల్ ఆఫీసర్లను నియమించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

అభ్యర్థి పేరు	హోదా	అంశం
జి.వెంకటేశ్వర్లు	ఎస్‌డీసీ	బ్యాలెట్ పేపర్ల ముద్రణ, బ్యాలెట్ బాక్సులు
పి.సరోజ	ఏసీ(అడ్మిన్)	ఎన్నికల సామగ్రి
సంధ్య	జేసీ(కాంపిటేషన్)	మానవ వనరులు, సిబ్బంది నియామకం
పద్మజా	సీంఓపీహెచ్	హెల్త్ కేర్ కార్యక్రమాలు
కె.సత్యంరావు	టీఈఈ(ఐటీ)	ఐటీ కార్యక్రమాలు
శ్రీకాంత్	ఏసీ(యూసీడీ)	శిక్షణ కార్యక్రమాలు
సౌజన్య	పీడీ,యూసీడీ	శిక్షణ కార్యక్రమాలు
ఎస్.ప్రకాష్‌రెడ్డి	డైరెక్టర్, ఈవీడీఎం	మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ట్రాన్స్‌పోర్ట్
ఎండీ జయాఫుద్దీన్	ఈఎన్‌సీ	డీఆర్‌సీ, పోలింగ్ కేంద్రాలు
ముర్తుజా అలీ	సీసీఆర్‌ఓ	మీడియా సెల్, మీడియా సూపర్‌వైజర్
బాషా	ఎస్టేట్ ఆఫీసర్	24/7 కాల్ సెంటర్
మహేష్ కులకర్ణి	సీపీఓ	రిపోర్టులు, రిటర్నులు
విజయభాస్కర్‌రెడ్డి	ఎలీడబ్ల్యూఎస్	పోస్టల్ బ్యాలెట్

అదానీ గ్రూపుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ

(మొదటిపేజీ తరువాయి)

జస్టిస్ పీఎస్ నరసింహులు అందుకు అంగీకరించారు. తొలుత దీనిని ఈ నెల 24న విచారిస్తామని కోర్టు పేర్కొన్నగా.. ఇదే విషయంపై మరో రెండు పిటిషన్లు 17న విచారణకు రానున్నాయని ధర్మాసన రుక్షికి న్యాయవాది తీసుకెళ్లారు. ఆయన అభ్యర

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని పలుగు తండా లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజాకార్యక్ర మంలో డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తండా యువకులు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించగా అందులో విజేతలుగా నిలిచిన జట్టుకు రూ.10వేలు రన్నర్గా నిలిచిన జట్టుకు రూ.5 వేలు డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి అందజేశారు. సర్పంచ్ నీలభాయ్ గోపాల్, గ్రంథా లయ డైరెక్టర్ యాదయ్య గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, శివకుమార్, ఎంపీటీసీలు రాంలాల్, విజయ ఆంజనేయులు, కృష్ణ రెడ్డి, కావటి శ్రీనివాస్, తండా యువకులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఉత్సవాల్లో

దోమ జడ్పీటీసీ

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బొంపల్లి పెద్ద తండాలో ఘనంగా సేవాలాల్ ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం తండా వాసులు ప్రజాప్రతినిధులను కలువగా సన్మానించారు. దోమ జడ్పీటీసీ నాగిరెడ్డి, దోమ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, తండా సర్పంచ్ శంకర్ నాయక్, ఎంపీటీసీ రాములు, బొంపల్లి తండా నాయకులు మాన్య గో పాల్, వెంకట్ బీఆర్ఎస్ నాయకులు కృష్ణ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, మంచెందర్ రెడ్డి, షఫీ, వెంకటయ్య యాదవ్, భగవంతరెడ్డి, శేఖర్, జయప్ప, నరేష్ క్రీన, సాయి, దాను, మల్లేష్, తండా వాసులు పాల్గొన్నారు.

సుద్ద తరలిస్తున్న లారీ సీజ్

నవతెలంగాణ-పెద్దేముల్

ఎలాంటి అనుమతులూ లేకుండా సుద్ద తరలిస్తున్న టిప్పర్ లారీని పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై అబ్దుల్ రావూఫ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని తింసాన్ పల్లి సమీపంలో అక్రమంగా తీసుకెళ్తున్న సుద్ద లారీని పట్టుకున్నట్లు తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలూ లేకపోవడంతో టిప్పర్ లారీని పోలీస్ స్టేషన్కు తరలించి సీజ్ చేసినట్లు వెల్లడించారు. టిప్పర్ లారీని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. లారీ టిప్పర్ యజ మాని, డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్

ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

నవతెలంగాణ- వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి సందర్భంగా బుధవారం వికారాబాద్ పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొని, వికారాబాద్ ట్రక్ ఓనర్స్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం సామాజిక సంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం, సేవాలాల్ మహారాజ్ ఎంత కృషి చేశారన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గిరిజన సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మండలంలోని రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్, తెలుగు మీడియం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా విద్యాధికారిగా బద్రినాథ్, పదో తరగతి పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పూజ పదో తరగతి, మండల విద్యాధికారిగా దస్తగిరి పదో తరగతి, పీఈటీగా సోహెల్ పదో తరగతి, ఆఫీస్ సబార్డినేట్గా ఆశోక్ తమ పాత్రలను విద్యార్థులు చక్కగా పోషించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్యామలమ్మ, ఉపాధ్యాయులు అనంతలక్ష్మి, ముత్యం, ఆశోక్కుమార్, వెంకటేశం, శ్రీవాణి, గీత, నరేందర్, అంజనాయక్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆసరగా సీఎం రిలీఫ్ ఫండ్

ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు నిరుపేదలను ఆదుకుంటున్నాయని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 16 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.11లక్షల 4 వేల, 500 విలువైన 16, చెక్కులను ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడం కోసం ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను భారీ సంఖ్యలో విడుదల చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ మండల కో ఆప్షన్ సభ్యులు జాకీర్ సోదరుడు మృతి

ఎమ్మెల్యే నివాళులర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొడంగల్

దౌల్తాబాద్ మండల కో ఆప్షన్ సభ్యులు జాకీర్ సోదరుడు సోమవారం మృతిచెందారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి దౌల్తాబాద్ మండలం గోకాపస్టేజ్లో జాకీర్ సోదరుడి మృతదేహానికి నివాళులు అర్పించి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. జడ్పిటిసి కోట్ల మహిపాల్, ఎంపీపీ పటేల్ విజయ కుమార్, కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్, కొడంగల్ మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం గౌసన్ పాల్గొన్నారు.

ఎండుతున్న మొక్కజొన్న పంటలు

- ఒక్కట్రాన్స్ఫార్మాకు 33 కనెక్షన్లు
- లోడ్ ఎక్కువై వారంలో రెండుసార్లు కాలిపోతున్న వైనం
- పట్టించుకోని విద్యుత్ అధికారులు
- డీడీలు కట్టడానికి సిద్ధంగా ఉన్నాము
- మరో ట్రాన్స్ఫార్మర్కు ఏర్పాటు చేయండి
- రైతుల ఆవేదన

తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం నిత్యం కరెంటు సరఫరాతో రైతులు ఇబ్బంది పడుతున్న సంఘటన పూడూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే

నవతెలంగాణ-పూడూర్

పూడూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఒక ట్రాన్స్ఫార్మర్ ఆ ట్రాన్స్ఫార్మర్కు 33 కనెక్షన్లు ఎక్కువస్తుండో ఎక్కువ పొతుండో తెలియని పరిస్థితిలో ఉంటుంది. ఆ ట్రాన్స్ఫార్మర్ కింద ఉన్న రైతులు సుమారు 60 ఎకరాల్లో రైతులు ఎంతో ఆశపడి మొక్కజొన్న వరి పంటను వేసుకున్నారు. పంట వేసిన నాటి నుండి రైతులకు కష్టాలు మొదలయ్యాయి గంటల కరెంటు ఇస్తుందన్న ఆతో రైతులు ఎంతో కష్టపడి పంట వేసుకున్నారు. తీరా పంట వేసుకున్నాక అందరూ రైతులు బకేసారి పంటకు సాగునీరు అందించేందుకు రైతులు సిద్ధపడటంతో ట్రాన్స్ఫార్మర్కు లోడ్ ఎక్కువై వారంలో రెండు సార్లు కాలిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. గత 13 రోజులుగా ట్రాన్స్ఫార్మర్ నడవ కపోవడంతో పంటలన్నీ ఎండు ముఖం పట్టాయి ఈ విషయమై విద్యుత్ అధికా రులకు ఎన్నిసార్లు వివరించిన పట్టించుకో వడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన బెన్నూర్ అమర్నాథ్ 15 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేయగా విద్యుత్ సరఫరా సక్రమంగా లేక మొక్కజొన్న పంట రెండు ఎకరాల్లో పూర్తిగా ఎండు ముఖంపట్టింది. మరో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని అందుకు డీడీలు చెల్లించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని రైతులు చెప్పున్నా విద్యుత్ అధికా రులు చూసీచూడనట్లుగా వ్యవహరి స్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ సరఫరా సక్రమంగా అయ్యే విధంగా మరో కొత్త ట్రాన్స్ ఫార్మర్ను ఏర్పాటు చేయాలని రైతుల కోరుతు న్నారు. ప్రభుత్వం 24 గంటల కరెంటు నంది స్తున్నామని చెప్పున్నా విద్యుత్ సరఫరా మాత్రం రాత్రి 6 గంటలు పగలు 6 గంటలు మాత్రమే ఇస్తున్నారని ఇబ్బది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లి పంటకు నీరందించాలంటే రాత్రి చలికి వణుకుతూ ట్రాన్స్ఫార్మర్ దగ్గరే పడుకోవాల్సిన పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పంటలు ఎండు ముఖం

మా పొలం దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ సరఫరా నిత్యం అంతరాయం కలుగుతుంది. విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా వర్షించుకోవడం లేదు. 15 ఎకరాల్లో మొక్కజొన్న పంట వేసిన విద్యుత్ అంతరాయం వల్ల 2 ఎకరాల్లో మొక్కజొన్న పూర్తిగా ఎండు ముఖంపట్టింది. ఒక ట్రాన్స్ఫార్మర్ వల్ల ఇక్కడున్న రైతులు అందరూ ఇబ్బంది పడుతున్నారు. పదేపదే అధికారులకు చెప్పినా తూతూ మంత్రంగా చూసి వెళ్తున్నారే తప్ప సమస్య పరిష్కరానికి అధికారులు చొరవ తీసుకోవడం లేదు.

రైతు బెన్నూరి అమర్నాథ్, పూడూర్

ఓవర్ లోడ్ వల్లే విద్యుత్ సమస్య: విద్యుత్ అధికారి కృష్ణ

ఓవర్ లోడ్ వల్లే విద్యుత్ సమస్య తలెత్తుతుంది. కొత్తగా బోర్లు వేసుకున్న రైతులు డీడీలు చెల్లిస్తే మరో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. ఆరు నెలలుగా ఈ సమస్య ఉంది. ఇక్కడ రైతులకు పదేపదే చెబుతున్న కొత్తగా వేసుకున్న రైతులు డీడీలు చెల్లించకపోగా ఓకే ట్రాన్స్ఫార్మర్పై ఓవర్ లోడ్ పడడం వల్ల ట్రాన్స్ఫార్మర్కి అంతరాయం ఏర్పడుతుంది. ఇప్పటికైనా రైతులు డీడీలు చెల్లిస్తే ఏడీ దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

ఎప్పుడొస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి

కరెంటు ఉన్నా లేకున్నా ఒకే పరిస్థితి కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. వారంలో 2 సార్లు కాలిపోవడం ఖాయం. ఈ ట్రాన్స్ ఫార్మర్ కింద రైతులు కరెంటు కోసం రాత్రీ పగలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు డీడీలు చెల్లించి దానికి రైతులందరూ సిద్ధంగా ఉన్నాం. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే పరిష్కారానికి కృషి చేయాలి.

కంగారి బుచ్చిరెడ్డి రైతు, పూడూర్

రైతు బాగుంటేనే మనమంతా సురక్షితం

జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

రైతులు బాగుంటే మనమంతా బాగుంటామని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన నమావేశంలో జిల్లా కలెక్టర్తో పాటు జిల్లా న్యాయమూర్తి కే.సుదర్శనాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో రైతుల సమస్యలు తీర్చేందుకు, రెవెన్యూ సమస్యలను అధికారులందేందుకు న్యాయవ్యవస్థ సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారించడంలో న్యాయవ్యవస్థ చాలా కీలక పాత్ర పోషిస్తుందని ఆదిశగా పని చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. జిల్లా కోర్టులు అందుబాటులో ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని ఇందుకు జిల్లా యంత్రాంగం సహకారం ఉంటుందన్నారు. కోర్టు సముదాయాల్లో మంచి సౌకర్యాలతో ముందుకు వెళ్లామని కలెక్టర్ అన్నారు. భూముల రికార్డులను సరి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా న్యాయమూర్తి కే.సుదర్శన్ మాట్లాడుతూ.. భూముల సమస్యల పరిష్కారంలో తమ సహకారం ఉంటుందన్నారు. భూ సమస్యలు పరిష్కారమయితే 30 శాతం సివిల్ కేసులు తగ్గుతాయని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేమారవరెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. నీటి పారుదల శాఖ, బ్లాక్ కాంగ్రెస్ స్థలాల పరిశీలన అంతకుముందు కోర్టు సముదాయానికి స్థలం సరిపోక పోవడంతో జిల్లాలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న జిల్లా జడ్జితో కలిసి నీటిపారుదల శాఖ, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కలిసి స్థలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ స్థలాలు సర్వే చేసి నివేదికలు సమర్పించాలని తహసీల్దారును కలెక్టర్ ఆదేశించారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూరులో న్యూలోటస్ ఆస్పత్రి ప్రారంభం

నవతెలంగాణ-తాండూరు

తాండూరు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూర్ పట్టణ కేంద్రంలో నూతన మున్సిపల్ ఎదురుగా న్యూలోటస్ హాస్పిటల్ను ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీస ధరలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. తాండూరు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింలు, పట్టణ అధ్యక్షులు నంబూ అప్పు, నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకట్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ విజయ్దేవి రంగారావు, అప్పం, ముష్టం వెల్ఫేర్ ప్రతినిధులు, న్యూ లోటస్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ మాణిక్యం, డాక్టరు ఉమామహేశ్వర్, ఆస్పత్రి నిఖ్వాంది, బీ ఆర్ఎస్ నాయకులు జాబీద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎక్కడ చూసినా అవే సమస్యలు

గజ్జల యోగానంద్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సమస్యలే దర్శనమిస్తున్నాయని బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ అన్నారు. పాదయాత్రలో భాగంగా 22వ రోజు హైదర్నగర్లోని కృష్ణవేణి కాలనీ, ప్రశాంతి నగర్, శ్రీ రామ్నగర్ కాలనీలో శక్తి కేంద్ర ఇన్చార్జి బాల కృష్ణ, బూత్ ప్రెసిడెంట్ కావాలి వెంకటేష్ల ఆధ్వర్యంలో గజ్జల యోగానంద్ పాద యాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను ఆడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల వస్తే ఉచిత హామీల జల్లులు కురిసించే బీఆర్ఎస్ నాయకులు ఎన్నికలు అయ్యాక ఎటుమాయం అవుతారో అర్థం కాదని ఎద్దేవాచేశారు. జెహెచ్ఎంసి ఎన్నికల సమయంలో ఉచిత మంచి నీరు ఇస్తాం అని ప్రగల్భాలు పరికిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత నీరు అటు ఉంచితే అసలు నీళ్ళు రాని పరిస్థితికి తీసుకువచ్చారని ఆరోపించారు. ఒక పోట అరక నీటి సరఫారా వల్ల నీళ్ళ వృథా అయి రోడ్ల పై పారుతుంటే మరో వైపు అసలు నీళ్ళే రాడం లేదని, వచ్చే ప్రాంతాల్లో కూడా సరిపోయే అంత సేవు రావడం లేదని మండిపడ్డారు. అయితే అతివృష్టి లేకపోతే అనావృష్టి అనే చందంగా వాటర్ వర్క్స్ వారి పని తీరు ఉందన్నారు. డ్రయినేజ్ బ్లాక్ అవ్వడం వల్ల మురుగు నీరు రోడ్లపై పారి తాగునీటిలో కలిసి కలుషితంగా తయారయి ఆ నీటిని తాగి ఎంతో మంది అనారోగ్యానికి గుర్తి ఆస్పత్రి పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విజిత్ వర్మ, వెలగా శ్రీనివాస్, నవీన్ గౌడ్, మనోహర్, శేషయ్య, సైదమ్మ, సురూపా, రాము, ప్రసాద్, కృష్ణ రాజు, నాగరాజు, ప్రమ్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, బాలరాజ్, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధికి సేవాలాల్ సేవలు అభినందనీయం

మాజీ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి

సేవాలాల్ జయంతి సందర్భంగా మండలంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-పూడూర్

గిరిజన అభివృద్ధి కోసం సేవాలాల్ మహారాజ్ ఎంతగానో కృషి చేశారని ఆయన సేవలు అభినందనీయమని వరిగి మాజీ ఎమ్మెల్యే పీసీసీ అధ్యక్షులు తమన్నాగారి రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పూడూరు మండలంలో సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మన్నెగూడ ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల అభివృద్ధి కోసం చేసిన కృషి అభినందనీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గిరిజనల సంక్షేమం కోసం ప్రత్యేకమైన పథకాలు పెద్ది అభివృద్ధి కోసం కృషి చేసిం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంద్ర జలప్రభ కార్యక్రమాన్ని తీసుకుని కేవలం గిరిజనులకు మాత్రమే పంట పొలాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం వారికి ప్రత్యేకమైన నిధులు కేటాయించి బోర్లు వేయించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ పెంటయ్య జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మైనార్టీ నాయకులు మన్నెగూడ అజీమ్ పటేల్, సొసైటీ డైరెక్టర్ రాము నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పరశురాం, సురేష్ నాయకులు గోపాల్ నాయక్, హరిలాల్ తిరుమలాపూర్, చిన్న బంటడాం, మైస మ్మ గద్దతండా, గోగంపల్లి తండా గ్రామాల యువకులు పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఘనంగా సంత్ సేవాలాల్ 284 వ జయంతి

నవతెలంగాణ-చర్ల్లపల్లి

మండల కేంద్రంలోని మర్రిపల్లి తాండ,షాపూర్ తాండ,గుర్రం గట్టు తాండ, కట్టెపాడు తాండ, నర్సాపూర్, పంచ లింగాల్ తాండలో గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవలల్ 284వ జయంతి వేడుకలను ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం ఘనంగా జరుపుకున్నారు. సమావేశంలో టీడీపీఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పాండు నాయక్, బీఆర్ఎస్ మండల యువ నాయకుడు వసంత్ కుమార్, బంజారా సంఘం మండల ఉపాధ్యక్షుడు గోపాల్ నాయక్లు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శంగా నిలిచారని యువకులు ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. బంజారా సంఘం సభ్యులు,నాయకులు పాల్గొన్నారు

'సేవాలాల్ మహారాజును ఆదర్శంగా తీసుకోవాలి'

నవతెలంగాణ-తాండూరు

సేవాలాల్ మహారాజును ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ వైర్పర్సన్, ఎమ్మెల్యే తనయుడు పట్లూరి రిసీష్ రెడ్డి అన్నారు. తాండూరు పట్టణ కేంద్రంలో బుధవారం సంత సేవలల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.భారీ ఎత్తున 284 సంత్ సేవాలాల్ జయంతి తత్వవాలో గిరి పుత్రులు పాల్గొని సేవాలాల్కు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైర్ పర్సన్ తాటికొండ సృష్ణ పరిమల్, పట్లూ సునీత మహేందర్ రెడ్డి తనయుడు పట్లూరి రిసీష్ రెడ్డిలు మాట్లా డుతూ..సేవాలాల్ మహారాజును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బంజారా సమాజ అభివృద్ధికి, చైతన్యానికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో భ్రమరాలాంబ దేవాలయం ధర్మ కర్త వాసు పవర్ నాయక్, పెద్దేములు జడ్పీటీసీ ధారా సింగ్, కౌన్సిలర్ మణపురం రాము, జడ్పీటిసి గౌడి మంజుల వెంకటేష్, నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, హరిశ్చర్ రెడ్డి, మాజీ యూత్ ప్రెసిడెంట్ తాండ్ర రాకేష్, శ్రీకాంత్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కోట్ల రాజ్ కుమార్ రెడ్డి, సాయి ప్రసాద్, జార్జ్, రహీల్ మీర్జా, సల్మాన్, అజీజ్, రమేష్, భాను పవర్, మాడి విక్రమ్ రెడ్డి, మోహన్, సురేష్, కిరణ్, సాయి తేజ, భారీ ఎత్తున బంజారా మహిళలు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలి

● గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కొర్ర శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ-మంచాల

లోయపల్లి గిరిజన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని మాజీ ఎంపీపీ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కొర్ర శ్రీనివాస్ నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ లోయపల్లి గ్రామంలోని గిరిజన రైతులు గత ఆరేండ్లుగా సర్వే నెంబర్ 24, 25, 47, 48, 49, 50, 56, 57,58లో 120 ఎకరాలలో ఉన్న భూములు సత్యంరాయి మైన్స్ కంపెనీల పేరుతో తీసుకుందన్నారు. గిరిజన రైతులను మోసం చేసి లాక్కున్న భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా మండలంలో వివిధ రకాల రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

చౌదాపూర్ మండలం తర్వగాగ తండా లో బుధవారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను టీసీసీబీ వైస్ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాందాస్ నాయక్ సర్పంచ్ అనిత, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,ఎంపీటీసీ పోరం మండలాధ్యక్షుడు రాంలాల్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, మేగులయ్య, రాంచెందర్, లక్ష్మణ్, బాలు నాయక్, పాల్గొన్నారు.

బలం కోసం..జనంలోకి..

- ఇప్పటంలో మొదలైన రాజకీయ వేడి
- బలాబాలాల నిరూపణ కోసం నేతల కసరత్తు
- ప్రజాపోరాటాలే లక్ష్యంగా సీపీఐ(ఎం)
- గ్రూపు తగాదాల్లో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్
- అభివృద్ధి జపం పేరుతో బీఆర్ఎస్ పాదయాత్ర

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

సాధారణ ఎన్నికలకు ఇంకా గడువున్నా నేతలు ఇప్పటినుంచే జనం నాడీ పట్టేందుకు క్షేత్రస్థాయికి వెళ్తుండటం చర్చానీయాంశంగా మారుతోంది. ఎన్నికలు ఇప్పట్లో లేవు. కానీ రాజకీయ నేతలు ఊర్లు పట్టుకుని తిరుగుతున్నారు. రాజకీయ పునరేకీకరణలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఆకర్ష్ పథ్యంలు వాడుతోంది. సర్పంచ్‌లు, ఎంపీటీసీలపై దృష్టి కేంద్రీకరిస్తోంది. అభివృద్ధి, సంక్షేమం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ప్రగతి నివేదన యాత్ర చేపట్టింది. కాంగ్రెస్ మాత్రం గ్రూపు తగాదాలను వీడటం లేదు. అందరూ అభ్యర్థులుగానే ప్రచారం చేసుకుంటున్నారు. వామపక్షాలు తమదైన ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాయి. అందులో సీపీఐ(ఎం) ప్రజాపోరాటాలను విస్తృతం చేసింది. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భూపోరాటాలు, ఇండ్ల స్థలాల పోరాటాలకు పదును పెట్టింది. ప్రజాసంఘాలను ఏకతాటిపై నిలిపింది. ఏ క్షణానైనా సాధారణ ఎన్నిలు నిర్వహించినా ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు బల నిరూపణనకు దిగుతున్నాయి. అధికార బీఆర్ఎస్‌లో టికెట్ల వేట మొదలైంది. పార్టీలోని ఆశావాహులు క్షేత్రస్థాయిలో ఇమేజ్‌ని పెంచుకునే పనిలో పడ్డారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రాజకీయ సందడి నెలకొంది. బలాబలాలు తేల్చుకునేందుకు.. జనం మనస్సును దోచుకునేందుకు ముఖ్యనేతలు పోటీ పడుతున్నారు. దీంతో రాజకీయం వేడెక్కుతోంది. అభివృద్ధి సంకల్పం పేరుతో బీఆర్ఎస్ మంత్రులను దింపుతోంది. కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకునేందుకు ఇతర పార్టీల నుంచి కార్యకర్తలను చేర్చుకుంటోంది. సీపీఐ(ఎం) ప్రజాపోరాటాలే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ప్రజా సంఘాల నాయకత్వంలో సమరశీల పోరాటాలను విస్తృతం చేస్తోంది.

ఇబ్రహీంపట్నం-ఎమ్మెల్యే కుమారుని పాదయాత్ర

సాధారణ ఎన్నికలు ఇంకా ఏడాది సమయం ఉంది. కానీ ఏ క్షణాన ఎన్నికలు వచ్చినా ప్రభుత్వ వలాల పేరుతో మళ్లీ గెలిచేందుకు బీఆర్ఎస్ ముందే ప్రజల్లోకి వెళ్తుంది. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కుమారుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి ప్రగతి నివేదన పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. గత నెల 22న యాదారం మండలం నందివనపర్తిలో ప్రగతి నివేదన యాత్రను ప్రారంభించారు. ఇప్పటికే యాదారం, మంచాల మండలాలను పూర్తి చేసుకుని ఇబ్రహీంపట్నం మండలంలోకి అడుగు పెట్టారు. ఇప్పటికే 400 కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది. ఈ యాత్రలో బీఆర్ఎస్ శ్రేణులను అప్రమత్తం చేయడంతో పాటూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. మరోసారి బీఆర్ఎస్‌నను గెలిపించాలని కోరుతున్నారు. ఒక రకంగా ఎన్నికల ప్రచార యాత్రగానే సాగుతోంది. అయితే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నాల్గో సారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటారా? లేక తన తనయుడు మంచిరెడ్డి ప్రశాంతమహారెడ్డికి అవకాశం కల్పించి, ఐరిలో నిలుపుతాడా అన్నది మాత్రం ప్రశ్నార్థకంగా ఉంది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం వచ్చే ఎన్నికల్లో ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పోటీ చేస్తారన్న ప్రచారాన్ని బీఆర్ఎస్ యువత ప్రచారం ముమ్మరం చేస్తోంది. యాత్ర ప్రారంభం సందర్భంగా మాత్రం తన వారసుడిగా తన తనయుడు ప్రజల ముందుకు వస్తున్నాడని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రకటించడం చూస్తుంటే.. వచ్చే ఎన్నికల్లో ఆయన తనయుడు ప్రశాంత్‌రెడ్డి ఐరిలో నిలుస్తాడన్న సంకేతాలను ఇచ్చినట్లేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. మరో వైపు కాబోయే మర్రిపల్లి కూడా వ్యక్తిగత ఇమేజ్‌ని పెంచుకునే పనిలో పడ్డారు.

గ్రూపులతోనే కాంగ్రెస్...

కాంగ్రెస్‌లో మాత్రం గ్రూపులొల్లి తగ్గడం లేదు. గత మూడు పర్యాయాలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో పోటీ పడిన మల్‌రెడ్డి రంగారెడ్డి మాత్రం తనకే టికెట్ వస్తుందన్న ప్రచారం చేసుకుంటున్నారు. ఆయన మాత్రం అధిష్ఠానం పై ఆశలు పెట్టుకున్నారు. ఈ సారి తనకే ఇబ్రహీంపట్నం టికెట్ కేటాయించాలని కోరుతున్నారు. 2014లో ఆయన మహేశ్వరం నియోజకవర్గం నుంచి పోటీ చేయగా, 2018లో ఇబ్రహీంపట్నంలో బీఎస్పీ గుర్తు పై పోటీ చేశారు. ఇక ఈ సారి ఇబ్రహీంపట్నం తనకు సిటింగ్ అయినందున తనకే వస్తుందన్న ఆశతో ఉన్నారు. అయితే ఆయనకు వ్యతిరేక వర్గం మాత్రం ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తుంది. తాసీ శేఖర్‌గౌడ్, మర్రి నిరంజన్‌రెడ్డి, దండెం రాంరెడ్డి, కొత్తకుర్మ శేఖర్ తదితరులు ఒక వర్గంగా ఏర్పాడ్డారు. తమలో ఎవరికి టికెట్ ఇచ్చినా అభ్యంతరం లేదని, మల్‌రెడ్డి రంగారెడ్డికి మాత్రం టికెట్ ఇవ్వవద్దని అధిష్ఠానానికి సూచిస్తున్నారు. ఇప్పటికే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇక నిరంజన్‌రెడ్డి స్వంత గ్రూపును పెంచుకునే పనిలో ఉన్నారు. దండెం రాంరెడ్డి స్వచ్ఛంద సేవా కార్యక్రమాల పేరుతో ప్రజల్లో నిలుస్తున్నారు. అయితే కాంగ్రెస్‌లను మాత్రం గ్రూపులు వీడటం లేదు.



ప్రజా ఉద్యమాల్లో సీపీఐ(ఎం)

పోరాటాల పురిటిగడ్డగా పేరుగాంచిన ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం)కు కంచుకోట. ఈ సారి ఇబ్రహీంపట్నం కైవసం చేసుకునేందుకు ఆ పార్టీ తన కార్యాచరణను విస్తృతం చేస్తుంది. రాష్ట్రంలో రాజకీయపునరేకీకరణ కోసం వామపక్షాలను ఏకం చేయడంలో సీపీఐ(ఎం) ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సీపీఐ(ఎం) ముందుంది. ఇండ్ల స్థలాల ఉద్యమాన్ని ఉధృతం చేసింది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో పలు ప్రాంతాల్లో ఇండ్ల స్థలాల పోరాటం ప్రభుత్వంలో వణుకు తెప్పించింది. వందరాదిగా తరలి వస్తున్న పేదలు గుడిసెలు వేస్తున్నారు. వాటిని ప్రభుత్వం ధ్వంసం చేసింది. అయినా మళ్లీమళ్లీ వేస్తున్నారు. ఇక రామాజీరావు కబంధహస్తాల్లో ఉన్న భూములుపై ఎర్రజెండాలు పాతింది. వేలాదిగా తరలివచ్చిన పోల్చుంపల్లి, నాయినంపల్లి, రాయపోల్ గ్రామాల ఇండ్ల స్థలాల లబ్ధిదారులు భూములను ఆక్రమించారు. దండుమైలారం పరిధిలోని నూఫీజ్‌పూర్ భూ పట్టాదారులతో జిల్లా కలెక్టరేట్ వరకు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించింది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రధాన సమస్యల పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్టాకు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఆ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుంది.

బీజేపీ, టీడీపీ పోటీ..

ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ కూడా పోటీ చేసే అవకాశాలున్నాయి. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుగా రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆ పార్టీ జిల్లా నాయకత్వంలో కదలిక వచ్చింది. బీజేపీ కూడా క్షేత్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తుంది.

బొక్కల కంపెనీని శాశ్వతంగా మూసివేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- కిసాన్ ఆగ్రో ఫీడ్స్ కంపెనీ పరిసరాలను పరిశీలన
- 14వ రోజుకు చేరిన నిరసన దీక్షకు సీపీఐ(ఎం) మద్దతు

నవతెలంగాణ-యాచారం

కొస్గేండ్లగూడ బొక్కల కంపెనీ యజమాన్యం చుట్టు పక్కల గ్రామాల ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్‌వెస్లీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం యాచారం మండల పరిధిలోని కొత్తపల్లిలో కిసాన్ ఆగ్రో ఫీడ్స్ కంపెనీకి వ్యతిరేకంగా చేస్తున్న నిరసన దీక్షలు 14వ రోజుకు చేరుకున్నాయి. అనంతరం బొక్కల కంపెనీ చుట్టూ ఉన్న పరిసరాలను సీపీఐ(ఎం) నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొక్కల కంపెనీలో హైదరాబాదు నుంచి జంతు కళేబరాలను తీసుకొచ్చి ప్రజలకు హాని కలిగించే పదార్థాలను తయారు చేస్తున్నారని విమర్శించారు. ఈ కంపెనీ దగ్గర వస్తుంటేనే ఈ దుర్వాసన భరించలేకపోతున్నామని తెలిపారు. ఈ దుర్వాసనతో బొక్కల కంపెనీ చుట్టూ ఉన్న వ్యవసాయ పొలాల్లో పనులు ఐండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పశువులు కూడా మృత్యువాత పడుతున్నాయని తెలిపారు. పెద్దల నుంచి చిన్నపిల్లల వరకు ఆనారోగ్యపాలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధారిత కంపెనీని ఐందు చేయాలని గతంలో స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోవడం లేదన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి, తక్కులవల్లి, కిసన్ పల్లి, తమ్మలోనిగూడ గ్రామాల ప్రజలంతా వచ్చే దుర్వాసనతో సతతమతమవుతున్నారని వెల్లడించారు. దుర్వాసనను భరించలేక స్థానికులు నిరాహార దీక్ష చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే బొక్కల కంపెనీని సీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియేడల సీపీఐ(ఎం) ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాడిగళ్ల భాస్కర్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్సు మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, ఉపసర్పంచ్ కావిల జగన్, పార్టీ నాయకులు డి కిషన్, డి జగదీష్, విష్ణవ కుమార్, వార్డు సభ్యులు శ్రీనివాస్ గౌడ్, జంగయ్య, పరమేష్, కుమార్, బుగ్గ రాములు, కుమార్, యాదయ్య లాజర్ పాల్గొన్నారు.

అసైన్డ్ పట్టాదారులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

రైతు సంఘం జిల్లా మధుసూదన్‌రెడ్డి

ఆర్డీఓకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

నెర్రపల్లిలో ప్రభుత్వం ఆసైన్‌మెంట్ రైతులు నుంచి సేకరిస్తున్న భూములకు ప్రతి రైతు కుటుంబానికి 800 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెర్రపల్లిలో రైతులకు ప్రభుత్వం ఇచ్చిన ఆసైన్ పట్టాదారులను ప్రభుత్వం తిరిగి తీసుకుంటుందన్నారు. ఆ రైతుల నుంచి సేకరిస్తున్న భూమి నుండి ఎకరా భూమికి 800 గజాల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ ఆర్డీవో 600 గజాలు ఇస్తామని హామీ ఇవ్వారన్నారు. కానీ రైతులకు 800 గజాలు ఇవ్వాల్సిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎం రామకష్ణారెడ్డి, మండల కార్యదర్శి సీహెచ్ ముసిలయ్య, నాయకులు దుబ్బాక లింగం, ఐలయ్య దాసు, బాలయ్య, రంగయ్య, జంగయ్య, నరసింహ, మల్లయ్య, ఆకుల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మభిక్షం ఆశయ సాధనకు కృషి చేద్దాం

● కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్‌గౌడ్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ధర్మభిక్షం ఆశయాలకు కృషి చేస్తామని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్‌గౌడ్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం 101వ జయంతిని ఇబ్రహీంపట్నంలో నిర్వహించారు. ధర్మ భిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యంత ప్రమాదమని తెలిసిన తమ జీవనోపాధి కోసం తప్పని సరి పరిస్థితులలో కల్లుగీత వత్తి చేస్తున్న గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి ధర్మభిక్షం కొనియాడారు. రాజారెడ్డి డోపిడి, వెల్లెచాకిరి విముక్తి కోసం ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేశారు. దేశంలోనే కల్లుగీత కార్మిక సంఘం జాతీయ కార్యదర్శిగా పని చేసిన ధర్మ భిక్షం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ , కల్లు గీత వత్తి రక్షణకు, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వంపై పోరాడి తీవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గిరిజన అభివృద్ధికి పాటుపడిన సంత్ సేవాలాల్

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్‌నగర్

గిరిజన అభివృద్ధికి పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు.సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని మెళ్లగూడ, కొంగ గూడ, కలీనకుండా, వెంకన్న గూడా గిరిజన గ్రామాల్లో పర్యటించి సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బంజారాలు తమ ఉనికి కాపాడుకోవడానికి శతపథం కంట పడకుండా దక్షిణాది బాటపట్టారని అన్నారు.రాజస్థాన్‌లోని మాలువ ప్రాంతం నుంచి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, దక్షిణ భారతదేశం వరకు గోర్ బంజారాలు పశువులను మేపుకుంటూ వలసలు వెళ్లారని గుర్తు చేశారు. సేవాలాల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్‌రాజ్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి రఘు, సుదర్శన్, అంజి యాదవ్, రాయుల్ శ్రీనివాస్, బుద్ర నరసింహ, గంగామోని సత్యయ్య లింగాడిగూడా ఆశోక్, సుభాష్, రాజు, రమేష్, సురేష్, సాయిలు, దేవగిరి రామకృష్ణ, శేఖర్, యాదయ్య, రాంసింగ్, వేను, సీత రవానాయక్, సక్రు నాయక్, ప్రైజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలతో పేదల బతుకులు దుర్భరం

● కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ చెన్నయ్య



నవతెలంగాణ-తలకొండపల్లి

కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలతో నిరుపేదల బతుకులు దుర్భరంగా మారాయని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ చెన్నయ్య, ఆ పార్టీ మండల ప్రెసిడెంట్ వలిపల యాదయ్య, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు కిరణ్‌పూల్ మాదిగ అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం సమీపంలో మహదర్శ శాస్త్రాన్ని నిషేధించాలని నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుదర్శ శాస్త్రాన్ని ఆవిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రంలో ఉన్న దళిత బహుజన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కిరణ్ పూల్ మాదిగ, కేవీపీఎస్ మండల ప్రెసిడెంట్ వలిపల యాదయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు నారాయణ, పెరుమండ్ల నరసింహ, జంగయ్య, శ్రీశైలం, మల్లేష్, మల్లయ్య, కుమార్, బానుసా సంఘం అధ్యక్షులు బాలరాజు, జంగయ్య వి.చెంద్రయ్య, రాజ్‌పాండ్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ను సద్వినియోగించుకోవాలి

నవతెలంగాణ -తలకొండపల్లి

తలకొండపల్లి మండలం లింగారావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రామకృష్ణపురం గ్రామంలో బుధవారం సింగిల్ విండో వైస్ చైర్మన్ గట్ల కేశవ రెడ్డి, సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్యతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వెల్లెల గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు జోగు రమేష్ , మండల కో ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్,వార్డు మెంబర్ భాస్కర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి విష్ణు వర్ధన్,ఎఎన్‌ఎంలు ,ఆసా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- విద్యార్థుల బైకు, కార్ రేసింగ్‌లతో భయపడుతున్న ప్రజలు
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఇప్పాయి యూనివర్సిటీ విద్యార్థులు నగర శివారులో విద్యార్థుల బైక్, కార్ రేసింగ్‌తో ప్రజలు భయాందోళనకు గురువుతున్నారని, ఆ యూనివర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి మండలంలో దంతాలపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎక్సాయి యూనివర్సిటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న ఇప్పాయి విద్యార్థుల దాని పరిసర ప్రాంతంలో నిత్యం బైక్ ,కార్ రేసింగ్ లతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. మంగళవారం సాయంత్రం మిర్జాగుడా సమీపంలోని కొల్లూరు గేట్ వద్ద కార్ రేసింగ్‌తో పీరంగన్ని సృష్టించి అమయకురాలైన ఒక మహిళ మృతి చెందడం బాధకరమన్నారు. యూనివర్సిటీ ట్రైమ్‌లో విద్యార్థులు బయటకు వెళ్లి రేసింగ్ చేస్తుంటే యూనివర్సిటీ యాజమాన్యం పట్టి పట్టనట్లుగా వ్యవహరించడం నరైంది కాదన్నారు. విద్యార్థుల పట్ల యూనివర్సిటీ యాజమాన్యం శత్రవు మాదిరిచదంతోనే ఒక కుటుంబంలో ఒకరికి గాయిలై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని, మహిళ మృతికి కారణమైన విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో

ఉపాధ్యాయుల పక్షాన ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి

- యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీపెచ్ రాములు
- యాచారంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-యాచారం

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం ప్రశ్నించే గొంతుక యూటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగారి మాజీక్ రెడ్డిని గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్ రాములు కోరారు. బుధవారం యాచారం మండల పరిధిలోని గున్‌గల్ మోడల్ స్కూల్, యాచారం, చింతపట్ల, మాల్, నంది వనపర్తి, కొత్తపల్లి తదితర పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. సంఘం సీనియర్ రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని గుర్తు చేశారు. గత ఆరేండ్లుగా పాండ్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక ప్రధాన సంపాదకులుగా పనిచేస్తూ ఉపాధ్యాయ ఉద్యమంలో మాజీక్ రెడ్డి కీలకంగా పని చేస్తున్నారని తెలిపారు. విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి యూటీఎఫ్ నిరంతరం పనిచేస్తుందని చెప్పారు. ప్రముఖ విద్యావేత్తలు, మేధావులు, మాజీ ఎమ్మెల్సీలు చుక్క రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఉద్యమ వారసత్వం నుంచి మాజీక్ రెడ్డి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని వివరించారు. ఉపాధ్యాయులంతా తమ మొదటి ప్రాధాన్యతో మాజీక్ రెడ్డికి ఓటు వేసి, గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర కమిటీ సభ్యులు అనిల్ కుమార్, సాంబయ్య మల్లేష్, జగన్నాథం, కల్పన, భువనేశ్వరి, సుగుధ, రాములయ్య, వెంకటేష్, నరసింహ, అంజయ్య, ధనరాజ్, జంగయ్య, మోతిలాల్, యాదయ్య, మహేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న యూటీఎఫ్ నాయకులు

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

● తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు పి. శ్రీనునాయక్

నవతెలంగాణ-షాద్ నగర్

బంజారా మార్గదర్శకులు, పోరాట యోధుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని, ఆయన జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు పి. శ్రీనునాయక్ అన్నారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15 నుంచి 20 వరకు జరుగుతున్న సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెలంగాణ గిరిజన సంఘం, సేవాలాల్ యూత్ ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండలంలోని కడియాలకుంటతండాల్లో సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా గిరిజనులు సంచార జీవనం నుంచి స్థిర నివాసాలైన తండాలను ఏర్పాటు చేసుకుని వ్యవసాయ అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు.మూఢవిశ్వాసాలు వీడనాడాలని, సమస్యల సాధనకు గిరిజనులంతా ఐక్యంగా పోరాడాలని నాయకులు సేవాలాల్ అన్ని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలతో పాటు ఇప్పిన వాగ్దానాల అమలు కోసం పోరాడాలని, అప్పుడే సేవాలాల్‌కు నిజమైన నివాళి అని తెలిపారు. సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండ

'కంటి వెలుగు' కేంద్రంలో పరిశీలన

నవతెలంగాణ-గండిపేట్

హైదర్ షాకోట్ నాల్గో వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేటర్ మంద రవీందర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకుని, మందులు, కంటి అద్దాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, వైద్య సిబ్బంది, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని గున్‌గల్, తక్కసపల్లితండాల్లో కంటి వెలుగు సెంటర్లు కొనసాగుతున్నాయి. బుధవారం ఈ సెంటర్ల ద్వారా డాక్టర్లు రాజలక్ష్మి, చౌనిక, ప్రియాంకలు వైద్యం కోసం వచ్చిన 245 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన 12 మందికి రీడింగ్ క్లాసులు అందజేశారు. అనంతరం కంటి సమస్యలపై ప్రయోజేట్ ఆస్పత్రులకు వెళ్లి, ఆర్థికంగా నష్టపోవద్దని వైద్యులు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిసిన బీసీ కమిషన్ రాష్ట్ర సభ్యులు శుభప్రద్ పటేల్

- వికారాబాద్, తాండూర్ డిపోలకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

నవతెలంగాణ-వికారాబాద్ కలక్టరేట్

ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఐపీఎస్‌ను బీసీ కమిషన్ రాష్ట్ర సభ్యులు శుభప్రద్ పటేల్ బస్ భవన్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ వికారాబాద్, తాండూర్ డిపోలకు కొత్త బస్సు కేటాయించాలని ఆయన కోరారు. తాండూర్, వికారాబాద్ నుంచి నిత్యం వేలాది మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తుంటారని తెలిపారు. కాలం చెల్లిన పాత బస్సులు నిత్యం మోరాయిస్తున్నట్లు తెలిపారు. పాత బస్సుల వల్ల నిత్యం అసంతృప్తి మాట్ల వచ్చే ప్రమాదాలు ఉన్నాయని ఎండీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లారు.తాండూర్ ప్రాంతంలో బస్సు సౌకర్యం లేని గ్రామాలకు బస్సు సర్వీసులు వేసేలా చర్యలు తీసుకోవాలని శుభప్రద్ పటేల్ విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన సజ్జనార్ కొత్త బస్సులు వచ్చిన వెంటనే కేటాయిస్తానని హామీనిచ్చారు. అలాగే బస్సు సర్వీసులు లేని గ్రామాలకు బస్సులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని సజ్జనార్ తెలిపినట్లు శుభప్రద్ పటేల్ తెలిపారు.

రెబిస్ వ్యాధి నియంత్రణకు కృషి

- బ్లూ క్రాస్ నిర్వాహకులు
- వీధి కుక్కలు నుంచి రక్షించాలని
- కార్పొరేషన్ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-గండిపేట్

రెబిస్ వ్యాధిని నియంత్రించేందుకు కృషి చేస్తామని బ్లూ క్రాస్ నిర్వాహకులు అన్నారు. బుధవారం జంతు జనన నియంత్రణ కార్యక్రమంలో భాగంగా వీధి కుక్కలకు బ్లూ క్రాస్ టీకాల కార్యక్రమాలు నిర్వహించేందుకు, ప్రయివేట్ సంస్థ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బ్లూ క్రాస్ నిర్వాహకురాలు కుమారి మాట్లాడుతూ వీధి కుక్కల తొగించి చేరుకు కమిషనర్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. రక్షించాలని నార్సింగ్ కమిషనర్‌కు బ్లూ క్రాస్ నిర్వాహకులు కోరారు. శాస్త్రీయంగా, సమర్థవంతంగా రాబిస్ వ్యాధిని నియంత్రించేందుకు కృషి చేస్తున్నారు.

'ప్రజాగోస- బీజేపీ భరోసా' కార్నర్ సమావేశం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

హఫీజ్ పేట్ డివిజన్‌లోని హఫీజ్ పేట్ గ్రామంలో 241 , 242 , 243 పోలింగ్ బూత్‌ల శక్తి కేంద్ర ఇన్‌చార్జి, బీజేపైవం జిల్లా ప్రధాన కార్యదర్శి తైతువూర జితేందర్ ఆధ్వర్యంలో 'ప్రజా గోస - బీజేపీ భరోసా' కార్యక్రమం కమ్మర బస్తీలో కార్నర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, బీజేపీ రాష్ట్ర నాయకులు ముప్పా సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై, మాట్లాడుతూ హఫీజ్ పేట్ గ్రామంలోని సాయి రామ్ కాలనీ, జనప్రియ నగర్, ప్రాంతంలో అభివృద్ధి శూన్యమన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో టీఆర్ఎస్ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు. ఈ ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉందనీ, దీంతో స్థానికులు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు శ్రీధర్ రావు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కలివేముల మనోహర్, డివిజన్ బీజేపీ కంటోన్మెంట్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్, పోలింగ్ బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, కుమార్, సాయి, బీజేపీ జిల్లా అధ్యక్షులు వరప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, బీజేపీ నాయకులు పవన్, పోచీట్ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శి నవీన్, ఉపాధ్యక్షులు ఆశోక్, రవి ముదిరాజ్, బీజేపీ నాయకులు నరహరి, వెంకటేష్ జి.రాకేష్ , బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన మాలి జంగమ్మ, గుండోజు కుమారస్వామి జబీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కొంతమంది యువత బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వంత సహాయంగా ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం బొప్పున బుధవారం అందజేశారు. యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓంకారేశ్వర కాలనీ అధ్యక్షుడు నాకం సాయికిరణ్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల పవన్, కాలనీ సీనియర్ సభ్యులు శేక మోని యాదయ్య, సామ రమ్ము, బాలరాజ్, వెంకటేష్, కృష్ణ, మహేందర్, రజిని, శ్రీకాంత్, జన్వంత్, రాజు, ప్రశాంత్, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ కర్ణాల్ మండల కేంద్రాలతో పాటు మైసిగండి తదితర గ్రామాల్లో బుధవారం గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రాలలో పాటు ఆయా గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక సేవాలాల్ మహారాజ్ ఆలయాల్లో నైవేద్యం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ జాతీయ బీసీ కమిషన్ కమిటీ సభ్యులు తల్లోజు ఆచారి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీలు అనురాధ పత్య నాయక్, జర్పుల దశరథ్ నాయక్, ఉపుల వెంకటేష్, విజిత రెడ్డి, ఎంపీపీలు అనిత విజయ్, కమ్లి మోత్యానాయక్, నిర్మల శ్రీశైలం గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపీపీ జక్కు ఆనంరెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సేనావత్ పత్య నాయక్, బక్కత ఫౌండేషన్ ట్రైబ్స్ సుంకరెడ్డి రాఘవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హన్యానాయక్, లక్ష్మి నాయక్, హీరాసింగ్ నాయక్, మున్సిపల్ ట్రైబ్స్ రాంపాల్ నాయక్, సర్పంచ్‌లు సోనా శ్రీనునాయక్, అమర్ సింగ్, జవహర్ లాల్ నాయక్, కౌన్సిలర్ నిట్ట నారాయణ, పొనుగోటి అర్జున్ రావు, రవీందర్ నాయక్, కృష్ణ నాయక్, మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి సంత్ సేవాలాల్ కృషి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

నవతెలంగాణ-మియాపూర్

గిరిజనుల అభ్యున్నతికి సంత్ సేవాలాల్ మహారాజ్ ఎనలేని కృషి చేశారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సాంస్కృతి సంప్రదాయాలను కాపాడిన మహానీయుడు సేవాలాల్ మహారాజ్ అని గుర్తు చేశారు. అంతేకాకుండా గిరిజనులకు ఉన్నత చదువులు చదువుకుని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కృషి చేశారని కొనియాడారు. ముఖ్యంగా దేశ యువత ఆయనను ఆదర్శంగా తీసుకని, మంచి మార్గంలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మియాపూర్ డివిజన్ అధ్యక్షులు కిరణ్ యాదవ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మోహన్ ముదిరాజు, ఆశోక్, గంగారాం, జైపాల్, నడిగడ్డతండా వాసులు సామి నాయక్, తిరుపతి నాయక్, లక్ష్మి నాయక్, సీతారాం నాయక్, దశరథ్ నాయక్, సుధాకర్, గోపి నాయక్, జితేందర్ నాయక్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

- గుడిసెలు వేసిన నిరుపేదలు జైళ్లకు వెళ్లినా భయపడొద్దు
- జాగాలు ఇచ్చే వరకూ పోరాడుదాం
- సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

నవతెలంగాణ-చేవెళ్ల

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండలంలోని 75వ సర్వే నెంబర్‌లో ఉన్న సుమారు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని నిరుపేదలు భూ భాపోరాబంలో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేదలకు అండగా నిలచి గుడిసెలు వేయించారు. బుధవారం రెండో రోజూ స్వతంత్ర సమరయోధుడు మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం 101వ జయంతి సందర్భంగా సీపీఐ కాలనీ 'పేస్'లో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో కూడు,గూడు కోసం నిరుపేదలు నేటికి ప్రభుత్వాలతో కొట్లాడుతూనే ఉన్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదల కోసం మోకిక సదుపాయాలు కల్పించకపోగా, ప్రభుత్వ భూమిలో నిరుపేదల కోసం గుడిసెలు వేస్తే, అక్రమ అరెస్టులకు పాల్పడటం సరైంది కాదన్నారు. గుడిసెలు వేసిన నిరుపేదలు పోలీసులు,ప్రభుత్వ అధికారుల వద్ద అరెస్టులు చేసి, జైళ్లకు పంపించిన భయపడవద్దని సూచించారు. నిరుపేదలకు జాగలు అందజేసే వరకూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నివర్ కె. రామస్వామి, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభులింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బీ కె ఎంయూ జిల్లా అధ్యక్షులు జె. అంజయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి మక్బుల్, మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీనివాస్, మండల కార్యదర్శి నక్క జంగయ్య, ఉప కార్యదర్శి రఘురాం, బీకేఎంయూ మండల కార్యదర్శి మల్లేష్, సాయిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని మెజార్టీతో గెలిపించాలి

- ఉపాధ్యాయ సంక్షేమానికి నిరంతరం పోరాటం
- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు నాగ మల్లేష్, బింగి రాములయ్య

నవతెలంగాణ-కందుకూరు

విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయ సంక్షేమానికి టీఎస్ యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు నాగ మల్లేష్, బింగి రాములయ్య అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని మాస్ ప్రచారంలో భాగంగా టీఎస్ యూటీఎఫ్ కందుకూరు మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ వడ్ల కర్ణేశ్ ఆధ్వర్యంలో కందుకూరు మండలంలోని వివిధ పాఠశాలలో ఎమ్మెల్సీగా టీఎస్ యూటీఎఫ్ బలపరిచిన పాపన్నగారి మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతో ఓటు వేసి, గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయ, అధ్యాపకుల సంక్షేమానికి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ శాసనమండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పాపన్నగారి మాణిక్య రెడ్డిని గెలిపించు కుందామని పిలుపునిచ్చారు. 35 ఏండ్లగా ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయుల కోసం నిర్విరామంగా పోరాటం చేస్తున్న మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతతో ఓటు వేసి, గెలిపించాలని కోరారు. మాణిక్ రెడ్డి గెలిస్తే నూతన సీపీఎస్ రద్దు చేసేంతకు కృషి చేస్తారని తెలిపారు. పండిత్ అగ్రేడేషన్, 317 బాధితుల సమస్యలు, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలు, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు ప్రాధాన్య అంశాలుగా పని చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామకృష్ణకందుకూరు మండల ప్రధాన కార్యదర్శి దా.బుగ్గ రాములు, జిల్లా కమిటీ కౌన్సిలర్ కృష్ణయ్య, మండల కార్యదర్శి ఎల్ తిశ్వర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ డి కుమార్ , వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో హరితహారాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి

ఎంపీపీ కొప్పు సుకన్య భాషా

అధికారులతో సమీక్షా సమావేశం

నవతెలంగాణ-యాచారం

గ్రామాల్లో హరితహారాన్ని మరింత పెంచే విధంగా నర్సరుంచులు, పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కొప్పు సుకన్య భాషా అన్నారు. బుధవారం యాచారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ లతో ఎంపీపీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వచ్చే ఎండాకాలంలో నాటిన చెట్లు ఎండి పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీల్లో మరిన్ని మొక్కలను పెంచాలన్నారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభించి పనులు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జీహెచ్ఎంసీ విప్‌గా తోకల శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-రాజేంద్రనగర్

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్లో బీజేపీ విప్, మైలార్‌దేవుల్ డివిజన్ కార్పొరేటర్‌గా తోకల శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీజేపీ అధికారిక ప్రకటించింది.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జీహెచ్ఎంసీ విప్‌గా నియమించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కు,ఆ పార్టీ అగ్రనాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యలపై కౌన్సిల్లో బీఆర్ఎస్ పార్టీని నిలదీస్తానని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్లో కూడా జీహెచ్ఎంసీకి నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

మనుషులనుగా చూడని మనుస్మృతిని పాతిపెట్టాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్ కరత్

నవతెలంగాణ-తుర్కయాంజల్

మనుషులను మనుషులుగా చూడని మనుస్మృతిని మట్టిలో పాతిపెట్టాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్ అన్నారు.బుధవారం కేవీపీఎస్ తుర్కయాంజల్ మున్సిపల్ కమిటీ ఆర్గనైజింగ్ మనుస్మృతిని వ్యతిరేకిస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ఎస్ఎస్, బీజేపీ మను ధర్మ శాస్త్రాన్ని ముందుకు తెస్తూ, రాజ్యాంగాన్ని తనకు 22ని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో విడుదల చేయడం జరుగుతుందని, దానిని కేవీపీఎస్, అంబేద్కర్ ఇతర దళిత సామాజిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. ఆ రాజ్యాంగాన్ని విడుదల చేయడం అంటే మళ్లీ మన సమాజాన్ని 100 ఏండ్ల వెనక్కి తీసుకు వెళ్లడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. మను ధర్మశాస్త్రం ప్రకారం సమాజంలో ఉన్నతంది స్థాయి ఎస్సీ, ఎస్టీ, బీసీ

సమాజం వాళ్లని మళ్లీ అన్నిటికి దూరం చేయడంలో భాగమేనని తెలిపారు. ఈ మను ధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకొచ్చేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ భారత రాజ్యాంగాన్ని రద్దు చేయాలని ప్రయత్నం చేస్తున్నాయని చెప్పారు.ఇప్పటికైనా వెంటనే మను ధర్మశాస్త్ర రాజ్యాంగాన్ని విరమించుకుని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇలూరి భాస్కర్, రవీంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

నేత్ర పరీక్షలు సద్వినియోగించుకోండి

నవతెలంగాణ-గండిపేట్

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని కౌన్సిలర్ కర్ర ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం నార్సింగ్ మున్సిపల్ శివ వార్డులో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలున్నా ప్రజలందరూ నేత్ర పరీక్షలు చేయించుకుని, మందులు, కంట్ల అద్దాలు తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైద్య మున్సి పల్ అధికారులు, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



- జీఆర్ఎస్వే ప్రతినిధి కోమటిరెడ్డిలక్ష్మినరసింహారెడ్డి

నవతెలంగాణ-శంకర్‌పల్లి

ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులు ఇష్టంతో చదువుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీఆర్ఎస్వే అధికార ప్రతినిధి కోమటిరెడ్డి లక్ష్మినరసింహారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా బుధవారం మహలింగాపురం జిల్లాపరిషత్ పాఠశాలలో అధికార ప్రతినిధి కోమటి రెడ్డి లక్ష్మి నర సింహా రెడ్డి, ఆర్వర్యంలో, మలిదశ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర వ్యాస రచన పోటీ, క్రిక్ కాంపిటేషన్ నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, నగదు మెమెంటోలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయులు రెహనా, ప్రభాకర్, శ్రీనివాస్ పంతులు, రాజేందర్, నందు, పెంటయ్య, యాత్ నాయకులు, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నంజయ్‌కుమార్, గోవర్ధన్, నాయకుడు మధు, ఇంద్రసేనా రెడ్డి, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



జవాన్లకు నివాళి

నవతెలంగాణ-కందుకూరు

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కందుకూరు శాఖ ఆధ్వర్యంలో నేడునార్ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా కందుకూరు నగర కార్యదర్శి అనేగొని సాయికిరణ్ మాట్లాడుతూ... దేశంలోని 130 కోట్ల మంది ప్రజల కోసం, ప్రాణాలు కూడా లెక్క చేయకుండా జవాన్లు సరి హద్దుల్లో కృషి చేస్తారని, వారి త్యాగాలకు మంచి పోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పయ్యంశెట్టి జగదీశ్, టి.సంతోష్, హాస్టల్ విద్యార్థులు ప్రవీన్, తిశ్వర్, శివ కుమార్,రాకేష్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరించండి

- జీఆర్ఎస్ నాయకులు గోపాల్ నాయక్
- గోపాల్ నాయక్ రూ.లక్ష 50 వేలు, వైస్ ఎంపీపీ శోభా లింగానాయక్ రూ.51 వేల విరాళం

నవతెలంగాణ-కొత్తూరు

కోట మైసమ్మ దేవాలయం నిర్మాణానికి అందరూ సహకరించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ నాయక్ కోరారు. మండలంలోని ఇమ్మ్యల్ నర్వ గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మిస్తున్న కోట మైసమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామ ఉప సర్పంచ్ శ్రీ రాములు యాదవ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా లింగం నాయక్, గోపాల్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇమ్మల్ నర్వ గ్రామంలో వంద ఎండ్ల క్షేత్రం ఉన్న మైసమ్మ ఆలయం స్థానలో రాతితో కొత్త ఆలయం నిర్మిస్తున్నట్లు తెలిపారు. శంకుస్థాపన చేసిన వారిలో నాయకులు మాజీ ఎంపీటీసీ బలవంత్ రెడ్డి, గ్రామస్తులు పంతులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి ప్రాణాలను నిలుపుకోండి ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం

నవతెలంగాణ-కొత్తూరు

వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని షాద్ నగర్ ట్రాఫిక్‌ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం అన్నారు. బుధవారం ఆయన జహంగీర పీర్ దర్గా రోడ్డులో ప్రమాదాలపై దివ్యక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్రిబుల్ రైడింగ్ చేయకూడదని, మైనర్ల వాహనం నడుపుతూ పట్టుబడితే వాహన యజమానిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు వాహనంలో గాని సంబంధిత యాప్ లో పెట్టుకోవాలని సూచించారు. కార్లు నడిపేవారు విధిగా ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే భారీ జరిమానాలు విధిస్తామని అన్నారు. మద్యం తాగి వాహనం

నడుపుతూ పట్టుబడితే కఠిన కారాగార శిక్షలు పడేలా చట్టాలు కఠినంగా ఉన్నాయన్నారు. యువత మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలను నడవవద్దని హెచ్చరించారు. పరిమితికి మించి లోడ్‌తో వెళ్లే వాహనాలపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు జగదీష్, కుమార్, శ్రీ రాం ఉన్నారు.

సేవాలాల్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బడెంపల్లి తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో దోమ జడ్పీటీసీ నాగిరెడ్డి, సర్పంచ్ కవిత శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, కృష్ణా రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు మచ్చేందర్ రెడ్డి,తండా వాసులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని ఐనపూర్ గ్రామంలో చాకలి అనంతమ్మ మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి తన అనుచరులతో రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఎంపీటీసీ విజయ ఆంజనేయులు రైతు సమన్వయ అధ్యక్షులు జనార్దన్ గౌడ్, గోవర్ధన్, సుబాన్, శ్రీనివాస్, చాకలి వెంకటయ్య, మేకల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సర్పంచులు, నాయకులు

నవతెలంగాణ- బంట్వారం

వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్ నారాయణరెడ్డిని కలెక్టర్ కార్యాలయంలో బుధవారం మండల సర్పంచ్‌లు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ షాధిపురం ప్రభాకర్, సర్పంచ్‌లు నర్సింహా రెడ్డి, బర్మత్‌లి నర్సింలు, నాయకులు ఆలంపల్లి శ్రీనివాస్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా మహేష్

నవతెలంగాణ-పెద్దేముల్

పెద్దేముల్ తహసీల్దార్‌గా మహేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి జిల్లా కలెక్టరేట్ వెళ్లగా డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న మహేష్‌కు ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

'ప్రతి పేదవానికీ ఆయుష్మాన్ భారత్ కింద రూ.5 లక్షల వైద్య ఖర్చులు'

నవతెలంగాణ-మర్పల్లి

ప్రతి పేదవానికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద 5 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది అని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని రామస్త పూర్ తదితర గ్రామాల్లో ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ చేసేందుకు పథకంపై అవగాహనా సమావేశాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య భారత్ లక్ష్యంతో ప్రధాని ప్రతి పేదవానికి కార్పొరేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని తెచ్చారన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబమూ ఈ ఆరోగ్య బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రతి ఒక్కరూ పొందాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్ రెడ్డి, రఘుపతి యాదవ్, మహేందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-బషీరాబాద్

మండలంలోని మంతన్‌గౌడ్ తండా, మండలంలో ఉన్న వివిధ తండాలలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ గిరిజన దైవమైన సంత సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించుకుంటామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు దినంగా ప్రకటించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాకూర్ నాయక్, గ్రామ పెద్దలు బస్యిలాల్ నాయక్, ఉపసర్పంచ్ ధన్సింగ్ నాయక్, గోపాల్, గోపాల్ కార్నవి, శంకర్ నాయక్, రాము డీలర్, నారాయణ, సౌండ్ రమేష్, రవి, గ్రామంలో ఉన్న ఉద్యోగస్తులు రమేష్, సురేష్, ప్రకాష్, శివకుమార్, శ్రీనివాస్, వీరేందర్, మోహన్, సేవ బాయ్స్ యువకులు వినోద్, దేవేందర్, సంజయ్, శ్రీనివాస్, శ్రీనాథ్, ప్రేమ్, నాందేవ్, పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్

నవతెలంగాణ-చౌడాపూర్

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం చౌడాపూర్ మండలం గుబ్బడి తండాలో ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు, యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాందాస్ నాయక్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు రాజు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, కో ఆప్షన్ సభ్యులు జుబేర్, మేఘ్యు మందిపాల్ టీఆర్ఎస్ యువ నాయకులు మరం రాజశేఖర్, రాజునాయక్, పులి రాములు, ఆశోక్, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు శ్రేయస్సుకు ప్రవేశ పెట్టిన 'కంటి వెలుగు' కార్యక్రమాన్ని సద్వినియో గించుకోవాలని సర్పంచ్ రాజు నాయక్ తెలిపారు. మండల పరిధిలోని మైలారంలో 'కంటి వెలుగు' సంబంధించిన అన్ని ఏర్పాట్లూ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

రోడ్డు ఉన్నా లేనట్టే..

- కోట్లు వెచ్చించి రోడ్ల నిర్మాణం
- బావిని తలపించేలా గుంతలు
- అనుసంధానం లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు
- అధికారులు స్పందించాలని ప్రయాణికుల వేడుకోలు

నవతెలంగాణ-కొడంగల్

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికులు నేటికీ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్డు వేస్తున్న ప్రయాణికుల సౌకర్యార్థం రోడ్డు నిర్మించలేదు. బీటీ రోడ్డు వేసిన బ్రిడ్జిల నిర్మాణం చేపట్టిన బ్రిడ్జిలకు రోడ్డు అనుసంధానం చేయకపోవడంతో దౌల్తాబాద్ మండలంలోని గుండెపల్లి గ్రామంలో రెండేండ్ల కింద బాలంపేట నుండి బిచ్చల్ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించారు. గుండె పల్లి దాటిన తర్వాత రెండువంతెన నిర్మాణం పూర్తయిన దానికి అనుసంధానపు రహదారిని ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. బీటీ రోడ్డు నిర్మించిన వంతెన దగ్గర అనుసంధానపు రోడును నిర్మించక పోవడంతో ద్విచక్ర వాహనాలు మాత్రమే వెళ్లేందుకు వీలుగా తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేశారు. బ్రిడ్జికి అనుసంధానపు రోడ్డు నిర్మించకపోవడంతో బస్సులు, కార్లు, లారీలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది, రోడ్డు ఉన్న బ్రిడ్జికి అనుసంధాన రోడ్డు నిర్మించకపోవడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రోడ్డు ఉన్నా లేనట్లే అని ఇక్కడ ప్రజలు అంటున్నారు. గుండెపల్లి నుండి బిచ్చల్ గ్రామానికి వెళ్లాలంటే బ్రిడ్జి అనుసంధానం రోడ్డుతో పాటు బిచ్చల్ చెరువు కట్టపై బావిని తలపించే విధంగా గుంతలు పడడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉంది. చెరువు కట్టపై బీటీరోడ్డు నిర్మిస్తే 4, 5 గ్రామాల వాహనదారుల రాకపోకలకు అనుకూలంగా మారుతుంది. వర్షాకాలం వచ్చిందంటే చెరువు కట్టపై బీటీ రోడ్డు, బ్రిడ్జిల్లా అనుసంధానపు రోడ్డు వేయకపోవడంతో బురదగా మారడంతో ద్విచక్ర వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. చెరువు కట్టపై, బ్రిడ్జి అనుసంధానపు రోడ్డు నిర్మిస్తే మండల కేంద్రానికి, నియోజకవర్గ కేంద్రానికి జిల్లా కేంద్రాలకు వెళ్లాలన్న ఈ రోడ్డు అనుకూలంగా ఉంటుంది. వెంటనే చెరువు కట్టపై బ్రిడ్జి అనుసంధానపు రోడ్డు, చెరువు కట్టపై రోడ్డు నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

మృతుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి

- జిల్లా కలెక్టర్ రైతు కుటుంబాన్ని పరామర్శించాలి
- జిల్లా కేవీపీఎస్ అధ్యక్షులు ఉప్పరి మల్లయ్య
- తాహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-యాలాల

మండలంలోని బండమీదిపల్లి గ్రామ పరిధిలో సోమవారం అప్పుల బాధతో పొలంలో కల్లంలోనే ఆత్మహత్య చేసుకున్న బొల్లె అంజిలయ్య కుటుబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతూ జిల్లా కేవీపీఎస్ అధ్యక్షులు ఉప్పరి మల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం యాలాల తాహసీల్దార్ గోవిందమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలవన్మరణం చేసుకున్న అంజిలయ్య తన మూడెకరాల వ్యవసాయ పొలంతో పాటు, ఇతరుల 5 కరాల వ్యవసాయ పొలాన్ని కౌలుకు తీసుకొని పంటలు సాగుచేశాడని శించిన మేరకు పంటల దిగుబడి రాలేదన్నారు. అప్పటి నుంచి రూ.ఏడు లక్షలు పంటల పెట్టుబడి కోసం అప్పులు చేశాడన్నారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనోవేదనతో ప్రాణాలు వదులుకున్నాడని అన్నారు. వెంటనే ప్రభుత్వం రైతు కుటుంబానికి రూ. పది లక్షలు ఎక్స్ గ్రేషియా, మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని కోరారు. రైతు బీమాపై గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించాల్సిన పూర్తి భాధ్యత మండల వ్యవసాయ శాఖ అధికారులకు ఉంటుందన్నారు. కానీ ఎంఏఓ, క్లస్టర్ ఏఇఓ క్షేత్ర స్థాయిలో, రైతు వేదిక భవనాలలో విధులు నిర్వహిస్తుంటారు. 60 ఏళ్లలోపు వయసు కలిగి, పట్టా పాసుబుక్కులు పొందిన అర్హుల రైతుల జాబితా అధికారుల దగ్గర ఉంటుందన్నారు. రైతు బీమా పథకం పాలసీకి అర్హుల జాబితా కూడా ప్రభుత్వం ఇంతకు ముందే సిద్ధం చేసిందని గుర్తుచేశారు. ప్రభుత్వం విచారణ చేపట్టి రైతు కుటుంబానికి న్యాయం చేయాలని మల్లయ్య డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించి తగిన న్యాయం చేయాలని కేవీపీఎస్ సంఘం తరఫున విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నీటి సమస్యని పరిష్కరిస్తాం

- కొత్త లైన్ ఏర్పాటు చేస్తాం
- జలమండలి జీఎం రవీందర్ రెడ్డి

నవతెలంగాణ -గండిపేట్

నార్సింగి మున్సిపాలిటీ లోని 17వ వార్డులో నీటి సమస్యను పరిష్కరిస్తామని జలమండలి జీఎం రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. బుధవారం 17వ వార్డులో వారానికి ఒక సారి నీళ్ల రావడంతో డోర్ టు డోర్ తిరిగి నీటి సమస్యను పరిశీలించారు. పైపులైను చిన్నగా ఉండడంతో నీళ్ల సరిగా రాకపోవడంతో మోటర్లు ఏర్పాటు చేయడంతో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయం పైన మోటారు పెడితేనే నీళ్ల వస్తున్నాయని స్థానికులు, కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ఈ విషయం పైన జలమండలి అధికారులు త్వరలో పెద్దలైన ఏర్పాటు చేసి నీటి సమస్యను తీర్చాలని ప్రజలు, కౌన్సిలర్ కోరారు .

పోడు భూముల పట్టాల పనులను వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ఆర్డీఓలు, అన్ని మండలాల తహసీల్దార్లతో పోడు భూములు, ధరణి సమస్యల పరిష్కారంపై బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహసీల్దార్లు అందరూ పోడు భూముల పనుల పైనే దృష్టి కేంద్రీకరించి వెరిఫికేషన్ పనులు పూర్తి చేసి రెండు రోజులలో నివేదికలను జిల్లా స్థాయి కమిటీకి పంపాల్సిందిగా ఆదేశించినారు. ఆర్డీఓలు, తహసీల్దార్లు అందరూ రెండు రోజుల పాటు పోడు పనులకు ప్రాధాన్యతనిస్తూ ఇదే పనిపై ఉండి గ్రామ కార్యదర్శుల సహకారంతో రేపటి వరకు పనులు పూర్తి చేసి నివేదికలను జిల్లా స్థాయి కమిటీకి పంపాలని సూచించారు. 2005 కంటే ముందు కబ్జాలో ఉండి వ్యవసాయం చేసుకునే గిరిజనులను ప్రతిపాదించాలని సూచించారు. ధరణి సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్లు పంపే నివేదికలు స్పష్టంగా ఉంటే ఆ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు. వివాదాలు, కోర్టు కేసులు లేకుండా చూసుకోవాలని, రైతు కబ్జాపై ఉండి ధరణి పహని, ట్రైటిల్ డీడ్ లతో నివేదికలు సరిగా అందజేసిన నట్లయితే ప్రతిరోజు ఎక్కువ మొత్తంలో ధరణి కేసులను పరిష్కరించేందుకు వీలు పడుతుందన్నారు. ధరణి సమస్యలన్నీ పరిష్కారం కావాలని, కొత్త సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. తహసీల్దారులు తప్పులు చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ప్రతిరోజు సాయంత్రం 4 గంటలకు తహసీల్దార్లు తమ మండలాల నుండి కనీసం 30 దరఖాస్తులు లేదా అంతకంటే ఎక్కువ ధరణి దరఖాస్తులు తీసుకొని వస్తే పరిష్కరిస్తారన్నారు. కాన్ఫరెన్స్‌లో వికారాబాద్, తాండూర్ ఆర్డీఓ లు విజయ కుమారి, అశోక్ కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

గిరిపుత్రుల అభ్యున్నతికి కృషి

- తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి
- ఎమ్మెల్సీలను సన్మానించిన బంజారా సంఘం నాయకులు

నవతెలంగాణ-తాండూరు

నియోజకవర్గంలోని గిరిపుత్రుల అభ్యున్నతికి తన వంతూ పూర్తి కృషి ఉంటుందని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు.బుధవారం తాండూరు పట్టణ కేంద్రంలో అధికారికంగా నిర్వహించిన సేవాలాల్ 284 జయంతి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా హాజరై సేవాలాల్ విగ్ర హానికి పూలమాల వేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. బంజారా సంఘం నాయకులు ఎమ్మెల్సీలను శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సేవాలాల్ జీవితం ఆదర్శనీయమన్నారు. ఆయన జీవితాన్ని పాఠశాలల్లోచ విద్యార్థుల పుస్తకాల్లో చేర్చాలన్నారు. గిరిపుత్రులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. అందుకోసం గిరిపుత్రుల విద్యాభివృద్ధి ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. తాండాల్లో మౌలికసదుపాయాలు కల్పించేందుకు అధిక నిధులు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గం బంజార సంఘం నాయకులు ధారాసింగ్, వాసువార్, విఠల్ నాయక్, వెంటక్‌రాం నాయక్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార మిత్ర బిజినెస్ లోన్ స్కీమ్ ప్రారంభం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఇన్నాళ్లు గోల్డ్ లోన్ కె ప్రాధాన్యత నిచ్చిన ముత్తూట్ ఫిన్ కార్ప్ లిమిటెడ్ సంస్థ తక్కువ వడ్డీరేటుతో బిజినెస్ లోన్‌లు ఇవ్వడానికి కూడా శ్రీకారం చుట్టింది. చిరు మధ్య తరగతి వ్యాపారస్తులు వ్యాపార మిత్ర బిజినెస్‌లోన్ స్కీం ను సద్వినియోగం చేసుకోవాలని ముత్తూట్ ఫిన్ కార్ప్ లిమిటెడ్ సౌత్ అండ్ తస్ జోన్ బిజినెస్ హెడ్ కె. వినోద్ కుమార్ తెలిపారు. చందానగర్‌లోని ముత్తూట్ ఫిన్ కార్పొరేషన్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాపారమిత్ర స్కీమును బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బ్రాంచ్ ఆఫీస్ కు కిలోమీటర్ దూరం పరిధిలో ఉన్న చిరు, మధ్య తరగతి వ్యాపారస్తులకు 25 వేల నుండి 5 లక్షల వరకు వ్యాపార మిత్ర లోన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, వారు ఆర్థికంగా ఎదగాలని కోరారు. వ్యాపారాన్ని విస్తరించడం కోసం ఇప్పటివరకు వినియోగదారుల సమయాన్ని వృథా చేయకుండా తక్కువ సమయంలోనే వారి సిబ్బంది తమ సేవలు అందిస్తారన్నారు. బ్రేడ్ లైసెన్స్ కలిగి ఉన్న వారు, స్థిర నివాసం ఏర్పరచుకున్న వారందరూ ఈ స్కీంకు అర్హులని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ శ్రీదేవి తెలిపారు. కార్యక్రమంలో ఏరియా మేనేజర్ ఎస్.ఎం. రాజ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ కృష్ణవపన్, సిబ్బంది పాల్గొన్నారు.

గీతా పనివారలసంఘం అధ్యక్షునిగా సత్యనారాయణ గౌడ్

నవతెలంగాణ-శంకర్పల్లి

శంకర్పల్లి గీతా పనివాళ్ల సంఘం కమిటీ బుధవారం ఎన్నిక జరిగింది. గీతా పనివారల సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ గౌడ్, జె. నరసిం హులు గౌడ్, హరి శంకర్ గౌడ్, శివ శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, కృష్ణ గౌడ్, నర్సింలు గౌడ్, వెంకటేష్‌గౌడ్, రాములు గౌడ్ లక్ష్మణ్ గౌడ్, భూపాల్ గౌడ్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గీతాపనివారల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

పకడ్బందీగా పోలీసు ఎంపిక ప్రక్రియ

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఫిబ్రవరి 15 నుండి ఫిబ్రవరి 25 వరకూ నిర్వహించనున్న శారీరక దేహదారుఢ్య పరీక్షలు టీఎస్ఎస్‌పీ 8వ బెటాలియన్ కొండాపూర్ గ్రౌండ్‌లో ఫిబ్రవరి 15వ తేదీ నుండి ప్రారంభమైన పోలీస్ కానిస్టేబుల్ ఎన్రోలకు సంబంధించిన దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సంధించలేకపోయిన అభ్యర్థులకు న్యాయస్థానం ఉత్తర్వులతో 7 మార్కులు కలపడంతో పాటు 1 సెంటీమీటర్ ఎత్తులో అర్హత సాధించలేకపోయిన అభ్యర్థులకు మళ్లీ అవకాశం కల్పించడంతో బుధవారం నుండి 10 రోజుల పాటు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో 8300 మంది పురుషులు, 3185 మంది మహిళ అభ్యర్థులు వున్నారు. ప్రతిరోజూ సుమారు 600 మంది వరకు అభ్యర్థులు హాజరు కానున్నారు. ఉదయం 5 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని, ఇందులో ఉత్తీర్ణులైన వారు తదుపరి తుది రాత పరీక్షకు ఎంపికవుతారు. మైదానంలో అభ్యర్థుల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. సర్టిఫికేట్ పరిశీలన నుంచి దేహదారుఢ్య పరీక్షల వరకూ వినూత్న రీతిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంతో ఎలాంటి అక్రమాలకు ఆస్కారం లేకుండా పక్కా ప్రణాళికతో నిర్వహించనున్నారు.

టీఎస్ఎస్‌పీ8వ్‌బీ ద్వారా వివిధ జిల్లాల నుంచి 11,485 మంది అభ్యర్థులకు సంబంధించిన శారీరక దేహదారుఢ్య పరీక్షల ను కొండాపూర్ 8 వ బెటాలియన్ గ్రౌండ్ లో నిర్వహించనున్నారు. వీరిలో 8300 మంది పురుషులు, 3,185 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. 600 మంది అభ్యర్థులకు బుధవారం శారీరక దేహదారుఢ్య పరీక్షలు ఉండగా 383 మంది హాజరయ్యారు. అందులో 71 మంది అర్హత సాధించినట్లు అధికారులు తెలిపారు. మహిళా అభ్యర్థులకు ప్రత్యేకంగా 16,17,19 వ తేదీల్లో శారీరక దేహదారుఢ్య పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవకతవకలకు వీలు కలుగకుండా శారీరక పరీక్షలు జరిగే మైదానంలో సీసీ కెమెరాలు నిఘా ఉంచుతున్నామని అధికారులు తెలిపారు. శారీరక దేహదారుఢ్య పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సూచనలు తప్పకుండా పాటించాలని అధికారులు తెలిపారు.

PUBLIC NOTICE

I, The general public hereby informed that **ANDEKAR SHANKER S/o. LATE ANDEKAR RAMCHANDER** aged about 25 years, Occupation:Business, R/o. H.No.2-22, Nandiwanaparthy Village, Yacharam Mandal,Ranga Reddy District, has approached the Shriram Finance Ltd., Himayathnagar Branch, Hyderabad. by put his document by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **ANDEKAR SHANKER S/o. LATE ANDEKAR RAMCHANDER,** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Piece and Parcel of the House No.1-125/168, admeasuring area 121 Sq.Yds, having its RCC Plinth area 945.4 Sft, in Survey No.1, Property, Situated at Nandiwanaparthy Village, Yacharam Revenue Mandal, Under G.P., Nandiwanaparthy, Ranga Reddy District., and bounded by:NORTH: House of Sama Venkat Reddy. SOUTH: Road. EAST: House of Sama Jangaiah. WEST: House of Yedla Kalamma.

R. VENKATESHWAR RAO B.A.L.L.B.
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE Ltd.
5-3-28 Near Ramlayam Temple, Kukatpally, Hyderabad-72
Cell: 9391093568, 6519005749

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE COURT AT :: AMANGAL
O.S.NO.17 OF 2023

Between:-
1. Sirusavada @ Sirsavada Laxmamma
2. Sirusavada @ Sirsavada Vanitha
3. Sirusavada @ Sirsavada Anitha
4. Sirusavada @ Sirsavada Mahesh
5. Sirusavada @ Sirsavada Mounika
6. Sirusavada @ Sirsavada Shirisha

....Petitioners/Plaintiffs

And

1. The Mandal Revenue Officer, Madgul Mandal, R.R.Dist.
2. All Concerned

....Respondents/Defendants

NOTICE

The Plaintiffs have filed the above suit for declare them as the successors and legal heirs of Late Sri. Sirusavada @ Sirsavada Venkataiah who expired on 05.11.2022. Person/s who have any claim or claims to be the successor or legal heirs of late Sri. Sirusavada @ Sirsavada Venkataiah or have any objections to grant of such relief may approach the above Hon'ble Court either in person or through his/her/their Counsel on 20/02/2023 at 10.30 AM and file his/her/their objections with documentary evidence/proof or else the matter will be heard and decided accordingly.

//BY COURT ORDER//
A. RAMAKRISHNA
Amangal Town& Mandal
Rangareddy Dist - 509 321
Cell No.9666501502

ఓటేస్తామా?

బీజేపీ తీరుతో భయం గుప్పెట్లో త్రిపుర ఓటరు

బెదిరింపులు.. దాడులు.. విధ్వంసాలతో కాషాయపార్టీ భయానక తీరు

వామపక్ష పార్టీల నాయకులపై వరుస దాడులు

పార్టీ కార్యాలయాలు, అనుబంధ సంస్థల ఆఫీసుల ధ్వంసం

నగదు, మద్యం ప్రవాహం.. అధికార దుర్వినియోగం

నేడే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు

ఈశాన్య రాష్ట్రం త్రిపుర అసెంబ్లీ ఎన్నికల సమరానికి సిద్ధమైంది. నేడు ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార బీజేపీ-ఐపీఎఫ్‌టీ కూటమి, ప్రధాన ప్రతిపక్షం సీపీఐ(ఎం) నేతృత్వంలోని కూటమి, ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు నేడు ఎన్నికల సంగ్రామంలో ఓటరు తీర్పును కోరనున్నారు. బీజేపీ పాలనలో మాత్రం త్రిపురలో రాజకీయ పరిస్థితులు గతంలో ఎన్నడూ లేనంతగా కిందకు దిగజారాయి. అధికార పార్టీకి కాస్త వ్యతిరేకంగా ఉన్నా.. ప్రతిపక్షానికి మద్దతు ఇచ్చినా.. భౌతిక దాడులు, బెదిరింపులు, హత్యా రాజకీయాలతో బీజేపీ చొకబారు రాజకీయాలు చేసిందని విశ్లేషకులు, ప్రతిపక్ష పార్టీల నాయకులతో పాటు సాధారణ ఓటరూ అభిప్రాయపడ్డారు.

త్రిపుర శాసనసభ ఎన్నికల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని ప్రభావితం చేస్తుండటంపై సీపీఐ(ఎం) అందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌కు సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి ఏీతారాం ఏచూరి లేఖ రాశారు. సీపీఐ(ఎం) త్రిపుర రాష్ట్ర కార్యదర్శి రాసిన లేఖను

త్రిపుర ఎన్నికల్లో అమిత్ షా ప్రత్యక్ష జోక్యం ఎన్నికల సంఘానికి సీపీఐ(ఎం) లేఖ

ఆయన ఆత చేశారు. శాసనసభ ఎన్నికల్లో నేరుగా కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకోవడం చాలా అందోళనకర అంశమని ఏచూరి పేర్కొన్నారు. ఇదివరకు జరిగిన ఇసి సమావేశంలో కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకొనే వీలుందని తాము అందోళన వ్యక్తం చేశామని ఆయన తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహిస్తామని ఆ సమావేశంలో ఈసీ హామీ ఇచ్చిందని ఏచూరి గుర్తు చేశారు. ఆ హామీకి భిన్నంగా కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకుంటున్న వ్యవహారాలపై మీడియాలో కథనాలు వస్తున్నాయన్నారు. తక్షణమే జోక్యం చేసుకొని ఎన్నికల కోడ్ ఉల్లంఘించి జరుగుతున్న జోక్యాలను తక్షణమే అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక పరిశీలకుల దృష్టికి ఈ విషయాలను తెచ్చుకొని కేంద్ర హోంమంత్రితో సమావేశమైన ఎన్నికల అధికారులపైనా, బీజేపీ వాళ్లపైనా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నామని ఆయన తెలిపారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మద్యం.. నగదు ప్రవాహం

ఈ ఎన్నికల్లో అధికార బీజేపీ మద్యం, నగదును విచ్చల విడిగా ప్రయోగిస్తున్నది. రాష్ట్రమంతటా ఇవే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇందుకు బీజేపీ తన చేతిలో ఉన్న అధికారాన్ని వినియోగిస్తున్నది. గోమతి జిల్లాల్లో ఓటర్ రూపాయల్లో నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 15 కార్టన్ల మద్యం, 7500 గంజా మొక్కలను ధ్వంసం చేసినట్టు ఎన్నికల అధికారి చెప్పారు.

అగర్తల : గతంలో ఎన్నికలు ఎప్పుడున్నా.. ప్రజలు టీస్టాళ్ల వద్దనో, దుకాణాల వద్దనో.. తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా పంచుకునే వారు. అయితే, ఇప్పుడు మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధంగా మారింది. బీజేపీ పాలనలో రాజకీయాలపై చర్చ చేసుకునేంత స్వేచ్ఛకూడా ఇప్పుడు త్రిపురలో కనబడటం లేదు. 2018లో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి త్రిపురలో రాజకీయాల దారుణంగా దిగజారాయని విశ్లేషకులు తెలిపారు. బదేంద్ర బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య విలువలు పడిపోయాయన్నారు. ఈ బదేంద్ర పాలనలో లోక్‌సభ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, ఇతర ఉప ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కునూ స్వేచ్ఛగా వినియోగించుకోలేకపోయారని అన్నారు. దీంతో ఈ ఎన్నికల్లోనూ ఇవే పరిస్థితులు ఎదురవుతాయేమోనన్న భయంలో త్రిపుర ఓటరు ఉన్నారని విశ్లేషకులు తెలిపారు.

రాష్ట్ర చరిత్రలో గతంలో చూడని పరిస్థితులను మించిన దృశ్యాలు బీజేపీ పాలనలో కనబడ్డాయన్నారు. బదేంద్ర పాలనలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు, ఎంపీ ఎన్నికలలో బెదిరింపులు, హింస వంటివి చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. 2008, 2013, 2018 ఎన్నికలలో ఎన్నడూ కనిపించని అందోళన ఇప్పుడు త్రిపుర ఓటరులో కనిపిస్తున్నదన్నారు. గతేడాది డిసెంబర్ 31న 'జీరో హింసకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కిరణ్ గిట్టే పిలుపునిచ్చే స్థాయికి వెళ్లడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నదని అన్నారు. అయినప్పటికీ.. ప్రజలలో మాత్రం భయం పోవడం లేదు. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి ఒక్క ఓటరు లేవనెత్తుతున్న ప్రశ్న ఒక్కటే.. ' ఈ సారి మనం ఓటు వేయగలమా?' అని.

రాష్ట్రంలో బీజేపీ పాలనపై ప్రజలు విసుగు చెందారని సీపీఐ(ఎం), కాంగ్రెస్‌లు ఆరోపించాయి. దీంతో బీజేపీ ప్రభుత్వాన్ని అధికారానికి దూరం చేయడమే లక్ష్యంగా సీపీఐ(ఎం)-కాంగ్రెస్ కూటమి ఎన్నికల బరిలో నిలుస్తున్నది. విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు మా ఐక్యత కోరుకున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరీ, ఆలిండియా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. గత ఎన్నికల్లో రెండు పార్టీల మధ్య ఓట్లు చీలి అది బీజేపీకి లాభం చేకూర్చిందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2018 నుంచి భయానక వాతావరణం నెలకొని ఉన్నది. రాష్ట్రంలో మంత్రుల ప్రమాణస్వీకారానికి ముందు బీజేపీ కార్యకర్తలు సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయాలు, లెనిన్ విగ్రహ ధ్వంసానికి దిగడం గమనార్హం. పంచాయతీ ఎన్నికలు, ఇతర స్థానిక ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు.. ఇలా ఏ ఒక్కటీ ఈ బదేంద్ర కాలంలో శాంతియుతంగా జరగలేదని విశ్లేషకులు తెలిపారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో తూర్పు త్రిపుర ఎంపీ నియోజకవర్గంలోని 160 బూత్‌లలో రీపోలింగ్ జరిగింది. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ తీరు ఎంత దారుణంగా ఉన్నదో ఇలాంటి ఘటనలే తెలియజేస్తాయని జితేంద్ర చౌదరీ అన్నారు.

బరిలో 259 మంది

ఈనెల 4న నామినేషన్ల ఉపసంహరణ తర్వాత చివరకు ఎన్నికల బరిలో 259 మంది నిలిచారు. మొత్తం 60 స్థానాలకు గానూ బీజేపీ 55 మందిని, ఐదింటిలో దాని మిత్రపక్షం ఐటీపీఎఫ్‌టీ నిలుపుతున్నది. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వామపక్ష కూటమి 46 స్థానాల (ఇందులో సీపీఐ(ఎం) 43 స్థానాలు, సీపీఐ, ఆర్ఎస్‌పీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చెరొక స్థానాల్లో), అలాగే ఈ కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్ 13 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలుపుతున్నాయి. ఇంకొక స్థానాన్ని ఇండిపెండెంట్‌కు ఇచ్చాయి. ఇక టీఎంసీ పార్టీ 28 స్థానాల్లో, టిప్రా మోతా 43 సీట్లలో అభ్యర్థులను నిలిపింది. ఇతర చిన్న పార్టీల నుంచి 14 మంది, ఇండిపెండెంట్లు 55 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. త్రిపురలో మొత్తం 28 లక్షల మంది ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించనున్నారు. మొత్తం 3337 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. 28 బూత్‌లను తీవ్ర సమస్యాత్మక బూత్‌లుగా గుర్తించారు.

లోక్‌సభ ఎన్నికలు ముగిసిన కొన్ని నెలలకు వచ్చిన పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ 96.6 శాతం సీట్లను సాధించిందని దూరదర్శన్ న్యూస్ రాసుకొచ్చింది. 6,646 సీట్లలో 5,652 సీట్లు ఏకగ్రీవం అయ్యాయని పేర్కొన్నది. ఎన్నికలు జరగకుండా అంత భారీ మొత్తంలో సీట్లు ఏకగ్రీవం కావడమనేది ఎన్నికల సక్రమంగా జరిగాయనడానికి నిదర్శనం కాదని విశ్లేషకులు తెలిపారు.

ఈ ఎన్నికల్లో బెదిరింపులు, దమ్ము పంపకం, అధికార దుర్వినియోగం కీలక పాత్ర వహించిందని చెప్పారు. ఈ ఆసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇలాంటి పరిస్థితులే ఎదురు కావనడానికి హామీ ఏమిటని ప్రశ్నించారు.

కరోనా కాలంలో 2020లో త్రిపుర ట్రైబల్ ఏరియా అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ (టీటీఏఏడీసీ) పదవీ కాలం ముగిసింది. ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం జరుపకుండా చాలా కాలం పాటు వాయిదా వేశారు. అయితే, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరపాలని త్రిపుర హైకోర్టు ఆ సమయంలో ఒక ఉత్తర్వును జారీ చేయడం గమనార్హం.

సుదీర్ఘ వాయిదా అనంతరం 2021 ముగింపులో రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. హింస, రిగ్గింగ్ ఘటనలు చోటు చేసుకున్నాయి. అభ్యర్థులు పోలింగ్ బూత్‌లలోకి వెళ్లే అవకాశమూ లేకుండా పోయింది. బయటి వ్యక్తులు తమ ఏజెంటు బదులు నొక్కుతున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం కావడం గమనార్హం. ఈ ఘటనలతో అదనపు బలగాల మోహరింపునకు ఆ సమయంలో సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

2022, జులైలో రాష్ట్రంలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. హింస చోటు చేసుకున్నదని సాక్షాత్తు సీఈఓనే ధ్రువీకరించారు. అయితే ఆ తర్వాత మాత్రం తమ ఎలాంటి దిద్దుబాటు చర్యలకూ దిగలేదు. మహిళలు, చిన్నారులు, విద్యార్థులు, జర్నలిస్టులు అనే తేడాలు లేకుండా.. వామపక్ష పార్టీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులపై బీజేపీ కార్యకర్తల దాడులు గత బదేంద్ర లోనిర్మక్ష్యమయ్యాయి. ఓటర్లను బెదిరించడం.. వినకపోతే భౌతిక దాడులకు దిగడం వంటివి కాషాయపార్టీ చేసింది. ఇండ్లు, దుకాణాలు, పార్టీ కార్యాలయాలు, సొంత వ్యాపారాలు.. ఇలా ప్రతిపక్ష పార్టీలు, సంబంధిత నాయకులు, వ్యక్తులకు చెందినవాటికి నష్టం చేకూర్చే చర్యలకు దిగింది. ఓటర్ల పద్ధతి, పోలింగ్ బూత్ దగ్గరకు సీపీఐ(ఎం) అభ్యర్థులెవరూ వెళ్లకుండా చూడాలని బీజేపీ పార్టీ నాయకులే వారి కార్యకర్తలకు పిలుపునివ్వడం గమనార్హం.

వ్య.కా.స జాతీయ మహాసభలు షురూ..

క్లిష్ట పరిస్థితుల్లో పోరాటం

ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య

మరింత బలోపేతం దిశగా కార్యాచరణ

బెంగాల్లో తృణమూల్ గూండాగిరీ, మతోన్మాద బీజేపీ దాడులను ఎదుర్కొంటున్నామని, అదే సమయంలో కార్యకర్తలు, వాలంటీర్లు కష్టపడి ఏర్పాటును పూర్తి చేశారని ఆహ్వన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య తెలిపారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ సందర్భంగా తొలిరోజు ఆయన మాట్లాడారు. తీవ్ర ఒత్తిడుల మధ్య ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. బెంగాల్లోని మిద్నాపూర్‌లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ మరోసారి ఇక్కడ జరగడం ఆనందంగా ఉన్నదని తెలిపారు. రాష్ట్రంలో తృణమూల్ దాడులను ఎదుర్కొంటున్నామని వివరించారు. వామపక్ష ఉద్యమంలో బెంగాల్‌కు ముఖ్యంగా హోరా ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నదని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు అనంతరం జజీవల కాలంలో బలోపేతమవుతోందని పేర్కొన్నారు. ఏర్పాట్ల విషయంలో అన్నివైపుల నుంచి ఒత్తిడి వచ్చిందనీ, అయినా తాము ముందుకు వెళ్లామని చెప్పారు. వేదికలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం నిరాకరించిందని, ఇచ్చిన వారిపైనా ఒత్తిడులు పెంచిందని వివరించారు. అయినా మొక్కవోని ధైర్యంతో తాము మహాసభ నిర్వహణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అయినా ఏర్పాట్లలో స్వల్ప లోపాలు ఏర్పడ్డాయనీ, వాటిని అధిగమించామని అన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన బెంగాల్లో ముఖ్యంగా కోల్‌కతా, హోరా లాంటి నగరాల్లో ప్రస్తుతం భయానక వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రజాతంత్ర ఉద్యమాలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని, కార్యకర్తలను, నాయకులను కోల్పోతున్నామని చెప్పారు. ప్రభుత్వే చంపడం, దాడులు చేయడం తృణమూల్ పనిగా పెట్టుకుందని అన్నారు. వాటిని కూడా ధైర్యంగా ఎదుర్కొంటున్నామన్నారు.

ఉద్యమ స్ఫూర్తితో ముందుకు

ఐద్వా బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి కనినిక హోష్ బోస్ బెంగాల్లో సుదీర్ఘకాలం తరువాత జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో ఐద్వా తరువున సౌహార్ద సందేశం ఇవ్వడం సంతోషంగా ఉన్నదని ఐద్వా జాతీయ నాయకులు, బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి కనినిక హోష్ బోస్ అన్నారు. ఎఐఎడబ్ల్యూ మహాసభలో ఐద్వా తరువున ఆమె సౌహార్ద సందేశం ఇచ్చారు. దేశంలో మహిళలపై దాడులు పెరుగుతున్నాయనీ, ముఖ్యంగా వ్యవసాయ కార్మిక రంగంలో ఉన్న మహిళలపై వీటి ప్రభావం ఎక్కువగా పడుతోందని పేర్కొన్నారు.

బీజేపీ మతోన్మాదాన్ని ఎదుర్కోవాలి
ఎన్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్

దేశంలో బీజేపీ మతోన్మాదం పెరుగుతోందనీ, విద్యావ్యవస్థలోనూ కాషాయీకరణ ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని తెలిపారు. అలాగే, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎస్ఎస్ అనుబంధ విభాగాలతో చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ క్రమంలో విద్యా వ్యవస్థలో జరుగుతున్న మతోన్మాద చర్యలను అడ్డుకోవాలని అన్నారు. దీనికి విద్యార్థులుగా తాము పోరాడుతున్నామని, అన్ని రంగాల ప్రజలను కలుపుకుపోవడం ద్వారా బీజేపీని అడ్డుకోవచ్చని తెలిపారు. దేశంలో ఏమి జరుగుతుందో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాయకత్వం వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులకు ఎక్కువ తెలుస్తుందని అన్నారు. ఈ క్రమంలో అందరం కలిసి పోరాడటం ద్వారా బీజేపీని అడ్డుకోవాలని సూచించారు.

కష్టజీవులపై దాడి

(మొదటిపేజీ తరువాయి)

కలుపుకుపోవాలని సూచించారు. అలాగే బెంగాల్‌లో కార్మిక ఉద్యమం అనేక ఒడిదుకులు ఎదుర్కొంటూనే ముందుకెళ తోందని అన్నారు.

పేదరికం పోవాలి :
సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

పేదరికం పోవడం ద్వారానే ప్రజల మనుగడ సాధ్యమవుతుందనీ, దీనికోసం కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా పోరా డాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అన్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పదో మహాసభలో ఆయన సౌహార్ద సందేశమిచ్చారు. ఇటీవల కాలంలో అస్తిరంగాల కార్మికులు తీవ్ర దుర్భర పరిస్థితులను, అలాగే మతోన్మాద దాడులను ఎదుర్కొంటున్నారని వివరించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రక్రియ మరింత వేగవంతమైందని తెలిపారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థను బీజేపీ దెబ్బతీస్తున్నదనీ, నియంతృత్వ విధానాలు అమలు చేస్తున్నదని వివరించారు. దీన్ని అడ్డుకోవాలంటే ప్రజలను మరింత చైతన్యం చేయాలని తెలిపారు. కలిసి పనిచేయడానికి ఉన్న అన్ని అవకాశాలనూ గుర్తించి ముందుకెళ్లాలని అన్నారు.

అన్ని పోరాటాలకు మా మద్దతు :
భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నిర్మల్

దేశంలో కీలకమైన పరిస్థి తుల్లో ఏఐడబ్ల్యూయూ మహాసభలు జరుగుతు న్నాయనీ, పేదరికం పోవా లనీ, సామాన్య ప్రజల మను గడ కోసం సంఘం నిర్వ హించే అన్ని పోరాటాలకు బీకేఎయూ తరువున పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఏఐఎడబ్ల్యూయూ మహాసభలో సౌహార్ద సందేశమిచ్చారు.

కేంద్రంలో బీజేపీకి వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లోకి చొచ్చుకొస్తు ప్రజల మధ్య చీలికలు తెస్తోందని అన్నారు. ఈ తరహా చర్యల వల్ల నష్టపోయేది పేదలు, ముఖ్యంగా వ్యవసాయ కార్మికులేనని అన్నారు. దీన్ని ఎక్కడా అడ్డుకోకపోతే దేశం తీవ్ర ఇబ్బందులో పడుతుందని అన్నారు.

అమరవీరులకు నివాళి...

దేశంలో వివిధ ఘటనల్లో అశువులు బాసిన అమరవీరులకు మహాసభ నివాళులర్పించింది. ఏఐఎడబ్ల్యూయూ జాయింట్ సెక్రెటరీ అమియపాత్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వ్యవసాయ కార్మిక ఉద్యమంలో చనిపోయిన 33 మందికి సంతాపం ప్రకటించారు.

అలాగే వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాల్లో ఉంటూ మరణించిన 95 మందికి సంతాపం తెలిపారు. త్రైలాంగ పోరాట సమయంలో మరణించిన 735మందితోపాటు లఖింపూర్ ఖేరీ ఘటనలో మృతిచెందిన వారికి మహాసభ సంతాపం ప్రకటించింది. వీరితోపాటు బెంగాల్, త్రిపుర, కేరళలో ఉన్నపుడు చేతుల్లో హత్యకు గురైన వామపక్ష నాయకులు, కార్యకర్తలకు మహాసభ సంతాపం ప్రకటించింది. ఆత్మహత్యకు పాల్పడిన రైతులు మహిళలు, యువత, విద్యార్థులకూ సంతాపం ప్రకటించారు. హిందూత్వ వాదుల చేతుల్లో హతులైనవారికి, సీఏఏ ఆందోళనల్లో ప్రభుత్వ హింసలో ప్రాణాలు కోల్పోయిన వారికి, వేర్వేరువాదులు, ఉగ్రవాదుల చేతుల్లో హత్యకు గురైన వారికి సంతాప సూచకంగా ఒక నిముషం మౌనం పాటించారు.

మహాసభ నిర్వహణకు వేర్వేరు కమిటీల ఏర్పాటు

మహాసభ నిర్వహణకు వేర్వేరు కమిటీలను ప్రధాన కార్యదర్శి వెంకట్ ప్రతిపాదించారు. దీనికి మహాసభ ఆమోదం తెలిపింది. అధ్యక్షవర్గం : ఎ.విజయరాఘవన్, అమియపాత్ర, ఒ.ఎస్. అంబిక, ఎ.లాజర్, వి.వెంకటేశ్వర్లు, భూపేంచంద్ ఛానూ, బ్రిజ్‌లాల్ భట్ట్

తీర్మానాల కమిటీ : వి.శివదాసన్, ఎన్.చంద్రన్, తుషార్‌ఘోష్, ఆర్.వెంకట్రాములు, దుర్గాసాయి, శ్యాములే, చంద్రప్ప హెచ్.పుర,

అర్హత కమిటీ : విక్రమ్‌సింగ్, సిబి దేవదరనమ్, ఎ.అమృతలింగం, డి.సుబ్బారావు, బి.ప్రసాదు, బోలాప్రసాదు దివాకర్, సరితా శర్మ, ప్రేమసింగ్, నిరన్ సర్దార్

మినిట్స్ కమిటీ : బలిరామ్ బుంబే, నిర్మల్‌నాయక్, పి.అరవిందాక్షన్ మాస్టారు, షబీర్ హుస్సేన్, సతీష్‌మమగార్, గీతా సాగర్ రామ్, నయన్‌భూయాన్, టి.బాబూమోహన్

స్టీరింగ్ కమిటీ : ఎ.విజయరాఘవన్, బి.వెంకట్, ఎం.వి.గోవిందన్‌మాస్టార్, అమియ పాత్ర, భానూలాల్ సాహా, నిత్యానందస్వామి, ఎ.లాజర్‌భూపా, చాంద్‌ఛాను, కె.కోమలకుమారి, తుషార్‌ఘోష్, వి.వెంకటేశ్వర్లు, బ్రిజ్‌లాల్ భాట్ట్, వి.శివదాసన్, విక్రమ్‌సింగ్.

ఉద్యోగ అవకాశం

ప్రముఖ తెలుగు దినపత్రిక **నవతెలంగాణ** అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో పనిచేయుటకు ట్రాన్స్‌లేటర్లు (ఇంగ్లీషు మంది తెలుగు అనువాదకులు) కావలెను. ఆకర్షణీయమైన వేతనం + ఇతర లలమెన్సులు ఉంటాయి. ఆసక్తిగల అభ్యర్థులు వెంటనే ఈ క్రింది ఫోన్ నెంబర్ల పై లేదా క్రింది చిరునామాలో నేరుగా సంప్రదించగలరు.

నవతెలంగాణ
(యూనిట్: భవన్, ప్లాట్ నెం. 21/1, అశోకనగర్, జర్దలి కళ్యాణమండపం, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500020.
ఫోన్: 9490099090, 9490099054

నీ నిర్యాణము నీ
మీరు లేరనే బాధ మిమ్మల్ని అభిమానించిన ఉన్నారు, అందరిని, మమ్మల్ని ఇష్టపడిన మీ జ్ఞాపకాలు మా వెంటనే ఉంటాయి. మీరు మా మధ్య లేరన్న మీ మంచి మనసుతో మీరు ఎప్పుడూ మా వెంటనే ఉంటారు.
మీరు మా మధ్య లేకపోయినా మీ ఆశయాలు మా వెంటనే ఉంటాయి.
మీరు మా మధ్యలేరు అనే నిజాన్ని మా మనసు ఒప్పుకోలేద